

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 228 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, నవంబర్, 21, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## నేటి నుండి తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన..!



హైదరాబాద్,నవంబర్,20, తెలంగాణ పత్రిక: తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పర్యటించనున్నారు.శిల్పారామం వేదికగా ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే లోక్మంథన్-2024 కార్యక్రమం జరగనుంది. లోక్మంథన్-2024లో 22న వివిధ దేశాల ప్రతినిధులతో జరిగే మేధోమథన కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రారంభిస్తారు. ఇందులో భా గంగారేపు, ఎల్లుండి తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము పర్యటించనున్నారు. రేపు సాయంత్రం 6 గంటలకు బేగంపేట ఎయిర్పో ర్టుకు రానున్నారు. రేపు సాయం త్రం 6.20 గంటల నుంచి 7.10 గంటల వరకు రాజ్భవన్లో ఉండనున్నారు. రేపు రాత్రి రాజ్భవన్లో బస చేయనున్నారు. ఎల్లుండి మధ్యాహ్నం 12.05 గంట లకు బేగంపేట ఎయిర్పోర్టు నుంచి ఢిల్లీకి తిరుగుప యనం కానున్నారు.



- వేములవాడలో బండి సంజయ్పై తీవ్రస్థాయిలో మండిపడిన వంత్ రెడ్డి
- రెండుసార్లు గెలిపిస్తే సంజయ్ చేసిందేమీ లేదు
- కేసీఆర్ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానన్న సీఎం
- కేసీఆర్ వేములవాడ రాజన్నను కూడా మోసం చేశారు
- చంద్రమండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా... కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు : రేవంత్ రెడ్డి
- భూసేకరణపై కుట్రలు చేసినందుకు ఊచలు లెక్కపెడతారన్న సీఎం
- డ్రగ్స్ దొరికితే కేసులు పెట్టవద్దా? అని ప్రశ్న
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని లెక్కలు చెబుతాం: రేవంత్

## కేసీఆర్ ప్రజలనే కాదు... వేములవాడ రాజన్ననూ

# మోసం చేశాడు

### మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిసా..



**వేములవాడ,నవంబర్,20, తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీకి కాదు.. చంద్ర మండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా తప్పు చేస్తే అరెస్ట్ అవడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వేములవాడ గుడి చెరువులో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... భూసేకరణపై కుట్ర చేసినందుకు ఊచలు లెక్కపెడతారని హెచ్చరించారు. డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? తన బావమరిది తాగి తందనాలు ఆడితే కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యం దొరికితే కేసు పెట్టవద్దా? కేటీఆర్ ఉరుకులాటలు (పరుగులు) గమనిస్తూనేఉన్నామని, ఎంత దూరం ఉరుకుతారో చూస్తానన్నారు. తన నియోజకవర్గంపై కేసీఆర్కు ఎందుకంత కక్ష అన్నారు. తానేమీ లక్షల ఎకరాలు సేకరించడం లేదని, నాలుగు గ్రామాల్లో 1,100 ఎకరాలను మాత్రమే సేకరిస్తున్నామన్నారు. భూసేకరణ చేసి...పరిశ్రమలు తెచ్చి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం కేసీఆర్కు ఇష్టంలేదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా భూసేకరణ జరిగిందని గుర్తు చేశారు. భూమిని కోల్పోతున్న రైతులకు మూడు రెట్ల పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. కేసీఆర్కు తాను చెప్పేది ఒకటేనని... అసెంబ్లీకి రావాలని... అక్కడ అన్ని లెక్కలు చెబుతామన్నారు. 80వేల పుస్తకాలు చదివావో కూడా మాట్లాడుదామని ఎద్దేవాచేశారు.రుణమాఫీ లెక్కలుకూడా చెబుతామన్నారు. ఎన్నికల్లోప్రజలు ఓడించినా కేసీఆర్కు బుద్ధి రాలేదని విమర్శించారు.

## సీఎం రేవంత్లో విషయం తక్కువ.. విషం ఎక్కువ

**- : హరీష్ రావు**



హైదరాబాద్,నవంబర్,20, తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్కు వచ్చేది అయితే ఒట్లు.. లేదంటే తిట్లు మా త్రమేనని ఎద్దేవా చేశారు. బుధవారం నాడు మహబూబ్నగర్ జిల్లా సీసీకుంట మండలం కురుమూర్తి స్వామి ఆలయానికి వచ్చారు హరీష్ రావు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయం బయట మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్పై తీవ్ర విమ ర్శలు గుప్పించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.. పాలకుడు ప్రజలను మోసం చేయకుండా ఉండాలని కురుమూర్తి స్వామిని వేడుకున్నట్లు హరీష్ రావు చెప్పారు. కురుమూర్తి స్వామి మీద ఒట్టు పెట్టి.. ఋణ మాఫీ చేస్తామన్న సీఎం రేవంత్.. ఇప్పుడు ఆ మాట తప్పాడని ఎద్దేవా చేశారు. ఆలయానికి వస్తున్న దారిలో ఎంతో మంది రైతులను అడిగామని.. ఏ ఒక్కరూ సంతోషంగా లేరని చెప్పుకొచ్చారు. పాలకుడు మాట తప్పితే.. ఆ ప్రాంతానికి నష్టం జరుగుతదన్నారు హరీష్ రావు. '




## గ్రూప్-1 పిటిషన్లపై విచారణ నవంబర్ 26కు వాయిదా

హైదరాబాద్, తెలంగాణ పత్రిక: గ్రూప్-1 నోటిఫికేషన్పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు.అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం.ఈ పిటిషన్లపై కౌంటర్లకు ప్రభుత్వ తరపు అడ్వ కేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## జార్ఖండ్లో బీజేపీకి అధికారం

### ఎగ్జిట్ పోల్స్ అంచనాలు..!

- బీజేపీ 40కి పైగా సీట్లు గెలుచుకోవచ్చునని అంచనాలు
- కాంగ్రెస్ కూటమి 40 సీట్ల లోపు గెలుచుకోవచ్చునని అంచనాలు
- 1 నుంచి 10 సీట్లు ఇతరులు గెలిచే అవకాశముందన్న ఎగ్జిట్ పోల్స్..!



జార్ఖండ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఎన్నికలు హొరాహొరీగా సాగాయి. పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ కూటమి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని ఈ ఫలితాలు చెబుతున్నాయి. జార్ఖండ్లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశముందని, జేఎంఎం కూటమి సీట్లు భారీగా తగ్గే అవకాశముందని ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇతరులు 1 నుంచి 10 స్థానాల వరకు గెలిచే అవకాశం ఉందని అంచనా వేశాయి. పీపుల్స్ పల్స్-బీజేపీ కూటమి: 46 నుంచి 58, కాంగ్రెస్ (జేఎంఎం) కూటమి: 24 నుంచి 37 మ్యాట్రిజ్-బీజేపీ కూటమి: 42 నుంచి 47, కాంగ్రెస్ (జేఎంఎం) కూటమి: 25 నుంచి 30...

## రేవంత్ రెడ్డి పతనం నా ద్వారానే : పట్నం

### రైతులకు మద్దతిస్తే అక్రమ కేసులు పెడతారా? అని నిలదీత పోలీస్, ఇంటెలిజెన్స్ వైఫల్యం కారణంగానే దాడి : బీఆర్ఎస్ నేత దీనిని డైవర్ట్ చేసేందుకు కేసులు పెట్టారని ఆగ్రహం



కొడంగల్,నవంబర్,20, తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పతనం కొడంగల్ నుంచి మొదలవుతుందని, పతనం నా ద్వారానే ప్రారంభమవుతుందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. లగచర్ల ఘటనకు సంబంధించిన కేసులో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయనను కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. నరేందర్ రెడ్డిని ఐదు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు విచారణ జరిగింది. అనంతరం ఈ పిటిషన్పై విచారణను కోర్టు ఈ నెల22వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ... రైతులకు మద్దతిస్తే తమపై అక్రమ కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. పోలీస్, ఇంటెలిజెన్స్, ముఖ్యమంత్రి వైఫల్యం కారణంగానే ఈ దాడి జరిగిందన్నారు. దీనిని డైవర్ట్ చేసేందుకే తనపై కేసులు పెట్టారని ఆరోపించారు. ఈ కేసు కుట్రలో భాగమే అన్నారు. న్యాయస్థానాల మీద గౌరవం ఉందని, నిర్దోషిగా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం...

### ఒకరు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు...



**హైదరాబాద్,నవంబర్ 20, తెలంగాణ పత్రిక:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పరిశ్రమలోని రియాక్టర్లో రసాయన ప్రమాదం జరగడంతో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. బాయిలర్ శుభ్రం చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బాయిలర్ శుభ్రం చేస్తున్న క్రమంలో సాల్వెంట్ ఫైర్ అవ్వడంతో అనిల్ (40) అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ముగ్గురు కార్మికులు గోపీ(23), శ్రీనివాస్ (25), బలరామ్ (30)లకు తీవ్ర గాయాలయ్యాయి.

## నర్సన్న సన్నిధిలో మంత్రి శ్రీదర్‌బాబు

యాదగిరి కొండ,నవంబర్ 20, తెలంగాణ పత్రిక: యాదగిరి గుట్టలోని లక్ష్మీనరసింహ స్వామికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ కార్యనిర్వ హణ అధికారి భాస్కర్ రావు స్వాగతం పలికారు. తూర్పు రాజగోపురం ద్వారం వద్ద ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామిని తొలుత మంత్రి శ్రీధర్ దర్శించుకున్నారు. అభిషేకం అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబుకు స్వామి వారి అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం నిర్వహించిన అనంతరం స్వామి వారి లడ్డు ప్రసాదం, చిత్రపటం అందజే శారు.





## రష్యాకు ఉత్తరకొరియా ఆయుధాలు

సియోల్,నవంబర్ 20: ఉక్రెయిన్పై యుద్ధానికి మద్దతుగా రష్యాకు సైనిక సహాయం అందిస్తున్న ఉత్తర కొరియా ఆ దేశానికి మరిన్ని ఆయుధాలను పంపించింది. ఈ విషయాన్ని దక్షిణ కొరియా తాజాగా వెల్లడించింది. ఇటీవల అమెరికా తయారీ క్షిపణులను రష్యాపై ఉక్రెయిన్ ప్రయోగించిన అనంతరం ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల అదనపు ఫిరంగి వ్యవస్థను కిమ్ ప్రభుత్వం అందజేసిందని దక్షిణ కొరియా స్పై ఏజెన్సీ వెల్లడించింది. రష్యాలో మోహరించిన కిమ్ సేనలో వేలాది మంది యుద్ధంలో పోరాడుతున్నట్లు తెలిపింది. తాజాగా 170 గన్‌లు, 240 రాకెట్లను తరలించినట్లు వెల్లడించింది. ఈ ఆయుధాలను వాడే సామర్థ్యం మాస్కో సైనికులకు లేదని.. వారికి శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర కొరియా నుంచి సిబ్బంది అక్కడి వెళ్లినట్లు తెలిపింది. ఇప్పటికే 10 వేల మందికి పైగా సైనికులను రష్యాకు పంపించిన విషయం తెలిసిందే. మరోసారి ఆయుధాలను పంపినట్లు దక్షిణ కొరియా తాజాగా వెల్లడించింది.

# వాటర్, సానిటేషన్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):** డిసెంబర్ 10 వరకు జిల్లా వాటర్ అండ్ సానిటేషన్ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు మరియు పరిశుభ్రమైన పరిసరాలను అందించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఇంటింటికి మరియు ప్రభుత్వ సంస్థలకు మిషన్ భగీరథ కార్యక్రమంలో శుద్ధమైన త్రాగునీరును అందిస్తున్నామని ఎక్కడైనా నీరు అందని ప్రభుత్వ సంస్థలు ఉంటే గుర్తించి మిషన్ భగీరథ త్రాగునీరు అందించేందుకు ప్రణాళికలు చేయాలని అన్నారు. వ్యక్తిగత మరియు కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మించి జిల్లాను బహిరంగ మల,మూత్ర విసర్జన రహిత జిల్లాగా చేసుకోవడం జరిగిందని ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులను అనేకం పొందామన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇప్పటికే ఉన్న త్రాగునీరు మరియు పారిశుద్ధ్య వనరులను పగడ్బందీగా ఉపయోగించాలన్నారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలు చురుగ్గా వ్యవహరించేలా చూడాలని డిసెంబర్ 10 వరకు అన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులను అంకిత భావంతో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు. అనంతరం డిస్టిక్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బలవర్ధకమైన పౌష్టికాహారం పొందడం అందరి హక్కు అని అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా బాలలకు మరియు గర్భిణీ స్త్రీలకు అవసరమైన అదనకు పౌష్టికాహారం అందేల చూడాలన్నారు. 6 నుండి 59 నెలల పిల్లలలో రక్తహీనత లోపం రాకుండా ఐరన్ మరియు పోలిక్ యాసిడ్మాత్రలు వేయాలని అన్నారు. తల్లిపాలు శ్రేష్టమైనవని చిన్నారులకు తల్లిపాలను పట్టాలని అన్నారు. అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, అంగన్వాడీలలో పిల్లలకు ఐరన్ మరియు పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ వేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలలో రెసిడెన్షియల్ స్కూలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ అన్నింట్లో న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటుచేసి ఆకుకూరలు, మునగా, కరివేపా, మరియు ఔషధ మొక్కలు పండించి విద్యార్థులకు భోజనంలో అందించాలని అన్నారు. విద్యా సంస్థలలో పిల్లల ఎదుగుదలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలించి ఏమైనా అనారోగ్య సమస్యలు కనబడితే ఆర్ బి ఎస్ కే బృందాలకు సమాచారం అందించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆర్ బి ఎస్ కే బృందాలు రెగ్యులర్గా అంగన్వాడీలతోపాటు



అన్ని ప్రభుత్వ విద్య సంస్థలను విసిట్ చేసి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాలని అన్నారు. అవసరమైన పిల్లలను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గల న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో ఉంచి సేవలందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో సామ్, మామ్ పిల్లల సంఖ్య పెరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్, డిడబ్ల్యు శారద, డిపిఓ దేవకిదేవి, డీఈఓ శ్రీనివాసరెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ పల్వాన్ కుమార్, జెడ్పీ సీఈఓ రమేష్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఈఈలు, సిడిపిఓలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో జూపల్లి సత్యనారాయణ పరామర్శించిన తెలంగాణ రజక సంఘాల జేఏసీ



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 20)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని రజక సంఘాలు విజయవాడలో జూపల్లి సత్యనారాయణ ను పరామర్శించిన తెలంగాణ రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజా ఆంజనేయులు, కొన్ని సంపత్, తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్, తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ యూత్ అధ్యక్షులు దుబ్బాక రమేష్, కుమారస్వామి, తెలంగాణ రజక సంఘాల సమితి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, రజక సంఘాల సమన్వయ కమిటీ చీఫ్ అండ్ వైజర్ బత్రిపాటి జయరాం, తెలంగాణ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు తెలంగాణ అంజన్న, తెలంగాణ ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి సంగం శ్రీనివాస్, తెలంగాణ రజక సంఘాల ముఖ్య సలహాదారులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 15 లోపు అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా కల్పించాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రైవేట్ అంగన్వాడి భవనాలలో సైతం సౌకర్యాలు.







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్ -20 (తెలంగాణ పత్రిక):** జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అంగన్వాడి సెంటర్లకు విద్యుత్ సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 700 పైగా అంగన్ వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా, ఫ్యాన్, లైట్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని, ఈ పనులు డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలని, ప్రైవేట్ అంగన్వాడీ భవనాలలో సైతం ఈ వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేక మీటర్ల ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన నిధులు కలెక్టరేట్ నుంచి అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు రెండు ఫ్యాన్ లు, 3 ట్యూబ్ లైట్లు, ప్లగ్ పాయింట్, వైరింగ్ మొదలగు ఏర్పాట్లు కూడా స్థానిక ఎలక్ట్రీషియన్ తో చేయించాలని, దీనికి అయ్యే ఖర్చు ప్రతిపాదనలు నవంబర్ 30 నాటికి సమర్పిస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు





**హుజురాబాద్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)**ప్రొహిబిషన్ %ಡ% ఎక్సైజ్ స్టేషన్ జమ్మికుంట పరిధిలో బుధవారం రోజున జమ్మికుంటలోని కాకతీయ హైస్కూల్ యందు గంజాయి మరియు డ్రగ్స్ మాదక ద్రవ్యాలు నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి సదస్సు లో అధికారులు మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల కలగే దుష్పరిణామాలను పిల్లలకు వివరించినారు. మరియు డ్రగ్స్, మాదకద్రవ్యాలు దూరంగా ఉండి విలువతో కుడిన జీవితాన్ని నిర్మించుకోవాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని పిల్లలకు సూచించినారు. ఇట్టి సదస్సులో పాల్గొన్న అధికారులు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఐ ఎం. మాధవీలత, మరియు ఎస్ఐ ఎం. సౌమ్య మరియు సిబ్బంది. స్కూల్ యజమాన్యం టీచర్స్ మరియు నాకయుక్త్ భారత్ అభియాన్ అధికారి అయిన బి. మాలతి పాల్గొనారు. ఈ కార్యక్రమంలో "అంతర్జాతీయ పిల్లల దినోత్సవం సందర్భంగా నిర్వహించడం జరిగింది.

# శాస్త్రి నగర్ లో నిత్య అన్నదానం

- అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ





**సుల్తానాబాద్, నవంబర్-20 (తెలంగాణ పత్రిక):** మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం అయ్యప్ప విడిదిని గురుస్వాములు మిట్టపల్లి మురలి, సాయిరి మహేందర్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ ప్రారంభించారు. 15 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు పట్టణానికి చెందిన గంగిరెడ్డి లీలావతి గోపాల్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న రాజశేఖర్ రెడ్డిలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిరి పద్మ మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కందుకూరి ప్రకాష్, ముస్త్యాల రవీందర్, వేగోళం అబ్బయ్య, మేర్గు వెంకటేష్, సంతోష్ రావు, గుండా మురళి, కుమార్ కిషోర్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో నిఘా, రక్షణ పటిష్ట చర్యలు అవసరం

- గజ్వేల్ సిఐ బి సైదా



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక):**బ్యాంకుల్లో అన్ని విభాగాల్లో నిఘాతోపాటు రక్షణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని గజ్వేల్ సిఐ సైదా సూచించారు. బుధవారం పట్టణంలోని పలు బ్యాంకులను సందర్శించిన ఆయన నిఘా, రక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. ఖాతాదారులకు, డిపాజిట్ దారులకు, ఇతర పనుల కోసం వచ్చే వారికి బ్యాంకుల్లో సరైన విధంగా సౌకర్యాలు సమకూర్చుతూనే సరైన విధంగా సేఫ్టీ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గజ్వేల్ లోని అన్ని బ్యాంక్ మేనేజర్ లతో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం ఎస్బిఐ బ్యాంకులో జరిగిన దోపిడి గురించి వివరిస్తూ బ్యాంకులో ఉండవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల, లాకర్స్ సేఫ్టీ, బ్యాంక్ కు వచ్చే ప్రజలకు ఎలా లావాదేవీల్లో తీసుకునే జాగ్రత్తలను సూచించారు. ఏ వ్యక్తి అయినా ఎక్కువ అమౌంట్ తీసుకొస్తే వారికి సేఫ్టీగా ఉండేల సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు.

# 39 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత





**నంగునూరు, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):**అక్రమంగా కొనుగోలు చేసి 70 ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ ఉంచిన 39.20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల పేట ఎస్సై ఆసిఫ్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోతు వెంకటేశు, నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన దువ్వల రాజయ్యలు కలిసి చుట్టుపక్కల గ్రామాల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి పౌల్ట్రీ ఫామ్ లకు అధిక ధరలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వీరిద్దరూ కోనయపల్లి గ్రామంలోని వ్యవసాయ భూమి వద్ద ఉన్న ఓ షెడ్డులో బియ్యాన్ని నిల్వ ఉంచారు. దీనిపై సమ్మధరిన సమాచారం మేరకు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి తో పాటు రాజగోపాల్ పేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 70 సంచుల్లో నిల్వ చేసిన 39.20 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. డిప్యూటీ తాసిల్దార్ రాజిరెడ్డి పంచనామా నిర్వహించి రాజగోపాలపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందస్తు అరెస్టులు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గ్రామ అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేనిచో ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని మాజీ సర్పంచులు పిలుపునివ్వడంతో గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కోసం ఖర్చుపెట్టి బిల్లులు పెండింగ్ ఉండగా వారిని ముందస్తుగా మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు అరెస్ట్ అయిన వారు చలికి తట్టుకోలేక పోలీస్ స్టేషన్ బయటే కట్టెలతో మంట వేసుకుని కూర్చున్నారు గ్రామాలలో మా సొంత డబ్బులతో పనులు చేసి గ్రామ అభివృద్ధికి కృషిచేసే మేము ఈరోజు ఒక దొంగ లాగ పోలీస్ స్టేషన్ లో ఉండవలసిన దుస్థితి ఏర్పడింది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు అరెస్ట్ చేసిన వారిలో నర్మల



ఏడబోయిన రాజుమల్లుపల్లి గద్దె హరీష్ధమ్మనపేట్ చంద్రమౌలిలక్ష్మీపూర్ రాజు నగంపేట్ దోమకొండ ఏళ్లంజగధంబతండ బలునాయక్.దేశాయిపేట్ శ్రీమాన్‌రాజుపేట్ సత్యంలు ఉన్నారు

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక):** గజ్వేల్ మండలంలోని జాలిగామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గౌరి భిక్షపతి అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డితో కలిసి బుధవారం పరామర్శించారు. ఇటీవల పక్షవాతం సంభవించి మృత్యువాత పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ధైర్యము చెప్పారు. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారు పార్టీకి చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్ రావు మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శివయ్య,రాజేశ్వర్ రెడ్డి, నరసింహులుగౌడ్ లక్ష్మణ్



కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# సైన్స్ ఫెయిర్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి ని సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థినులు







**చండ్రుగొండ మండలం నవంబర్ 20 ( తెలంగాణ పత్రిక).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో చంద్రుగొండ మండలం గుర్రం గూడెం గ్రామానికి చెందిన పెద్దిని సతీష్ కుమార్తె పెద్దిని జాహ్నవి మరియు చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన దువ్వల శ్రీనివాసరావు కుమార్తె సున్నా జ్యోతి సెయింట్ జోసెఫ్ స్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థినులు వీరిద్దరు కలిసి వసరుల నిర్వహణ వర్గానికి చెందిన సెన్సార్ ప్రొటెక్షన్ తో అవుట్ డోర్ కెమెరా మరియు వ్యర్థ జలాలను ఆదా చేయడం అనే ప్రాజెక్ట్ శీర్షిక విభాగంలో ద్వితీయ బహుమతిని పొందుకున్నారు. ఈ బహుమతిని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి చేతుల మీదుగా బహుమతి ని అందుకున్నారు. సున్నా జ్యోతి ని మరియు పెద్దిని జాహ్నవి ని మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 20(తెలంగాణ పత్రిక)** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని పలు గ్రామాల్లో ఉ దయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ అశోక్ తెలిపారు. హసన్ పర్తి, పెంబర్తి, గంటూర్ పల్లి, సీతంపేట గ్రామాలలో విద్యుత్ పనుల వల్ల గురువారం మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీ అశోక్ తెలిపారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

## ఆరోగ్య హక్కు చట్టం అవసరం

ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాలను అనుసరించి ఆరోగ్యానికి సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయాలి. ప్రజలందరికి రక్షిత మంచినీరు, సమతుల ఆహారం అందించాలి. పటిష్ట ఆసుపత్రుల వ్యవస్థ, సరిపడ ఆరోగ్య, వైద్య సిబ్బంది, ఆసుపత్రులలో మౌలిక వసతులను కల్పించాలి. దీనితో పాటు ప్రజలందరికి అందుబాటు ధరల్లో మందుల లభ్యత మొదలగు నవన్నీ కల్పించడం ద్వారా రోగులకు ఉపశమనం కల్గించడం ప్రధానం గా ప్రభుత్వ బాధ్యత. కానీ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. మందుల ధరలను నియంత్రించే బాధ్యత నుండి అడ్డగోలుగా తప్పుకున్నది. అసలే వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ధరల పాలసీ రోగులపై మరింత భారం అవుతుంది. ఇటీవల ఏప్రిల్ 1వ తేదీ నుండి 800 రకాల మందుల ధరలు పెరగడం ఈ విధానంలో భాగమే. మందుల కంపెనీ యజమానులకు అనుకూల విధానాలు చేయడంలో మోడీ ప్రభుత్వం ఏ మాత్రం వెనకాడటం లేదు. ఈ ధరాఘాతం బి.పి, షుగర్ (పట్టిక) మాత్రమేగాక%ొ%అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందుల పైనా పడి ప్రజలు భారం మోయలేకున్నారు. ప్రభుత్వ విధానాలే అనుకుంటే%ొ%ఇటు మందుల కంపెనీల అనైతిక వ్యాపార విధానాలు బజారులో పెచ్చుమీరుతున్నాయి. వైద్యులను, ఫార్మసీల యజమానులను ప్రలోభపెట్టడం, విపరీతమైన కమీషన్లు-ప్రోత్సాహకాలు ఇవ్వడం, విదేశీ యానాలు, ఖరీదైన బహుమ తులు ఇవ్వడం, బల్క్ పర్చేజ్ పేరుతో ఆసుపత్రులు, ఇన్స్టిట్యూషన్ల పర్చేజ్ పేరిట డిపార్టుమెంటు సిబ్బందికి విపరీతమైన లాభాల మార్జిన్లు ఆఫర్ చేయడంతోపాటు, బల్ల కింద లంచాల వరకు అన్ని రకాల అనైతిక చర్యలకు మందుల కంపనీల యాజమాన్యాలు పాల్పడుతున్నా యి. ఈ ఫార్మా కంపెనీల మందుల అమ్మకాల విధానాలపై చట్టపరమైన నియంత్రణ వుండాలని చాలా సంవత్సరాలుగా జన్ స్వాస్థ్య అభియాన్ (జె.ఎస్.ఎ), ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎమ్.ఆర్.ఎ.ఐ), ఆల్ ఇండియా డ్రగ్ యాక్షన్ కమిటీ (ఎ.ఐ.డి.ఎ.సి) వంటి స్వచ్ఛంద సంస్థలు పోరాడుతున్నాయి. యుసిపిఎంపి ముసాయిదాను చట్టం చేసి, పటిష్టంగా అమలు చేసి, చట్టాన్ని ఉల్లంఘించే యజమానులను శిక్షించాలని పోరాడుతున్నాయి. కానీ కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వం కనీసం యు.సి.పి.ఎం.పి పై పార్లమెంటులో చర్చించకుండా, దాన్ని చట్టంగా కాకుండా కేవలం కంటి తుడుపు చర్యగా స్వచ్ఛందంగానే ఈ కోడ్‌ని అమలు చేసుకోమని ఫార్మా కంపెనీలకు అప్పచెప్పింది. అంటే ఫార్మా కంపెనీ యజమానుల కమిటీ సభ్యులే మందుల మార్కెటింగ్‌లో కంపెనీలు ఈ కోడ్ అమలు చేసే రీతిని సమీక్షించి నివేదిక ఇస్తారన్న మాట. పర్యవసానంగా మందుల కంపెనీలు నిర్ద్వంద్వంగా రోగులను లూటీ చేసే పరిస్థితి ఇంకా పెరుగుతున్నది. యుసిపిఎంపి చట్టాన్ని అమలు చేసి రోగులకు ఉపశమనం కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం చాలా ఉదాసీనంగా వ్యవహరించడానికి కారణం ఇటీవల ఎన్నికల బాండ్ల ద్వారా మందుల కంపెనీలు బిజెపికి కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం. ఈ వ్యవహారం కంపెనీలకు ప్రభుత్వానికి మధ్య జరిగిన క్విడ్ ప్రో కో అని అర్థం చేసుకోవాలి. ఎస్‌బిఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా గమనిస్తే మన దేశంలో కేవలం 9 బడా మందుల కంపెనీల యజమానులే బిజెపికి 400 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్ల ద్వారా చందా ఇచ్చారు. ఇంకా చిన్నా పెద్దా కంపెనీలు కలసి ఎన్ని కోట్ల రూపాయల చందాలు ఇచ్చాయో తెలియాలి. ఇది పెద్ద స్కామ్. ఈ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన కంపెనీల జాబితాలోని ఒక కంపెనీయే చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటమాడే నాసిరకం మందులు తయారు చేసినట్టుగా ఇటీవల చాలా వార్తలు పత్రికల్లో రావడం చూశాం. యుసిపిఎంపి చట్టం అమలు లేకపోవడంవల్లే బాబా రాందేవ్ లాంటి వ్యాపారవేత్తలు బిజెపి ప్రభుత్వ వత్తాసుతో తమ పతంజలి ఉత్పత్తులపై తప్పుడు ప్రకటనలు, తప్పుడు మార్కెటింగ్ విధానాలతో ఇష్టారాజ్యంగా వ్యాపారాన్ని విస్తరించుకోవడం, దానిపై ఇటీవల సుప్రీం కోర్టు పతంజలి కంపెనీపై సీరియస్ అవ్వడం, పతంజలి కంపెనీ బహిరంగ క్షమాపణ చెప్పడం చూశాం. గణాంకాల ప్రకారం మన దేశంలో 47 నుంచి 50 శాతం వైద్య ఖర్చును ప్రజలు తమ జేబుల నుండే పెట్టుకుంటు న్నారు. అసలే ఒక పక్క ద్రవ్యోల్బణం పెరుగుతూ ప్రజల ఆదాయాలు తగ్గుతూ, పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్య, ఇతర రోజువారీ ఖర్చులు నగటు మనిషికి పెనుభారం అవుతుంటే ప్రభుత్వం%ొ%రోగాల చికిత్సలు, మందులు ఇతర వైద్య ఖర్చులపై విపరీతమై జిఎస్‌టి పన్ను భారం వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్య వేదిక (పిఎవి), జన్ స్వాస్థ్య అభియాన్ (జెఎస్ఎ) వంటి సంస్థలు ఆరోగ్య హక్కు చట్టంగా తేవాలని అప్పుడే ప్రజలందరికి వైద్య ఖర్చుల భారం నుండి ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. 2024 ఎన్నికల నేపథ్యంలో పిఎవి ఆరోగ్య హక్కు చట్టం ముసాయిదాని రూపొందించి అన్ని రాజకీయ పార్టీలకు పంపించింది. అలాగే తమ మ్యానిఫెస్టోలో ఆరోగ్య హక్కు చట్టంపై అన్ని పార్టీలు తమ విధానం తెలియజేయాలని డిమాండు చేసింది. కేవలం వామపక్ష పార్టీలు మినహా ఏ ఇతర రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించలేదు. పాలక, ప్రతిపక్ష పార్టీలన్నీ హెల్త్ ఇన్సూరెన్సే సంజీవని అని ప్రజల్ని మభ్యపెడుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన మేరకు ప్రతీ ప్రభుత్వం జిడిపిలో 5 శాతాన్ని బడ్జెట్ ప్రజారోగ్యంపై కేటాయించాలి. మన దేశంలో ప్రభుత్వాలు 1.5 శాతం-1.8 శాతం మించి కేటాయిం పులు చేయడం లేదు. ఇంత తక్కువ బడ్జెట్‌లో ప్రైమరీ ఆసుపత్రులను మొదలుకొని టెర్షియరీ కేర్ ఆసుపత్రుల వరకు ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించడం, మందులు/వైద్య పరికరాలు, ఆసుపత్రుల నిర్వహణ, అంబులెన్సుల నిర్వహణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సరిపడ వైద్య ఆరోగ్య సిబ్బంది నియామకాలు, వారి జీతాలు%ొ%ఎలా సాధ్యం? తక్కువ బడ్జెట్ కేటాయింపుల కారణంగానే ప్రైమరీ కేర్ మొత్తం నిర్వీర్యం అయ్యింది. ప్రభుత్వాలు ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకోడానికి ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ ఇన్సూరెన్సు స్కీములను తీసుకొచ్చాయి. రోగుల భవిష్యత్ అంతా ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇన్సూరెన్సు కంపెనీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇన్సూరెన్స్ విధానంలో ఆసుపత్రులు-ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కై మరింత దోపిడి చేసే అవకాశం ఉంది. కాగ్ నివేదిక ప్రకారం 2022-23లో ఆయుష్మాన్ భారత్ స్కీము అమలులో 13,51,299 కేసులు నకిలీవని తేల్చింది. ఈనివేదికపై మోడీ ప్రభుత్వం మౌనం వహించింది.

# కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకం...

### ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం ఖాయం:ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్ మాదిగ...

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20**దేశంలో అత్యధిక ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించడకుండా సామాజిక న్యాయానికి విరుద్ధంగా వ్యవహరించిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు అన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మరియు అన్ని అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం మర్చంట్ అసోసియేషన్ భవన్ లో కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ, వెంకటస్వామి మాదిగలు మాట్లాడుతూ.. 1965 లోనే ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందడం లేదని,కనుక ఎస్సీ వర్గీకరణ చేయాలని లోకూర్ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే దాని చెత్తబుట్టలో పడేసి సామాజిక న్యాయాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు.మాదిగలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పది ఏళ్ళు దేశంలో అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే చేసుకోవచ్చని తీర్పు ఇస్తే ఆ తీర్పును కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ డీఎన్ఏ లోనే సామాజిక న్యాయ వ్యతిరేకత ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో ముందుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ మీద ముందుకు వెళ్లకుండా రేవంత్ రెడ్డిని నియంత్రించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మాలలను నెత్తి మీదకు ఎత్తుకొని మాదిగ జాతిని తన పాదాల కింద అణచివేసిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం నిజాయితీ ఉన్నా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకువచ్చి సామాజిక న్యాయం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయనంత వరకు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం గురించే చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మరు అని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .అందుకోసం ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి మండల ,గ్రామ




కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు సరికెళ్ళా పోశెట్టి మాదిగ, ఎం ఎస్ పి జాతీయ నాయకులు మణికొల్ల గంగాధర్ మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున, సత్తెక, లక్ష్మి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పేర సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు పద్మ, సావిత్రి, సుధ, టౌన్ అధ్యక్షులు మహేష్, బట్టు వెంకట రాములు, బట్టు రమేష్, నాగరాజు, లావణ్య, ఎంఎస్పి జిల్లా నాయకులు సూర్య అశోక మరియు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ భూమి అన్యక్రాంతం

### -పట్టించుకోని అధికారులు
### -డిబిఆర్బి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు మ



**నర్సంపేట నవంబర్ 20( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలో మాదన్నపేట రోడ్డు 111 ప్రభుత్వ భూమి అన్యక్రాంతం గురించి గతంలో మా సంఘము నుండి పలుమార్లు అధికారులకు వివరించడం జరిగింది అప్పుడు కలెక్టర్ హరిత మేడం స్వయంగా వచ్చి ఈ ప్రభుత్వ భూములు కొనుగోలు అమ్మకాలు నిషేధం ఇది వ్యవసాయానికి వాడుకోవలసిన భూములు కాబట్టి వాటిని అమ్మిన కొన్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకొనబడుతుందని కొన్ని పిల్లర్లను గోడలను మున్సిపాలిటీ వారి చేత పీకించి వేయడం జరిగింది కానీ ఇప్పుడు ఆ ప్రభుత్వ భూములలో జెసిపిలు పెట్టి పెద్ద పెద్ద టిప్పర్లు పెట్టి ఆ భూములు లేవ ల్చేస్తుంటే రెవెన్యూ అధికారులు సొద్యం చూస్తున్నారు మరి గత 2021లో ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ భూమిలో వరంగల్ నుండి రియల్ ఎస్టేట్ మాఫియాలు మరియు నర్సంపేట నుండి కొంతమంది కలిసి అక్కడ సుమారు 15 గల భూమిని చదును చేసి వెంచర్ చేయడానికి ప్రయత్నం చేస్తే ఆ భూమిని ప్రభుత్వ అధికారులకు చెప్పితే వినకుంటే మా సంఘము నుండి 500 మందిని గుడిసెలు వేయడం జరిగింది అప్పుడు ఆ భూమి మాది అంటూ బైరీ భవాని మాపైన పోలీస్ కేసు పెట్టడం జరిగింది....మేము రికార్డు ప్రకారం చూస్తే బైరి భవానికి 111/14/1 లో 12 గుంటలు 111/14/2 లో 33 గుంటలు సర్వే నెంబర్ల మీద మొత్తముఒక ఎకరం ఐదు గుంటల భూమి ఉన్నది. బైరు భవాని మాపైన ఎందుకు కేసు పెట్టింది ఆమె భూమి ఎంత ఉన్నది సర్వే చేయమని మేము ఆర్డిఓ ని కలవగా ఆర్డీవో ఒక మూడు సార్లు సర్వే చేయమని ఎమ్మార్వో కి మెమో పెట్టిన గాని చేయలేదు. బహిరు భవాని వాళ్ళు ఇస్తున్న మామూలు తీసుకొని ఎమ్మార్వో మేము సర్వే నెంబరు తీసుకొని పానీలు పెట్టినప్పటికీ మేము ఆ భూమి ఎక్కడుందో మేము గుర్తించలేక పోతున్నామని చెప్పను చాలా విడ్డురంగా ఉన్నది కాబట్టి మున్నసుతము రామనసూర్య దేవి పేరుమీద ఉండబడిన మాదన్నపేట రోడ్డు సర్వే111 ప్రభుత్వ భూమిని వాళ్లు జెసిబిలు పెట్టి మట్టి తోలుతుంటే ఆపినారు మల్ల ఇప్పుడు ఏద ప్రకారంగా పనులు నడుస్తున్నాయి కనుక దీనిని



స్పెషల్ ఆఫీసర్ ఆర్ డి ఓ స్వయంగా తనే వచ్చి ఈ మాదన్నపేట భూములను పరివేక్షించి వారికి అన్ని తీర్ల పేపర్లు ఉంటేనే కన్స్ట్రక్షన్ చేయడానికి పర్మిషన్ ఇవ్వాలని ఇందులో మున్సిపాలిటీ వాళ్లు సుతము మాకు తెలవదు రెవెన్యూ ఇస్తేనే మేము చేస్తున్నాము అని అంటున్నారు కనుక మున్సిపాలిటీ వారు సుతము ఈ భూముల మీద అన్ని పేపర్ ఉంటే పర్మిషన్ ఇవ్వాలని లేని పక్షంలో దీనిపైన పెద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని మేము మా సంఘం ని డిమాండ్ చేస్తున్నాము.

## సిడిపిఒ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి
## అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల హాజరును పర్యవేక్షించాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20**:బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీడీపీఓ లు, సూపర్వైజర్ లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు సక్రమంగా ఆన్ లైన్లో నమోదుచేయాలని, సిడీపీఓ లు ఫీల్డ్ విజిట్ చేసి పిల్లల హాజరు శాతం పరిశీలించాలని తెలిపారు. సామ్, మామ్ పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన పక్షంలో న్యూట్రీషియన్ కేంద్రాలకు పంపించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు బాలామృతమ్, మురుకులు, పాలు, గ్రుడ్లు తదితర పౌష్టికాహారం అందించాలని తెలిపారు. అంగన్వాడీ భవన నిర్మాణ పనులను సిడిపిఒ లు పరిశీలించాలని తెలిపారు. భవన నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లా కార్యాలయంలో సిబ్బంది చేస్తున్న పనులపై సమీక్షించారు. బయో మెట్రిక్ హాజరు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ లు దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, డిప్యూటీ ఈఈ లు, సిడిపిఒ లు, సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# సందర్శించిన బిజెపి నాయకులు



**పెద్ద గూడూరు/ కొత్తగూడ గంగారం :- నవంబర్ 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** బిజెపి కిసాన్ మోర్చా గూడూరు మండల అధ్యక్షుడు వడ్లకొండ యాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన. బిజెపి మండల అధ్యక్షుడు గుండబోయిన మల్లేష్ , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ.. రైతుల పండించిన అన్ని రకాల సన్నధాన్యానికి, 500 రూపాయల బోనస్ ఇవ్వాలి. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం మద్దతు 2320=00 తోపాటు, బోనస్ 500/- కూడా ఒకేసారి రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు సన్న ధాన్యానికి 500 బోనస్ ఇస్తానని ప్రకటించి, ఇప్పుడు కేవలం కొన్ని రకాల ధాన్యానికి మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అని అన్నారు. రైతులు పండించినటువంటి అన్నిరకాల సన్న ధాన్యాలకు బోనస్ చెల్లించాలని లేనిపక్షంలో, రైతులందరికీ కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి మద్దతు ధర 2320=00 ఈరోజు రైతుల ద్వారా కొనుగోలు చేస్తున్నారని, ప్రతి గింజకు కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని, రైతుల ఆదాయం రెట్టింపు కావడమే నరేంద్ర మోడీ లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. రైతులను మోసం చేయడంలో కేసీఆర్, రేవంత్ రెడ్డి లు దొందు దొందు గానే వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూరి శ్రీశైలం, రాసమల్ల వెంకన్న, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, అరవింద్, శ్రీధర్, సంపత్, అనిల్, రాజు, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జన గణనకు విధిగా సహకరించాలి

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 20.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కులాల జన గణనకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జనాభా గనణ కోసం వచ్చిన ఉద్యోగులకు కృష్ణారావు కుటుంబ వివరాలను అందజేశారు రాజకీయ ఉద్యోగాలలో బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదనిజువ్వాడి కృష్ణారావు అన్నారు

### ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ



**తొగుట, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక):**మండలంలోని వెంకట్రావు పేటకు చెందిన పాత్కుల రమేష్ కు రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోగా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కొయ్యడ యాదమ్మకు సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరగగా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి బుధవారం వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు బండారు స్వామి గౌడ్, సుతారి రాంబాబు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ 9న నాలుగవ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-**దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల జేబిసిసిఐ (11వ వేజ్ బోర్డ్) స్టాండర్డ్ డైజేషన్ కమిటీ నాలుగో సమావేశం రాయ్ పూర్ లో నిర్వహించడం జరుగుతుందని కోలిండియా యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమావేశంలో బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందంలోని అంశాలపై చర్చించి, నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి కోల్ ఇండియా యాజమాన్యంతో పాటు దాని అనుబంధ సంస్థలు, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు హాజరవుతుండగా, జాతీయ కార్మిక సంఘాలైన బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటియుసి, సిఐటియు నాయకులు హాజరవుతున్నారు. సిఐటియు నుండి డిడి రామానందన్ ఈ సమావేశానికి హాజరవుతుండగా, సింగరేణి నుండి ఆల్టర్నేటివ్ సభ్యులుగా బిఎమ్ఎస్ నుండి యాదగిరి సత్తయ్య, హెచ్ఎంఎస్ నుండి రియాజ్ అహ్మద్ లు హాజరుకానున్నారు.

# లగచర్ల లో భాధిత రైతులకు అండగా నిలుస్తాము

## రేపు వామపక్ష నాయకుల లగచర్ల పర్యటన
## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 :** వికారాబాద్ జిల్లా లగచర్ల లో ఫార్మాకంపెని ఏర్పాటు కోసం నిర్బంధం చేసి రైతుల నుండి భూముల సేకరణ చేయడం సరికాదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మనేని వీరభద్రం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్( సిపిఎం జిల్లా కార్యాలయం ) లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, రేపు గురువారం నాడు సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమక్రసీ, ప్రజా పంథా, ఇతర వామపక్ష పార్టీలతో కలిసి లగచర్లకు వెళ్లి భాధిత రైతులను పరామర్శ చేస్తామని అన్నారు. రైతుల సమస్యలు తెలుసుకుని ముఖ్యమంత్రి తో మాట్లాడతామని అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూసేకరణ చేసినప్పుడు కూడ అక్కడి రైతులు వ్యతిరేకించారని అన్నారు. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసిందని ఆయన అన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పదేళ్ల కాలంలో చట్టాలను ఉల్లంఘించి భూసేకరణ చేశారని, ఇప్పుడు కెటిఆర్ రైతుల పక్షాన మాట్లాడడం విడ్డూరంగా వుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే బిఆర్ ఎస్ కు బలం చేకూరుతుందని అన్నారు. లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని అన్నారు. గిరిజల తండాలకు నాయకులు వెళ్లకుండా ముళ్ల కంచెలు వేసి, పోలీసు బందోబస్తు పెట్టి ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య వ్యవస్థ కు హానికరమని ఆయన అన్నారు. జిల్లా అధికారులపై దాడులు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు... ప్రభుత్వ విధానాలను అధికారులు అమలు చేస్తారని, వారిపై దాడులు చేయడం మంచిపద్దతి కాదని అన్నారు. మూసి నదిలో ఫార్మా కంపెనిల నుండి వచ్చే విషపదార్థాలు కలుస్తున్నాయని, ఫార్మా కంపెనీల వ్యర్థాలు మూసిలో కలవకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ అహంకార పూరిత, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటేసారని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ విధానాలు ప్రజాస్వామ్య బద్దంగా వుండాలని ఆయన అన్నారు. లౌకికి వాదాన్ని బలోపేతం చేయడానికి, బిజెపి అనుసరించే మతోన్మాద విధానాలపై తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.

## మహబూబాబాద్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఆసముద్రం ప్రతినిధి, నవంబర్ 20( తెలంగాణ పత్రిక)**గురువారం రోజున ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం కలదని,కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు విచ్చేయుచున్నారు కావున కేసముద్రం మండల అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేసముద్రం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ పిలుపునిచ్చారు.మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ మండల కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ మండలా అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలను తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలోకేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ వీరు నాయక్,వార్డు సభ్యులు బిర్రు వెంకన్న,బుర్ర కుమార్ పిలుపునిచ్చారు.

# గ్రంథాలయ ముగింపు వారోత్సవాల కార్యక్రమానికి హాజరైన షబ్బీర్ అలీ







**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20:**యువతకు భవిష్యత్తు తీర్చిదిద్దేది గ్రంథాలయాలు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి 57వ జాతీయ గ్రంధాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువతకు భవిష్యత్తు కల్పించేది గ్రంథాలయాలు అని, గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో గ్రంథాలయాల్లో యువతకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ సమకూర్తున్నమని తెలిపారు. యువత ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఉద్యోగ అవకాశాలను సంపాదించాలని తెలిపారు. అదనంగా అవసరమైన భవన నిర్మాణానికి, ఇతర నిధుల కోసం ముఖ్యమంత్రి తో మాట్లాడి జిల్లాలోని గ్రంథాలయాలకు స్వంత భవనాలు, వైఫై, పుస్తకాలు, సౌకర్యాలకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పలు పోటీ పరీక్షలు నిర్వహించి 51,000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ, పోలీసు, మెడికల్ తదితర శాఖల్లో నియామకాలు చేపట్టామని తెలిపారు. 120 కోట్లతో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ లో భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు సాధించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, గత వారం రోజుల నుండి గ్రంథాలయ వారోత్సవాల నిర్వహించుకోవడం జరుగుతున్నదని, రంగోలి, వ్యాస రచన, మెహందీ, చిత్ర లేఖనం వంటి పోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. గ్రంథాలయాల్లో రానున్న కాలంలో సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల నుండి జరుగుతున్న వారోత్సవాలలో 25 స్కూల్ పిల్లలు పాల్గొన్నారని తెలిపారు. వారికి వివిధ పోటీలను నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు ఉద్యోగ నియామకాల్లో 200 మందికి ఉద్యోగాలు రావడం జరిగిందని, వారందరూ ఈ గ్రంథాలయాల్లో చదువుకున్నవారు అని తెలిపారు. దాతల సహకారంతో పుస్తకాలు కొనుగోలు చేశామని, వై ఫై సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. దోమకొండ, బీబీపేట్, మాచారెడ్డి వంటి గ్రంథాలయాలు అద్దె భవనాల్లో నడిపిస్తున్నామని వాటికి స్వంత భవనాలను ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. తొలుత పాఠశాల విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం 200 మంది ఉద్యోగాలు పొందిన వారిని శాలువా, మెమెంటో లతో సత్కరించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి ఎస్పీ నాగేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయాల రీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రజక ఫెడరేషన్ చైర్మెన్ గా ఎన్నికైన సావిత్రి
### అభినందనలు తెలిపిన దుబ్బాక రమేష్,మరియు రజక సంఘాలు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 20)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఆంధ్రప్రదేశ్ రజక ఫెడరేషన్ చైర్మన్ గా ఎన్నికైన సావిత్రి కి నా తరఫున తెలంగాణ రజక సంఘం సిరిసిల్ల జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపడం జరిగింది భారతీయ జనతా పార్టీ నాయకురాలు ఆర్ఎస్ఎస్ సభ్యురాలు ప్రస్తుతం అడ్వకేటుగా కర్నూలు జిల్లా ఆదోని లో పనిచేస్తున్నారు. సావిత్రి అక్కకు రజక ఫెడరేషన్ చైర్మన్ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి సిరిసిల్ల జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ నుంచి ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తున్నాందుబ్బాక రమేష్ జిల్ల అధ్యక్షులు సిరిసిల్ల అభినందనలు తెలిపారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## నిబంధనలు పాటించని సెంటర్ ఇన్చార్జిల మీద చర్యలు తప్పవు
## జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్







**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 20( తెలంగాణ పత్రిక)**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ , మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి మరియు కేసముద్రం వారు నిర్వహించు ఉప్పరపల్లి,కేసముద్రం విలేజ్,కల్వల వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సెంటర్లో ఉన్నటువంటి అరైవల్ రిజిస్టర్,మాయిచ్చర్ మిషన్,సెంటర్లో ధాన్యం పోసుకున్న రైతుల యొక్క ధాన్యం తేమ శాతం,తనిఖీ చేసినారు.అదేవిధంగా హస్కర్ మరియు,క్యాలిఫర్ మెషిన్లతో, సన్న వడ్లు,మరియు దొడ్డు వడ్లు గుర్తించే విధానాన్ని స్వయంగా పరిశీలించారు.అదేవిధంగా సొసైటీ సెంటర్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల మీద సొసైటీ సి ఓ లకు పలు సూచనలు చేశారు.ప్రతి సెంటర్కు కావలసిన టార్పాలిన్ పట్టాలు,ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.సన్న ధాన్యం మరియు దొడ్డు ధాన్యానికి వేరువేరుగా సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి సెంటర్ ఇంచార్జ్ లు ప్రతిరోజు రైతుల వారిగా సెంటర్లో ఉన్నటువంటి,వరి కుప్పల తేమశాతాన్ని పరిశీలించి,అరైవల్ రిజిస్టర్లో నమోదు చేయాలని,ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి ప్రతిరోజు మాయిచ్చర్ వచ్చినటువంటి ధాన్యానికి ఎఫ్ ఏ క్యూ అయిన పిదప, రైతులకు టోకెన్ జారీ చేయాలని వారు సూచించారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారులు,సొసైటీ సీఈఓ లు ప్రతిరోజు ప్రతి సెంటర్ ను విజిట్ చేయాలని వారు తెలిపారు.టోకెన్ ఇచ్చిన ధాన్యానికి ఎప్పటికప్పుడు కాంటాలు నిర్వహించి,మిల్లులకు తరలించాలని వారు సూచించారు.నిబంధనలు పాటించని సెంటర్ ఇన్చార్జిల,అధికారుల మీద చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.అదేవిధంగా రైతులు వారు పండించిన ధాన్యానికి వారి పంట క్షేత్రాలలోనే శుభ్రపరుచుకుని మట్టి పెల్లలు,తాలు లేకుండా,తేమ శాతం 17 లోపు ఉండేటట్టుగా చూసుకొని సెంటర్కు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కేసముద్రం ఎర్రయ్య,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,సొసైటీ సీఈవోలు గోపాల మల్లారెడ్డి, ఎస్ వెంకటాచలం, ఎం పి ఓ వరప్రసాద్, ఏ ఈ ఓ లు రవి వర్మ, రాజేందర్ ,ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు,సెంటర్ ఇన్చార్జిలు,రైతులు కమటం శ్రీధర్, గుండు దామోదర్, కత్తెరసాల మహేందర్, కమటం స్వామి, పెదగాని సారయ్య, కీర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మచ్చ గిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ధర్మకర్త బండి రవీనీ ఘనంగా సన్మానించిన యూత్ సభ్యులు



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 20.. .అరూరు గ్రామం , వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి ధర్మకర్త బండి రవికుమార్ గారిని ఘనంగా యూత్ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్దన్ రెడ్డి గారు వెలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ చిలకమర్రి కనకాచారి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, పిట్టల సుధాకర్, బత్తిని వెంకటేష్, వెలిమినేటి సంతోష్, ఓరుగంటి మధు, లోతుకుంట నాగరాజు, బైకా నీ మల్లేశం, ఎలిమినేటి రాముఆకుల గణే బత్తినిమచ్చ గిరి, బుర్ర శివ, నిమ్మల నిఖిల్, నిమ్మల నరేష్, కళ్లెం ఉదేశ్, ఎండి సలీం మేరే మహేష్, వా తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు

# రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా లారీల లో ఉన్న ధాన్యాన్ని తొందరగా దిగుమతి చేసుకోవాలని

## మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి
## మిల్లర్స్ యాజమాన్యాన్ని ఆదేశించారు





**(తెలంగాణ పత్రిక) నవంబర్ 20** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆర్డీవో రమాదేవి హవేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా గాయత్రి రైస్ మిల్ ను పరిశీలించి ధాన్యం లారీలు దిగుమతులకు సంబంధించి ఎక్కువమంది హమాలీలను పెట్టుకుని ధాన్యం తొందరగా దిగుమతి చేసుకోవాలని రైతులు ఎంతో కాయ కష్టం చేసి వరి పండించి ప్రభుత్వం ద్వారా కొనుగోలు జరిగితే మద్దతు ధర వస్తుందని సదుద్దేశంతో ఉంటారని మిల్లర్స్ యాజమాన్యం రైతులు ఎవరికీ అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. ధాన్యం దిగుమతులలో వేగం పెంచాలని సూచించారు.అనంతరం కుచాన్పల్లి సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించిఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు క్షుణ్ణంగా నింపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారుసమగ్ర కుటుంబ సర్వే ఫారములను తప్పు లేకుండా నమోదు చేయాలని మాట్లాడారు

# ఉప్పతల బసవయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**చంద్రుగొండ మండలం నవంబర్ 20 (తెలంగాణ పత్రిక ).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామానికి చెందిన ఉప్పతల బసవయ్య (70) బుధవారం తెల్లవారుజామున మరణించారు.

ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ చంద్రుగొండ మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వర్లు (బాబు) , జిల్లా నాయకులు మేడ మోహన్ రావు అక్కడికి చేరుకొని ఉప్పతల బసవయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో బెండాలపాడు మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బాలు , సీనియర్ నాయకులు ఆంగోత్ లక్ష్మణ్, ఆంగోతు రమేష్, తేజావత్ బాబు, తేజావత్ లక్పతి, చల్లా వెంకటేశ్వర్లు, తేజావత్ వేంకన్న, తేజావత్ రాంబాబు , చల్లా ఏడుకొండలు, ఓర్స్ ప్రసాదు, ఓర్సు రామకృష్ణ, చల్ల హనుమంతు, కుటుంబ సభ్యులు మరి వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.





# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపకలు సెంట్రల్ కమిటీ చైర్మన్ ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సమన్వయ కమిటీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రేమ్ చంద్ నాయక్, లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ ఎనిమిదోవ తారీఖున మొదలుకానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి ముఖ్యంగా టేకులపల్లి మండలంలో ఉన్న అన్ని తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాలను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో



నిమగ్నమయ్యారని అన్నారు ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచివేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి పోడు పట్టాలు రాని గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి 20 ఎకరాలకు రైతు భరోసా పెంచాలి ప్రైవేట్ పరిశ్రమ రంగాలలో సమతా జడ్జిమెంట్ నిబంధనలు అమలు చేయాలి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకే కల్పించాలని అదేవిధంగా మన లంబాడి బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవిరాథోడ్, రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్, రాష్ట్ర ధర్మ జాగరణ సేన ప్రధాన కార్యదర్శి మంగీలాల్ నాయక్, ధర్మ ప్రచారకులు మంగతీయ సేవాలాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి లాలు నాయక్, ధర్మ జాగరణ సేన జిల్లా ప్రచార కార్యదర్శి సేవల్ శ్రీ గణేష్ పూజారి, టేకులపల్లి మండలాధ్యక్షులు కిషన్ నాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## చెక్ పోస్ట్ గుడిసెకు నిప్పు



తెలంగాణ పత్రిక నవంబర్20.పోతంగల్ మండలంలోని కోడిచర్ల శివారులో సిర్పూర్ కు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ గుడిసెను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటిచ్చారన్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్ట్ గుడిసెను ఏర్పాటు చేశారు. ఈనెల 18 తేదిన సోమవారం నాడు సాయంత్రం 6 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి గుడిసెను దగ్ధం చేయడం జరిగిందన్నారు. వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని పోతంగల్ తహసిల్దార్ మల్లయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దోసలగూడెం కాలానికి చెందిన వీర్నపల్లి నర్సింలు మంగళవారం రోజున రాత్రి సమయంలో కాలుజారి కింద పడిపోవడంతో రెండు కాళ్లు విరిగిపోయాయి అతడికి చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో అతడిని వారి అక్క రేణుక దినసరి కూలి చేసుకుంటూ తమ్ముడి బాగోగులు చూసుకుంటూ వస్తుంది అసలే రెక్క ఆడుతూనే కానీ డొక్క ఆడని నిరుపేద కుటుంబానికి కష్టం రావడంతో బోరుణ విలపిస్తున్నారు అక్కడ ఉన్న కాలనీవాసుల తో పాటు స్థానికులు వారి కుటుంబాన్ని ఆదుకోని సహాయం చేయాలని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తూ సాయం చేయాలని వేడుకుంటున్నారు

## నూతన అక్షయ మిల్క్ పార్లర్ ను(ఎస్ఆర్ కే డైరీ) ప్రారంభించిన రాణా ప్రతాప్ రెడ్డి







నర్సంపేట నవంబర్ 20( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట టౌన్, అంబేద్కర్ సెంటర్ లో నర్సంపేట వాస్తవ్యులు నల్ల సాగర్ నూతన అక్షయ మిల్క్ పార్లర్ ను(ఎస్ ఆర్ కే డైరీ) ప్రారంభించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి
డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే డైరీ మేనేజర్, ఎస్ ఆర్ కే డైరీ ఆఫీసర్లు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, టౌన్ నాయకులు, యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలి

### ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలి
### మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి




తెలంగాణ పత్రిక నవంబర్ 20 మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దుఅపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దుగుడ్ టచ్, బ్యాడ్ టచ్ పిల్లలకి తెలిసి ఉండాలి విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యంసోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అవసరం మేరకు మాత్రమే సెల్ ఫోన్ ఉపయోగించాలి మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్బంగా చేగుంట కేజీబీవీ లో మరియు మెదక్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీలో షి టీమ్ మరియు భరోసా సెంటర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు పోక్సో చట్టము గురించి వివరించడం జరిగింది. భరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగింది. విద్యార్థులకు ఆపద వచ్చినపుడు హెల్ప్ లైన్ నంబర్స్ డయల్ 100, 1098లి ని సంప్రదించాలని తెలియజేసారు. అలాగే విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి, భరోసా మరియు షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని వివరించడం జరిగినది. మెదక్ జిల్లా భరోసా మరియు షీటీమ్ ఆడపిల్లలు, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని బాలికలు మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలకం కష్టపడే తత్వం, కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని స్కూల్లో, కాలేజీలలో, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులుకు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి,



మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా, బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే వెంటనే మెదక్ జిల్లా షీటీమ్ నెంబర్ 8712657963 నెంబర్ కు, లేదా డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే భరోసా సెంటర్, షీటీమ్స్ బృందాలు బాలికల మహిళల విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ శ్రీమతి. శ్రీవాని గారు ,సోషల్ వెల్ఫేర్ కాలేజి సిబ్బంది భరోసా సెంటర్ కోఆర్డినేటర్ సౌమ్య గారు , ఎస్.ఐ రాజయ్య గారు, ఐఏఎస్ భారతి గారు, ఏఎస్ఐ రుక్సాన గారు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధనకు ఆహ్వానం



తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 20 : ఈనెల 24న ఆత్మకూరు మండలం పాత సూర్యాపేట స్టేజి వద్దగల శ్రీ సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో జరుగు కార్తీక వన సమారాధన మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుకు శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు సహాయ కార్యదర్శి తాళ్లపల్లి రామయ్య ప్రోగ్రాం కన్వీనర్ గోపారపు రాజు,భక్తుడు గుడిపాటి రమేష్,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం లు పాల్గొన్నారు..

# రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఆకస్మిక తనిఖీలు..

### ఆహార భద్రత చట్ట ఉల్లంఘన పై ఆర్డీవోకు ఫిర్యాదులు అందించాలి..



(తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా నవంబర్ 20) తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి లు ఏన్కూర్, కొణిజర్ల, వైరా మండలాల్లో పర్యటించి అంగనవాడి, కస్తూరిబా, జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాల , మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆశ్రమం పాఠశాలలను పరిశీలించారుఏన్కూరు అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసి కేంద్రంలో ఉన్న కోడిగుడ్ల సైజ్ , నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పోషకాల లోపం పిల్లల గుర్తింపు, అనీమియా గర్భిణీ మహిళల గుర్తింపు, ఐరన్ మాత్రలు సరఫరా, మొదలగు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రేషన్ షాప్ ను తనిఖీ చేసి ఆహార భద్రత , అంత్యోదయ కార్డులు ఎన్ని ఉన్నాయి, బియ్యం, ఆయిల్ నాణ్యత గా సరఫరా చేస్తున్నారా లేదా అని పరిశీలించి,వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం నాణ్యత, పిల్లలకు అందే చదువు, పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. వైరా ఎం.ఎల్.ఎస్. పాయింట్ పరిశీలించి, బియ్యం, చక్కెర స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ రవాణాలో పట్టుకున్న బియ్యం, చక్కెర ఎన్ని రోజుల వ్యవధిలో డిస్పోజ్ చేస్తున్నారు, తదితర వివరాలను తెలుసుకునరుఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం అమలు క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులతో కలిసి పరిశీలించామని, ఇందులో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి పౌరుడికి పౌష్టిక ఆహారం హక్కుగా రాజ్యాంగబద్దంగా అందిస్తూ ఆహార భద్రత చట్టం కల్పించిందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నిర్వహణ, పిల్లల బరువు, ఎత్తు, పిల్లలకు బాలామృతం సరఫరా, ఎగ్, భోజనం మెనూ అన్ని పరిశీలించామని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరమని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పౌష్టికాహారం సరఫరాను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఆహార



భద్రత చట్టంకు భంగం కలిగితే లబ్దిదారులు ఫిర్యాదు చేస్తే 25 శాతం ఫైన్ తో చెల్లించాల్సి ఉంటుందని, హక్కుల భగ్నం కలిగితే జిల్లా స్థాయిలో పి.డి. డి.ఆర్.డి.ఓ. లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆహర భద్రత చట్టంపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ధాన్యం నిల్వలను ఎలా భద్రపరుస్తున్నారు గోదాంలను పరిశీలిస్తున్నామని అన్నారు. వైద్య శాఖ పరిధిలో తీసుకుంటున్న చర్యలను, ఆస్పత్రులు పరిశీలిస్తామని, రేపటి రివ్యూలో అన్ని అంశాలు చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకుతో తీరని నష్టాలు




నంగునూరు, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):పొగాకు వల్ల చిన్న వయసులోనే యువత వ్యాధుల బారిన పడుతోందని సిద్దిపేట జిల్లా నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రదానాచార్యుడు బి.కిషన్ అన్నారు. జాతీయ పొగాకు రహిత యువత(నేషనల్ టొబాకో ఫ్రీ యూత్) ప్రచారంలో భాగంగా బుధవారం కళాశాల విద్యార్థులకు పొగాకు వాడకం దానివలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. పొగాకు నమలడం వల్ల నోటి క్యాన్సర్, చిగుళ్ల వ్యాధి,
దంత క్షయం వంటి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. పొగాకును నమలడం వల్ల దానిలోని నికోటిన్ సిగరెట్ల తాగిన దానికంటే సులభంగా ఈ వ్యసనాన్ని పెంచుతుందని చెప్పారు. పొగాకుతో తయారైన సిగరెట్లు తాగడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు సోకే ప్రమాదం ఉందన్నారు.
పొగాకు వాడకం జ్ఞాపకశక్తిని దెబ్బతీసి,ఏకాగ్రత కష్టతరం చేస్తుందని చెప్పారు. పొగాకు వాడే యువకుల ప్రేరణలను నియంత్రించే సామర్థ్యం తగ్గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది జి. సామ్రాజ్యం, ఎస్. రజిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాజేడు ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ మైక్రో బిఎల్ రెసిస్టెన్స్ గురించి అవగాహన సదస్సు

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు గారి ఆదేశాల మేరకు.

వాజేడు తెలంగాణ పత్రిక నవంబర్ 20.వాజేడు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు గారి ఆదేశాల మేరకు. ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాజేడులో వాజేడు వైద్య అధికారి కొమరం మహేందర్ గారి ఆధ్వర్యంలో యాంటీ మైక్రో బి యాల్ రెసిస్టెన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యాంటీబయోటిక్స్ అధిక మోతాదులో వాడకూడదని వాడటం ద్వారా రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది అని అలాగే దాని ద్వారా వ్యాధులు ఇంకా చేరు అవుతాయని గర్భిణీలు యాంటీబయోటెక్స్ తీసుకునే ముందు. తప్పకుండా డాక్టర్ సలహాలు తీసుకోవాలని సూచించారు జలుబు, దగ్గు, వంటి చిన్న చిన్న ఇన్ఫెక్షన్ కి కూడా టాబ్లెట్స్ వాడకూడదని వివరించడం జరిగింది అలాగే చేతులు శుభ్రంగా కడుక్కోవటం వలన వ్యాధులకు దూరంగా ఉండవచ్చు వైద్యశాలకు వచ్చిన పేషెంట్లకు వైద్యాధికారి కొమరం మహేందర్ గారు అవగాహన కల్పించడం జరిగింది కోటిరెడ్డి, కార్యకర్తలు శాంత కుమారి,దేవి, లక్ష్మి,నారాయణమ్మ, మరియు ఒకేషనల్ కోర్స్ విద్యార్థులు ఈ కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది.



# జిల్లా ఎస్పీ-షీటీం మరియు భరోసా సెంటర్ ల వారి ఆధ్వర్యంలో పోస్టర్ ల ఆవిష్కరణ

## మీకోసం మేమున్నామని మరవొద్దు.. ఏ సమస్య వచ్చిన నిర్భయంగా పోలీసుల సేవలు వినియోగించుకోవచ్చు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-20-తెలంగాణ పత్రిక:-** జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ, షీ టీం మరియు భరోసా సిబ్బంది కలిసి లైంగిక వేదిపులు, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాలు బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా వంటి వివిద రకాల పోస్టర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకీ షర్మిల మాట్లాడుతూ.. షీటీమ్స్ బృందాలు మహిళలు, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. స్కూల్లో, కాలేజీలలో, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా, బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే షిటీమ్ పోలీసులకు గాని, 100, 1098, కి డయల్ చేయాలని, జిల్లా షీటీం నం:- 8712659550 కి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఆర్.ఎస్.ఐ లు వినోద్, రవి కుమార్, షి టీం మరియు భరోసా మహిళా ఎస్ఐ సుమంజలి మరియు షి టీం మరియు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# వరుణ్ మోటార్స్ వారి న్యూ డార్జిలింగ్ డిజైర్ లాంచింగ్




**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 20 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం లో వాహన తయారీ దిగ్గజం మారుతి సుజుకి మరియు ఆల్ ఇండియా నంబర్ వన్ డీలర్ వరుణ్ మోటార్స్ బాన్సువాడలో న్యూ డార్జిలింగ్ డిజైర్ కారు లాంచ్ చేయడానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ మరియు మాజీ జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి కారును ముఖ్య అతిథులుగా పాల్గొని కారుని ఆవిష్కరించారు, ఎల్ ఏ వాటర్ ఫిట్స్ న్యూ డార్జిలింగ్ డిజైర్ బ్రాంచ్ ఇప్పటి వరకు 27 లక్షలకు పైగా సంతోషకరమైన వినియోగదారుల యొక్క ప్రేమను అందుకుంది కొత్త ఫోర్త్ జెన్ న్యూ డిజైన్ సరికొత్త జెడ్ సిరీస్ ఇంజన్ తో వస్తుంది నడపడంలో సరదాని ఇస్తుంది మరియు ఏఎంటి 25.71 కిలో మీటర్ల మెరుగైన ఫుల్ మైలేజ్ ని ఇస్తుంది న్యూ డిజైన్ కొత్త ఫీచర్ ని కలిగి ఉంది ఈ కార్యక్రమంలో స్కిల్స్ మేనేజర్ వేణుగోపాల్ బాన్సువాడ బ్రాంచ్ ఇంచార్జ్ రఘువేందర్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి కస్టమర్ డి చంద్రకాంత్ కి ఇవ్వడం జరిగింది.

# కార్మికులు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ కృషి ఫలితమే

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.ముగిసిన ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి, పోరాట ఫలితమేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం సింగరేణి రుద్రంపూర్ ఏరియా కమ్యూనిటీ హాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సభకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పనిభద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాధ్యత అని, ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. చట్టాల, హక్కుల అమలుకోసం కార్మికులు తిరగబడాలని, కార్మికవర్గం తిరగబడితే పాలకులు మేడలువంచక తప్పదన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, అందుకు కార్మికులను, ఉద్యోగులను చైతన్యవంతం చేసే భాద్యత ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఐటీయూసీని జిల్లాలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహా రావు, ఏఐటీయూసీ




జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, వట్టికొండ మల్లికార్జున్ రావు, గొనె మని, దేవరకొండ శంకర్, వేల్పుల మల్లికార్జున్, తోట రాజు, రాంచందర్, బండి నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, బంధం నాగయ్య, కాటూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 20 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని పి. యస్. ఆర్ బీడీ కాలనీలో బుధవారం కులగణన సర్వేను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాదర్ పరిశీలించారు. సర్వేకు వచ్చిన ఎన్యుమారెటర్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏన్యుమారెటర్ విఠల్, నాయకులు నార్ల ఉదయ్ పాల్గొన్నారు

# అక్రమ కట్టడాలను నిర్మిస్తే ఉపేక్షించబోము..

## - మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్

**హుజురాబాద్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఏక్కడ ఎలాంటి అనుమతులు లేకున్న ఇండ్లు కట్టిన, అక్రమంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించబోమని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రభుత్వ మున్సిపల్ కు సంభందించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇంటి యజమానికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, బుధవారం రాత్రి వరకు ఆక్రమించిన భూమిని ఇంటి యజమాని కూల్చివేస్తే పక్క నిర్మాణ స్థలానికి సమస్య లేకుండా ఉంటుందని లేనియడల మున్సిపల్ జెసిబి తో కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి కొలతలు చేసి ప్రభుత్వ భూమిని అక్రమించినట్లు తేల్చారని ఆయన అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పర్మిషన్లు కావాలనుకునే వారు



కార్యాలయంలో సంప్రదించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ రుసుం కాకుండా ఎటువంటి లంచాలు అడిగిన మున్సిపల్ కమిషనర్ గా నాకైన, ఎసిబి అధికారులకు అయిన సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, ప్రదీప్ కుమార్, వార్డు ఆఫీసర్ రామరాజులతో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ఎస్ఓ రాథోడ్ జీవన్ నాయక్ ను తక్షణమే విడుదల చేయాలి

## లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ఎస్ఓ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్ అర్ధరాత్రి అరెస్టు చేయడం అప్రజాస్వామికం

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 20 తెలంగాణ పత్రిక**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ఎస్ఓ రాథోడ్ జీవన్ నాయక్ ని ఫార్మా కంపెనీలో పేరుతో లంబాడీల భూములు లాక్కోవడానికి వ్యతిరేకంగా చలో లగచర్లలో భాగంగా మంగళవారం రాత్రి అరెస్ట్ చేయడం జరిగింది.ఫార్మా కంపెనీల పేరుతో లంబాడీల భూములు లాక్కోవడానికి వ్యతిరేకంగా చలో కొడంగల్ ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు జీవన్ నాయక్ నీ ముందస్తు అరెస్ట్ చేశారు.అరెస్టు చేసినా వారిని తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా వారిని విడుదల చేయాలని.కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల భూములను




గుంజుకోవడం అక్రమంగా ముమ్మాటికి లంబాడీల హక్కులను కాలరాయడమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో లంబాడీలకు రక్షణ లేకుండా పోయిందని అరెస్ట్ చేసిన లంబాడి రైతులను వెంటనే విడుదల చేయాలని లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శివవర్మ నాయక్ అన్నారు.

# బాన్సువాడ పట్టణం లో బస్ డిపో నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ఆటోలతో ర్యాలీ నిర్వహించారు

***బాన్సువాడ ఆర్ సి నవంబర్ 20 తెలంగాణ పత్రిక***కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బాన్సువాడ బస్ డిపో నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ఆటోలతో ర్యాలీ తీయడం జరిగింది.సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేసి ఆటో డ్రైవర్లు జీవన భృతి కోల్పోయారు అటు వాళ్లకు ప్రయాణకు లేక ఆటోలన్నీ అడ్డమీదినే నిలబడుతున్నాయి ఆటో డ్రైవర్లు తన భార్యల మెడలో ఉన్న పుస్తెలతాడులు అమ్ముకొని ఆటోలు కొని ఈ అమ్మాయిలు కట్టుకుంటూ జీవన వృద్ధి గడుపుతారు అదేవిధంగా ఒక్క నెల ఈఎంఐ కట్టకపోతే ఫైనాన్స్ వాళ్ళు వచ్చి ఆటోలోని లాక్కెళ్లారు ఆర్టీఏ నుండి హోంగార్డు వరకు వాళ్లతో భయపడుతూ ఆటోలను నడుపుతుంటారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లకు హామీ కూడా ఇవ్వడం జరిగింది ప్రతి డ్రైవర్ కి నెలకు జీవన బుద్ధి కల్పిస్తామని ఆటో డ్రైవర్లకు ఇల్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎన్నోసార్లు హామీ కూడా ఇవ్వడం జరిగింది. ఈ ఆ హామీలన్నీ అమలు చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది బాన్సువాడ



సబ్ కలెక్టర్ ఆటో డ్రైవర్ల కష్టాలు విని తప్పకుండా మీరు ఇచ్చిన డిమాండ్స్ అన్ని ప్రభుత్వానికి చేరవేస్తానని హామీ కూడా ఇవ్వడం జరిగింది సిఐటియు నాయకులు కూడా సబ్ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు కూడా పాల్గొనడం జరిగింది ఆటో డ్రైవర్లు చాంద్ అప్సర ఖాన్ విజయ్ మల్లేష్ ఇతరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

## మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల, పోనుగోడు మాజీ ఎంపీటీసీ బాధవత్ సోము తల్లి ఐలమ్మ, ఇటీవల స్వర్గస్థులైనారు. ఆమె చిత్ర పటానికి పూలు సమర్పించి,నివాళులు అర్పించిన మహబూబాబాద్ మాజీ ఎంపీ, భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత. మృతురాలి కుటుంబ సభ్యులకు గుండె ధైర్యాన్ని ఇచ్చి, మీ కుటుంబానికి అండగా ఉంటామని,అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమెతోపాటు మహబూబ్ పాషా, గూడూరు మండల భారాస నాయకులు ఆరె వీరన్న, జలగం



సంపత్ రావు, నూకల సురేందర్ యాదవ్, వాంకుడోత్ కటర్ సింగ్, భూనోత్ నర్సింహ నాయక్, ఎండి. రహీమ్ పాషా తదితరులు ఉన్నారు.

# సంక్షేమ హాస్టళ్లకు పర్మినెంట్ వార్డెన్ లను నియమించాలి

## పి.డి.ఎస్ యు(ఎస్) టీ ఎస్.పి విద్యార్థి సంఘాల డిమాండ్





**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 20 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో గల బీసీ బాలుర వసతిగృహాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్ యు(ఎస్)టీ ఎస్.పి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ హాస్టల్ లో నాణ్యతతో కూడిన భోజనం విద్యార్థులకు ఎప్పటికప్పుడు వండి పెట్టాలని,స్నానపు గదులు, మరుగుదొడ్లు ప్రతిరోజు శుభ్రపరచాలని,విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని,అక్కడ పనిచేసే వర్కర్లకు చెప్పడం



జరిగింది.అలాగే విద్యార్థులతో మాట్లాడి సమస్యల విషయాల గురించి చెప్పడం జరిగింది. స్థానికంగా బీర్కూర్ హాస్టల్ కి పరిమినెంట్ వార్డెన్ ని నియమించాలని,పరిమినెంట్ వార్డెన్ లేకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడతాయని,కావున సంక్షేమ హాస్టళ్లకు తక్షణమే పర్మినెంట్ వార్డెన్ లను నియమించాలని.ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్ యు(ఎస్) నాయకులు విట్టల్,రాజ్ లు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20:**కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నీ ఆకస్మిక తనిఖీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.అక్కడ రోగులతో మాట్లాడి మౌలిక సదుపాయాల గురించి, వైద్య సేవల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆసుపత్రి సిబ్బంది తో మాట్లాడి రోగులు, ప్రజలు చెప్పిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్యల పరిష్కారం కావాలని సూచించడం జరిగింది.

# ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,20)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలకు ఐదు లక్షల వేలు ప్రకటించడం జరిగింది అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు కూస రవీందర్, చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.



# కాజాబా రెస్టారెంట్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని చిన్న బజార్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కాజబాః రెస్టారంట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభిఽచారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు

వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ బిల్డర్స్ సర్వసభ్య సమావేశం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 20,( తెలంగాణ పత్రిక)ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలోతెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారులు మరియు పిఎంసి మాజీ మేయర్ జక్కా వెంక రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వాళ్ళం మనమే మార్కెట్ ను సృష్టించుకోవాలి అని. ఇప్పుడు బిల్డర్స్ మార్కెట్ కాదు బయ్యర్స్ మార్కెట్ గా మారిందని కొనుగోలుదారులకు ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయి అని చెప్పినారు ఈ అవకాశాన్ని కొనుగోలు దారులు వినియోగించుకోవాలని చెప్పినారు. రియాల్టర్స్ ఎవరు భయపడవద్దని తప్పకుండా మార్కెట్ కొద్దిరోజుల్లో ఊపు అందుకుంటదని చెప్పినారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు శారగొండ కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, చైర్మన్ రమేష్ ,అడ్వైజర్ రమేష్ బాబు, కోశాధికారి



మురళి, ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి, రాజేష్ రెడ్డి, బిల్డర్స్ సభ్యులు. ఈ కార్యక్రమానికి హోస్టుగా వివరించిన సర్వోత్తమ్ స్టీల్స్ ఎండి పాల్గొన్నారు

# టీవీ కాలనీ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 20 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ డివిజన్ టీవీ కాలనీ పార్క్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. టీవీ కాలనీ బుధవారం రూ.10 లక్షలతో చేపట్టిన పార్క్ నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం రజితపరమేశ్వర్ రెడ్డి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. కాలనీవాసులను ప్రత్యక్షంగా కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను దశల వారీగా పరిష్కారం చేయనున్నట్లు గా తెలిపారు. కార్యక్రమంలో సత్తి రెడ్డి భవాని,రాధారెడ్డి,లూకాస్ ,ఇందుమతి వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,బొక్క సురేష్ కవిత,సరళ,సందీప్ ,నామ్ రాజ్ రెడ్డి దేవి ,రఘువీర్,శివరాజ్ వెంకటేష్ శంకరయ్య ,ధనరాజ్ ,దాస్,బులెట్ అశోక్ ,అలీం ,బాబు రావు భాస్కర్ సత్యనారాయణ ,శంకర్ నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మినరసింహ స్వామీ రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-20 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి మండలం, దేవునిపల్లి గ్రామంలో సుప్రసిద్ధమైన శ్రీ. లక్ష్మినరసింహ స్వామీ వారి రథోత్సవం, జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు, గ్రామస్తులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలో ఆలయ అర్చకులు వేదమంత్రాల సాక్షిగా ఎమ్మెల్యే ను ఆశీర్వదించారు.తదుపరి ఎమ్మెల్యే విజయరమణా రావు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ఆలయ అర్చకులు, ఆలయ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు, బొక్కల సంతోష్, తలారి సాగర్, శ్రీపతి సుమన్, మాజీ సర్పంచులు, గంట రమేష్, అదేపు వెంకటేష్,పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, నూగుళ్ళ మల్లయ్య, బూతగడ్డ



సంపత్, బోడ్డుపల్లి శ్రీనివాస్, చిటి అశోక్, గొడ్డేటి రాజయ్య, చంద్రయ్య, గౌస్, గట్టయ్య, వెంకటేష్, అనిల్, కుమార్,భక్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లతో ఇబ్బందులు.. రైతుల ఆందోళన

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20బోధన్ మండలంలోని సిద్ధాపూర్ ఇసుక పాయింట్ వద్ద బుధవారం రైతులు ఆందోళన చేపట్టారు.ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని నిరసన తెలిపారు.మంజీర నది నుంచి ఇసుక తరలిస్తున్న క్రమంలో తాము ఏర్పాటు చేసుకున్న పైప్ లైన్లు పగిలి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను రెవెన్యూ అధికార దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఇసుక ట్రాక్టర్లతో నష్టపోతున్నామని, అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.



# ఇచ్చిన మాటను నేరవేరుస్తున్న సీఎం...

**- శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 20:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న దర్శనానికి ముందు రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ధర్మగుండం వద్ద 76 కోట్లతో చేపట్టే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేసి పూజ నిర్వహించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం స్థల



పురాణాన్ని పురోహితులు వివరించారు. అనంతరం దేవాలయ అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వివరించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు ఆలయంలో ధ్వజస్తంభం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడె మొక్కులు చెల్లించుకున్నారు,ఆలయం లోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి , రాజరాజేశ్వరి అమ్మవారు వద్ద అర్చన, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అభిషేకం వంటి ప్రత్యేక పూజలను ముఖ్యమంత్రి నిర్వహించారు.పూజల అనంతరం ముఖ్యమంత్రి, మంత్రి వర్యులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు

# శివాలయాన్ని దర్శించుకున్న మంచిర్యాల భక్తబృందం

సుల్తానాబాద్,నవంబర్-20 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ శివాలయాన్ని బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన భక్తులు దర్శించుకున్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమ సూత్రం, బ్రహ్మ సూత్రం కలిగివున్న ఇక్కడి శివాలయం విశిష్టతను గుర్తించి మంచిర్యాల పట్టణానికి చెందిన అక్షయ ఫౌండేషన్ మహిళలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మంథని ఆర్డీవో సురేష్ సతీమణి కే.ఉష తో పాటు భక్తులు ఎం. తిరుమల, టి. స్వప్న, ఎల్. ఉషారాణి, ఎల్. తిరుమల, బి. స్వప్న, కే. వాణి తదితరులు ఉన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ,అర్చకులు వల్లకొండ మహేష్, రమేష్, స్థానిక భక్త



బృందం నుండి సామల హరికృష్ణ తదితరులు భక్తులకు స్వాగతం పలికారు.

# పేదింటి ఆడబిడ్డకు అండగా మాజీ ఎంపిటిసి

**- నారాయణపూర్ మాజీ ఎంపిటిసి మండల రమేష్**

సుల్తానాబాద్,నవంబర్-20 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని నారాయణపూర్ గ్రామస్తులు వడ్లూరి మొండయ్య కూతురు పావని వివాహానికి 50 కిలోల బియ్యాన్ని అంబెడ్కర్ కాలని పెద్దల ద్వారా వారి కుటుంబానికి అందచేసి, తన ఔదార్యాన్ని చాటుకున్న నారాయణపూర్(కొత్తపేట) మాజీ ఎంపీటీసీ మండల రమేష్. ఈ సందర్భంగా మండల రమేష్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకార ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణము

మెట్టుపల్లి,20,నవంబర్, ( తెలంగాణ పత్రిక ). స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర కార్తీక బహుళ పంచమి తేది:20-11-2024 బుధవారం రోజున ఉదయం 8:35 నిమిషాలకు పునర్వసు నక్షత్ర యుక్త ధనుష్ లగ్న పుష్కరాంశ శుభలగ్న సుముహూర్తమున శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతి స్వాముల వారి దివ్య మంగళ కర కమలములచే నూతన దేవాలయ ప్రతిష్ట నిర్మాణ పనులు జరిగాయి . పూజా కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం దంపతులు పురోహితులు పాల్గొని ప్రతిష్ట కార్య%శీ% నిర్వహించారు . అనంతరం స్వాముల వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటిస్తూ మన కుటుంబంలో చిన్న పిల్లలకు భక్తి భావం పెంచాలని రోజు కుంకుమ పెట్టాలని ఆడపిల్లలకు గాజులు తొడగాలని మన దగ్గరలో ఉండే ఆలయం తీసుకెళ్లి వారికి అలవాటు చేయాలని మన హిందూ సనాత ధర్మాన్ని వారికి అవగాహనకు వస్తారని వారిలో భక్తి భావం పెరిగి పెద్దల పట్ల గురువుల పట్ల గౌరవం, దీనికి ప్రతి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని సనాత ధర్మాన్ని కాపాడాలని అలాగే ప్రతి ఒక్కరూ సనాతన ధర్మం కోసం దగ్గర్లో ఉండే దేవాలయము వెళ్లి రెండు నిమిషాలు దైవ దర్శనం చేసుకోవాలని వారికి అన్ని విధాలా శుభాలు జరుగుతాయని అన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ,పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావనపెల్లిరాజారాం,ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ అన్నం నాగరాజు, గుంటుక గౌతమ్,ప్రధాన కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ. కోశాధికారి భాస్కర్, పట్టణ 20 వార్డుల పద్మశాలి సంఘాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# దండు శేఖర్‌ను పరామర్శించిన బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20 నిజామాబాద్ నగరంలోని మేయర్ దండు నీతూ కిరణ్ భర్త దండు శేఖర్ ను ఓ వ్యక్తి దాడి చేయడంతో గాయాలపాలై నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శేఖర్ ను రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. దాడి దురదృష్టకరమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.



# దొడ్డు ధాన్యానికి సైతం బోనస్ ఇవ్వాలి...

**- మాట మార్చడం రైతులను వంచించడమే..**
**- మాజీ మంత్రి,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి...**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20 రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు ధాన్యానికి సైతం బోనస్ ఇవ్వాలని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారంఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రకాల ధాన్యా(దొడ్డు, సన్నరకం)నికి రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చాం, ఇప్పుడు కేవలం సన్నరకానికి మాత్రమే బోనస్ ఇస్తామనడం రైతులను వంచించడమేనని విమర్శించారు.ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ వేగవంతంగా సాగడం లేదని, బోనస్ ఎగ్గొట్టేందుకే ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.ఏం చేయాలో తెలియక రైతులు ప్రైవేట్ వ్యాపారులకు,దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ రైతు ఏ రకం పంట సాగు చేశాడనే వివరాలు వ్యవసాయశాఖ వద్ద ఉన్నాయని,ఆ లెక్క ప్రకారం



రైతులకు ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి చొప్పున క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.దొడ్డు ధాన్యానికి సైతం బోనస్ ఇవ్వకపోతే ప్రభుత్వం చేస్తున్న మోసంపై రైతులతో కలిసి బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జగిత్యాల,నవంబర్ 20(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకుస్థానిక ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ పిల్లల దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలను ఏ రూపంలోనైనా సేవించరాదని అది చట్టరీత్యా నేరమని తెలిపారు.అలాగే ఇంటర్నెట్ వనరులను దేశాభివృద్ధికి వ్యక్తిగత అభివృద్ధికి వాడాలని అంతేతప్ప చెడు పనులకు వాడరాధాన్ని కోరారు తదనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేర్పించారు ప్రతి విద్యార్థి చక్కటి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని మత్తు పదార్థాల రవాణా ఇంటర్నెట్ వనరులను జాగ్రత్తగా వాడుకోవడం ప్రతిజ్ఞ యొక్క సారాంశం అని తెలిపారు.సోషల్ మీడియాలో ఎక్కువ సమయం వృధా చేయకుండా చక్కగా శ్రద్ధతో చదువుకోవాలని




కోరారు.కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ పాలకులు కొక్కుల సురేందర్, ఎన్సిసి అధికారి పార్లపల్లి రాజు ,సాయి మధుకర్ గోవర్ధన్, కందుకూరు శ్రీనివాస్ బోధ నేతల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వేములవాడలో 679 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రజా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు వేములవాడ నియోజకవర్గంలో 679 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. 236 కోట్లతో మిడ్ మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు, 166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పాస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు, 50 కోట్లతో వేములవాడ పట్టణంలో నూలు డిపో నిర్మాణ పనులకు, 47 కోట్ల 85 లక్షలతో మూల వాగు నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు, 42 కోట్లతో రుద్రంగి మండలంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణానికి, 3 కోట్ల 80 లక్షలతో వేములవాడ పట్టణంలో మురుగు కాల్వ పనులకు, వీర్నపల్లిలో కోటి యాభై లక్షలతో పి.హెచ్.సి నిర్మాణ పనులకు, మేడిపల్లిలో 5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన, 28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం, వేములవాడ పట్టణంలో కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభోత్సవాలు చేసి ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు 5 కోట్ల రూపాయలు, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులకు 11 కోట్ల 79 లక్షలు విడుదల చేశారు.

# అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న సీఎం రేవంత్

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 20:పేదల కోరికలు తీర్చే వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భముగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి వేములవాడలో ఇచ్చిన మాటని విస్మరిస్తే, ప్రజా ప్రభుత్వం ఏర్పడితే ఆలయ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని చెప్పిన మాటని సీఎం రేవంత్ రెడ్డి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజి 2 ఫేస్ 1లో మల్రిపెల్లి చెరువు, లచ్చంపేట తండా, రుద్రంగి, కలిగోట సురంగి ప్రాజెక్టులకు అండగా ఉంటామని ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నారని, కాళేశ్వరం ప్యాకేజీ 9 లో పేరుకుపోయిన పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, 1000 కోట్ల పైగా నిధులను వేములవాడ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిందని వేములవాడ అభివృద్ధి కోసం ప్రతి శాఖ మంత్రి సంపూర్ణ సహకారం అందించారని, ముఖ్యమంత్రి హామీ మేరకు మిడ్ మానేర్ నిర్వాసితులకు 4969 మందికి రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, 76 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ పనులు శృంగేరి పీట అధిపతుల సూచనల మేరకు నిర్వహిస్తున్నామని, పట్టణ వాసుల చిరకాల కోరిక రోడ్డు విస్తరణ పనులకు 47 కోట్లతో భూమి పూజ చేసుకున్నామని, గత ప్రభుత్వంలో కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పటికీ నూలు డిపో మంజూరు కాలేదని, నేడు ప్రజా ప్రభుత్వంలో చేనేత క్లస్టర్ గా ఉన్న వేములవాడ పట్టణంలో 50 కోట్లతో నూలు డిపో ఏర్పాటు చేస్తూ, గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలకు బకాయి పడ్డ 275 కోట్లలో 203 కోట్లు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజి 2 ఫేస్ 1 లో కలిగుట్ట ఫిరంగి ప్రాజెక్టులకు బడ్జెట్ లో 320 కోట్లు కేటాయించారని, యువతకు నైపుణ్యాలు అందించేందుకు రుద్రంగికి 42 కోట్లతో ఏ.టి.సి సెంటర్, మేడిపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేములవాడలో 35 కోట్లతో అన్నదాన సత్రం భవనం మంజూరు చేశారని అన్నారు

# 4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల,నవంబర్ 20(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం లోని కల్లెడ నుండి లక్ష్మీపూర్ గుట్రాజ్ పల్లె వరకు కొనసాగుతున్న బ్రిడ్జి పనులను బుధవారం రోజున పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ త్వరితగతిన బ్రిడ్జి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమములో,ఆర్డీవో,మధు సుధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తక్షణమే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

**- వ్య.కా.సం. నేత ధనుంజయనాడు విజ్ఞప్తి**



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 20 ఉపాధి హామీ కూలీలు మరియు వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా కక్ష సాధింపు ధరణి అవలంబిస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు బుధవారం నాడు ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలు ఉపాధి లేక ఆకలితో అలమటిస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీ ఉపాధి హామీ పథకానికి కేటాయించే నిధులను తగ్గించడంతోపాటు ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తున్నారని అన్నారు. మతం పేరుతో దేశ ప్రజలను విడదీస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. దేశంలో సూడో మతవాదుల ప్రబల్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టకోకుంటే పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు నోచుకోని తెలంగాణ ప్రజలకు కనీసం ఈ ప్రభుత్వమైనా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తుంటే రోజురోజుకు వాయిదాలు వేస్తున్నరే తప్ప రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు వేయడం లేదని వ్యవసాయ కార్మికుల పట్ల ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యగా తాము అభివర్ణిస్తున్నామని ఆయన అన్నారు సూర్యాపేట జిల్లాలో స్థానిక పరిశ్రమంలో స్థానిక యువతకి ఉద్యోగ అవకాశాలను కల్పించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వాల విధానాల వలన జిల్లా ప్రజలకు ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పై దృష్టి పెట్టాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) పేదల హాస్పిటల్ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పై జిల్లా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు విజ్ఞప్తి చేశారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎంజీఎం హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలపై పేదలగు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందటం లేదు ఎంజీఎం పాలనా వ్యవస్థలో నెలకొన్న సహాయ నిరాకరణ వలన సూపరిండెంట్ మురళి రాజీనామా చేయడం ఎంజీఎం హాస్పిటల్ లో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుంది. కోవిడ్ లాంటి విపత్కర పరిస్తితులలో సమర్ధవంతంగా వ్యవహరించి ఎంజీఎం పాలనా వ్యవస్థని గాడిలో పెట్టి సమర్ధవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న వలపదాసు చంద్రశేఖర్ నీ బదిలీ చేసిన తర్వాత ఎంజీఎం హాస్పిటల్ లో పాలనా వ్యవస్థలో సమన్వయం లేకపోవడం వలన పేద రోగులకు సరైన వైద్య సౌకర్యాలు అందటం లేదు కాబట్టి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకొని ఎంజిఎం పాలనా వ్యవస్థని గాడిలో పెట్టి వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బొజ్జు రమేష్ నరేందర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఒత్తిడికి తలొగ్గిన సీఎం రేవంత్ రెడ్డి..

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయ్ భాస్కర్**

**- టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా కాటిపల్లి మల్లేష్**



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 20 రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు పడిదల రవి మాదిగ సారథ్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయ్ భాస్కర్ అధ్యక్షతన తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడుగా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కాటిపల్లి మల్లేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కూరాకుల నరసయ్య మాదిగలు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీన ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందని ఆ తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాల్సిన సీఎం రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలకి మాదిగ జాతికే అన్యాయం చేస్తున్నాడని అన్నారు నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణలను అమలులోకి తీసుకువచ్చే మొదటి రాష్ట్రం తెలంగాణగా నిలబెడతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ హామీని విస్మరించి మాదిగ జాతికి నమ్మకద్రోహం చేశాడని అన్నారు..ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు దైదరాయులు దళిత నాయకులు దేవపంగు ప్రసాద్,వస్కుల జయరాజు,ఆరాల నాగరాజు, కస్తాల మట్టయ్య,ఆరాల వీరస్వామి, కాంపాటి సందీప్ బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షులు ఆరాల సైదులు కుర్రీ శ్రీను,నందిపాటి గోపయ్య గుండెపంగు తిరపయ్య అరాల అంజి కూరాకుల సైదులుతో పాటు మాజీ మండల అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

# రోడ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చిన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి

**- మృతుల కుటుంబాలకు రూ. 10,000/- ఆర్థిక సాయం**



మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20: తెలంగాణ పత్రిక హవేలీ ఘనాపూర్ మండలం ఫరీద్ పూర్ వద్ద సమీపంలో మంగళవారం సాయంత్రం బైక్ అదుపు తప్పి జక్కన్నపేట గ్రామానికి చెందిన ప్రభాకర్, మహేష్ అనే యువకులు మృతి చెందిన విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాలను సందర్శించారు.మృతి చెందిన యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.చిన్న వయసులో ఇద్దరు యువకులు మరణించడం చాలా బాధాకరమన్నారు. వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.వీరి వెంట మెదక్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్, మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, జక్కన్నపేట మాజీ సర్పంచ్.చామంతుల. సత్యనారాయణ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎర్ర జెండాను ఆదరించండి...

**- ప్రజా పోరాటాలను బలపరచండి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపు**



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 20: ఎర్ర జెండాను ఆదరించి,ప్రజా పోరాటాలను బలపరిచి సిపిఎం నిర్వహిస్తున్న ఉద్యమాలకు విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా 21 వ మహాసభల సందర్భంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా నల్గొండ మండలం అన్నారెడ్డి గూడ గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున పాల్గొని మాట్లాడుతూ నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం డిసెంబర్ 2'3'4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జిల్లా 21 వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం, ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఏళ్లు గడిచిన ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదని అన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతాంగంకు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాల భూములు బిల్లుగా మారిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించే సొరంగ మార్గాన్ని పూర్తి చేయడంలో పాలకులు విఫలం చెందారని వెంటనే పూర్తి చేసి ప్రతి ఎకరానికి నిరం అందించాలని డిమాండ్ చేశారు .పాలకులు మాటలు తప్ప చేతలు లేవని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, తగిన నిధులు కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని మరియు బీసీ కులగనన ప్రకారంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి ఉద్యమాలు రూపొందిస్తున్నామని ఈ ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నాగార్జున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నలుపురాజు సైదులు మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న కొత్త అంజయ్య భక్తుల వెంకన్న చంద్రశేఖర్ బొందయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలను జయప్రదం చేయండి

**- అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్**



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 20: ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన కళాయాత్ర "కార్యక్రమాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ద్వారా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారాన్ని కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన "ప్రజాపాలన కళా యాత్ర" కార్యక్రమం పై బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుండి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ,ఆర్డీవోలు, జడ్పి సీఈఓ, డిపిఓ ,మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు 2 మేజర్ గ్రామపంచాయతీలు,మండల కేంద్రంలో కార్యక్రమాలను ఇస్తున్నారని, జిల్లాలో 2 బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న 33 మండలాలు, మున్సిపాలిటీలు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంతో సహా కవర్ చేసే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగిందని ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు, షెడ్యూల్ అధికారులు అందరికీ ముందే పంపించాడమే కాకుండా, జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రజాపాలన కళాయాత్ర ప్రచార రథాలకు జెండా ఊపి ప్రారంభించిన విషయమే తెలిసిందనని అన్నారు. అయితే గ్రామాలలో ప్రజలు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల పట్ల పూర్తి అవగాహన పొందేందుకు ఇది మంచి అవకాశం అని, అందువల్ల ప్రజాపాలన కళాయాత్ర కార్యక్రమానికి గ్రామాలలో, మండలాలలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని, అదేవిధంగా ఈ విషయాన్ని డివిజన్ స్థాయి అధికారులు సైతం పర్యవేక్షించాలని కోరారు .కళాకారులు ప్రదర్శన ఇచ్చేందుకు చక్కని వేదికను గుర్తించాలని, రాత్రి సమయంలో మండల కేంద్రంలో ఇచ్చే కార్యక్రమానికి సరి అయిన విధంగా లైట్లు ,ఇతర ఏర్పాట్లుచేయాలని, కళాకారులకు అవసరమైన వసతిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీపీఆర్ ఓ యు.వెంకటేశ్వర్లు, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి తదితరులు మాట్లాడారు.

# కిట్స్ వరంగల్ కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన విజయ వంతం

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ వారు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన విజయ వంతం గా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వ విద్యాలయం యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ మెంబర్ ఇంచార్జ్ మరియు కె యు ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్, జంతు శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ జి. శమిత జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక పరదర్శన ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం, వికాసం కలుగుతుందని, విద్యార్థుల ఆలోచన లో మార్పు, జ్ఞాన సముపర్జన కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ వైపు కాకుండా పుస్తకం వైపు ఆకర్షితులు కావాలని ఆకాంక్షించారు. అదే నా దృష్టిలో గొప్ప నవ సమాజ నిర్మాణానికి పునాది రాయి అవుతుందని సగర్వంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పబ్లిషర్స్ తమ నూతన పుస్తకాలను వినూత్న సాంకేతిక జ్ఞాన సముపార్జనకు ప్రదర్శించారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో భాగం గా విద్యార్థులకు వ్యాసరచన, వ్రక్తుత్వం, డిబేట్ పోటీల కార్యక్రమాలు నిర్వహించి అందులో ప్రతిభ కనిపించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ చదువరులను ఎంపిక చేసి వారికి ప్రశంస పత్రాలు ముఖ్య అతిథి చే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి



అధ్యక్షోపాన్యాసం చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరుగైన సాంకేతిక సేవలు అందించాలనే లక్ష్యంతో కళాశాల గ్రంథాలయాన్ని డిజిటల్ టెక్నలజితో అత్యాధునికరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు ఈ సందర్భంగా కళాశాల లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బి, రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ కె. ఇంద్రసేనా రెడ్డి, మరియు వివిధ విభాగాధిపతులు, డీన్స్, గ్రంథాలయ సిబ్బంది ఎం. నిరంజన్, ఎం. అరుణ్ కుమార్, పి. సుమలత, టి. రాజు విద్యార్థినీ విద్యార్థులు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారీత వీర్యం తో కృత్రిమ గర్భారణ - పాడి రైతులకు లాభదాయకం - పశు వైద్యులు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్20 మొగడంపల్లి మండల పరిధిలోని మిర్జంపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మోగడం పల్లి మండల పశు వైద్యధికారి డా. సునీల్ దత్ మాట్లాడుతూ లింగ నిర్ధారిత విర్యం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పాడి రైతులు ఆదాయం పొందాలి అన్నారు గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని ఝరసంగం పశు వైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతు పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్తవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశు వులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్తిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు



మినరల్ మిక్సర్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది . రాజయ్య గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు %వా% శంకర్ అరుణ్ కపిల్ , గోపాలమిత్ర లు రమేష్, శ్రీకాంత్ ,శ్రీనివాస్ మరియు పాడి రైతులు , మాజీ సర్పంచ్ లు గోపాల్ నారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పవిత్రకు సన్మానం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక): ఉత్తరప్రదేశ్లో డిసెంబర్ పది నుంచి నిర్వహించే ఎస్జిఎఫ్ అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ కు చెందిన విద్యార్థిని పవిత్ర ఎంపిక అయింది. ఈ సందర్భంగా బీజేపీ గజ్వేల్ పట్టణ శాఖ తరపున బుధవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు చెప్యాల వెంకట్ రెడ్డి నరసింహ ముదిరాజ్, నాయిని సందీప్, మైస విజయ్, గజ్వేల్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమ రాణి, ఉపాధ్యక్షురాలు మంతూరి మమత, బీజేపీ నాయకులు పవన్ కుమార్, దయాకర్ రెడ్డి, ఏలేశ్వరం ఎల్లం, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల చేగుంటలో నిర్వహించిన రాష్ట్ర



స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్థానం సాధించడంలో ముఖ్య భూమిక పోషించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# పశు గణాభివృద్ధి సంస్థచే ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం

పాలకుర్తి నవంబర్ 20(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం,గాలికుంటు వ్యాది నివారణ టీకాలు నిర్వహించడం జరిగింది ఈ శిబిరంను మండల పశువైద్య ధికారి డా .దేవిరెడ్డి అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలుమాత్రమేపుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు మండల పశు వైద్యాధికారివైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 78పశువులు రాగా 26 ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 15గెదేలకు కృత్రిమ గర్భధారణ 24 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు గలికుంటూ వ్యాది నివారణ టీకాలు పశువులకు వేయనైనది శిబిరంలో జేవివో



శివప్రసాద్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు చిక్కుడు సమ్మయ్య,రాగిరి సమ్మయ్య, మధుమోహన్, ఏ.వెంకటయ్య,పశువైద్య సిబ్బంది పాషా , గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# పేదలకు ఉచిత విద్య ఉచిత వైద్యం అందించాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) ధర్మ సమాజ్ పార్టీ డి.ఎస్.పి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా , హాసన్పర్తి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేద్రంలోని డిప్యూటీ తాసిల్దార్ కి "ఉచిత విద్యా, ఉచిత వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి" అనే ఈ 5 డిమాండ్ లను ప్రజలకు అందించాలని , మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి ప్రజలందరికీ ఉచిత వైద్యం ఇవ్వాలి ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలిప్రజలందరికీ చేసుకోవడానికి వారి వారి అర్హతలను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలి తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచాలి. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయం భూమిని ఇవ్వాలి అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదులు ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల



అధ్యక్షులు కొయ్యడ రాహుల్ మహారాజ్, జిల్లా ప్రదాన కార్యదర్శి బరిగల. బాబు, జిల్లా కార్యదర్శి కొగిల రూప, ఎర్ర. ప్రసాద్ మహరాజ్ డి ఎస్ యు జిల్లా కన్వీనర్ ఠాగూర్ ఆదిత్య రామ్ తదితరులు పాల్గొన్నారు.

# జీరో కరెంట్ బిల్లురాని వారికి ఎడిట్ ఆప్షన్ వచ్చేనా

## - అధికారులు చేసిన పొరపాట్లకు సామాన్యులు బిల్లులు కట్టాల్సిందేనా

వనపర్తిజిల్లా,చిన్నంబావి మండల ప్రతినిధి(తెలంగాణ పత్రిక)20 వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ బిల్లు కొంత మంది కి అమలుకాక ఇబ్బందులకు గురి అవుతున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి రెండు వందల యూనిట్లలోపు ఉచిత కరెంట్ ఇస్తామని తెలియచేసింది. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన



దరఖాస్తులలో జీరో కరెంటు బిల్లు కొరకై ప్రతి ఒక్కరూ వారి యొక్క మీటర్ నెంబరు అవన్నీ పొందుపరచడం జరిగింది కానీ అధికారులు వారి తొందరపాటు మరియు పొరపాట్లతో కంప్యూటర్ లోని జీరో కరెంట్ బిల్లు అప్లై దగ్గర నో అప్లై అని పెట్టడంతో చాలామందికి జీరో కరెంట్ బిల్లు ఆగిపోయింది దీనితో సామాన్యులు కరెంట్ బిల్లులు కట్టడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు అధికారులు చేసిన పొరపాట్లకు తామెందుకు ఇబ్బందులకు గురికావాలని ఎందుకు కరెంట్ బిల్లు చెల్లించాలని ప్రజలు వాపోతున్నారు కాబట్టి కంప్యూటర్లో నో అప్లై దగ్గర ఎడిట్ ఆప్షన్ ఇచ్చి తిరిగి మళ్ళీ అప్లై చేసుకునే విధంగా చేయాలని కోరుతున్నారు.

# కార్యకర్తను పరామర్శించిన మండల అధ్యక్షుడు కుడుముల

మంగపేట,నవంబర్20 (తెలంగాణ పత్రిక) మంగపేట మండలం రమణక్కపేట గ్రామనీకి చెందన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మంచాల నరేందర్ గారు తన వ్యక్తిగత పనుల మీద బైక్ పైన మంగపేట వెళ్తున్న క్రమంలో అటుగా వచ్చిన ఒక ద్విచక్ర వాహనం బలంగా మంచాల నాగేంద్రబాబు బైక్ ని ఢీ కొట్టడంతో గాయాలు కాగా హాస్పటల్ లో చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాగేంద్రబాబు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ , మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, తదితరులు పాలుగోన్నారు



# వైకుంఠధామానికి 20 లక్షలు, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ను సత్కరించిన కురుమ సంఘం

## - కురుమ సోదరుల అభివృద్ధికి ఎల్లప్పుడు నా వంతు సహకారాన్ని అందిస్తా,కార్పొరేటర్ బన్నాల,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 20 (నిజం చెబుతాం)ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ కార్యాలయంలో కలిసి కురుమ వైకుంఠధామంలో శిథిలావస్థకు చేరిన బాత్రూంలను నూతన బాత్రూంలు నిర్మించుటకు 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ వారి కార్య బృందం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ను గొంగడి ,రుమాలు ,శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ కురుమల అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తానని, తెలుపుతూ కురుమ వైకుంఠధామం అభివృద్ధి కోసం ఇంకా నిధులు వెచ్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు చిందం వెంకటేష్ కు వారి కార్య బృందానికి అభినందనలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి తోడ్పడాలని డివిజన్లోని బీరప్ప ఆలయంలో నిర్మించబోయే భవనానికి తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని తెలుపుతూ కురుమల



అభివృద్ధికి తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటదని తెలియజేశారు ఈ కార్యక్రమములో వెలుగు గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు కురుమ, రాష్ట్ర కార్యదర్శి గొరిగె మల్లేష్ కురుమ,ఉప్పల్ కురుమ సంఘంఅధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ. కార్యనిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ.ఉపాధ్యక్షులు కొండ్ర హనుమంతు కురుమ, కోశాధికారి శాగ పెంటయ్య కురుమ పెద్ద మల్లేష్ కురుమ గొరిగె ఐలయ్య కురుమ గొరిగె ఐలేష్ కురుమ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీబీ నరసింహ, ముద్దం శ్రీనివాస్ యాదవ్, గూడూరు రమేష్ గౌడ్, వంజరి నర్సింగ్ రావు, శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు,

# రాబోయే 4 సంవత్సరాలలో లక్ష కోట్లతో పేదలకు 20 లక్షల ఇండ్లు నిర్మిస్తాం

## - రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 20:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మనందరి కష్టం ఫలితంగా ఇందిరమ్మ రాజ్యం మన రాష్ట్రంలో ఏర్పడింది,ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలతో పాటు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.గతంలో అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తే, ఈనాడు గుళ్ళు, బళ్ళు, వ్యవసాయం, మహిళలు, నిరుద్యోగ యువకులు, విద్యార్థులకు మేలు చేస్తున్నాం ఎన్నికలలో చెప్పకపోయినా పేదవాడు కష్టం తెలిసిన ప్రభుత్వం 40 శాతం మేర డైట్ చార్జీలు పెంచాం రాబోయే 4 సంవత్సరాలలో లక్ష కోట్లతో పేదలకు 20 లక్షల ఇండ్లు నిర్మిస్తాం. అర్హులైన పేదలందరికీ ,రాజకీయాలు, కులాలకతీతంగా ఇందిరమ్మ



ఇండ్లు మంజూరు మిడ్ మానేరు నిర్వాసితులకు 236 కోట్లతో 4696 ఇండ్ల మంజూరు ,ధరణి రికార్డుల నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్.ఐ.సి కు అప్పగించాం త్వరలో దేశానికే ఆదర్శంగా నూతన రెవెన్యూ చట్టం తీసుకువస్తాం

# కొడకండ్లకి వెళ్లే వాహనా దారులకు సూచనలు చేసిన సీఐ మహేందర్ రెడ్డి

పాలకుర్తి,నవంబర్20 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం ముత్తారం వల్మిడి గ్రామాల మధ్యన కల్వర్టు ప్రమాదవ స్థాయిలో ఉండడంతో వాహనాదారులు పాలకుర్తి నుండి మల్లంపల్లి వయా ముత్తారం మీదుగా కొడకండ్ల వెళ్లవలసిందిగా సూచనలు చేసిన సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ ఐ పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో ప్రజలు వాహనదారులు పాల్గొన్నారు.



# సీఎం రాకతో బీఆర్ఎస్ నేతల అరెస్టు...

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 20: వేములవాడ బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి, ఆర్బన్ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి,



మాజీ సర్పంచులు అనుపురం, కోదుమంజ, చంద్రగిరి, వెంకటరమణారావు, రంగు రాములు, రాసూరి రాజేష్, బీజేపీ నాయకులు చంద్రగిరి ప్రశాంత్, జక్కుల మధులను అరెస్టు చేసి బోయినపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# కాంగ్రెస్ ముద్దు..! రేవంత్ రెడ్డి వద్దు..!

## ప్రతి మహిళకు 2500 ఇవ్వాలి...



**- పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న నిర్ణయాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇచ్చిందని కానీ అవి అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. మహిళలు ఏకమై తిరగబడితే ప్రభుత్వాలు గాల్లో కొట్టుకుపోతాయని అన్నారు. ప్రజలు తిరగబడక ముందే వాగ్దానాలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దగ్గర ప్రభుత్వ అధికారులు గాలికొదిలేసారని ఏ ఒక్కరూ ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. జిల్లా అధికారులకు నుండి మండల స్థాయి అధికారుల వరకు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. ఎక్కడ ప్రభుత్వ అధికారులు బాధ్యతగా వ్యవహరించడం లేదని దీనివలన ప్రజా పాలన స్తంభించిపోతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక వనరును మద్యమే మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుందని ఎక్కడ చూసినా గల్లి గల్లికి బెల్ట్ షాపులు వెలిశాయని మద్యం ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మద్యం విచ్చలవిడి తన వలన నేరాలు పెరిగిపోతున్నాయని మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు కారణం మద్యమేనని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మహిళల సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళా బిల్డింగులు కట్టడగానే సరిపోదని మహిళా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వము నేటికి రేషన్ కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా లేదని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నెత్యవసర వస్తువులు సరఫరా చేయాలనే డిమాండ్ చేశారు. మహిళల పౌష్టిక ఆహారం అందాలంటే ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం కావాలన్నారు. పెరుగుతున్న ధరల వలన తినలేని కొనలేని స్థితి ఏర్పడిందని ప్రతి వస్తువుల ధరలు నియంత్రణ లేదని ప్రభుత్వం ఉందా లేదా అనే విధంగా ప్రజలు భావిస్తున్నారని తీవ్రమైన వ్యతిరేకత రాకముందే సక్రమంగా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ చనబోయిన నాగమణి, భూతం అరుణకుమారి, తుమ్మల పద్మ, కారంపూడి ధనలక్ష్మి, మహమ్మద్ సుల్తానా, దామెర లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు అరుణ, ఉమా రాణి, కౌసల్య ,జంజిరాల ఉమా, భక్త పద్మ, పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయం భిన్నంగా సాగుతోంది. ఆయన వ్యవహారం చూస్తే కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడం లేదన్నట్లు కనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని మాత్రమే టార్గెట్ చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన కుటుంబసభ్యులపై కేటీఆర్ ఆరోపణలు గుప్పిస్తూ ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో నిత్యం మాట్లాడుతున్నారని సామాన్యులు కూడా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహాల వల్లనే బిఆర్ఎస్ రాష్ట్రంలో అధికారం కోల్పోయినట్లు కేటీఆర్ భావించి, రేవంత్ రెడ్డిని పక్కకు తప్పిస్తే కాంగ్రెస్ పని అయిపోతుందని ఆయన అనుకుంటున్నారేమోనని ప్రజల్లో చర్చ నడుస్తోంది. రేవంత్ సీఎంగా లేకపోతే చాలు కాంగ్రెస్ పార్టీతో దోస్తీకి అయినా సిద్ధమని అనుకుంటున్నారో ఏమో కానీ, ఆయన రాజకీయం, మాట్లాడే మాటలను చూసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. పదే పదే కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీకి ట్యాగ్ చేసి ట్వీట్లు వేయడం దగ్గర నుంచి పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డి ఇమేజ్ ను హైకమాండ్ వద్ద తక్కువ చేసేందుకు పాడరాని పాట్లు, చేయాల్సిన పనులన్నీ చేస్తున్నారు.

### కాంగ్రెస్ ముద్దు.. కానీ.. రేవంత్ రెడ్డి వద్దు.. అన్నట్లుగా బిఆర్ఎస్ ప్రకటనలు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్‌లో గాడ్సే వారసుడు అంటూ కేటీఆర్ తరచూ చెబుతున్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్ కేటీఆర్‌కు పవిత్రంగానే కనిపిస్తోందని ఆయన మాటల్లో స్పష్టం అవుతుంది. కానీ అందులో కేటీఆర్ కు రేవంత్ రెడ్డి మాత్రమే గాడ్సేలా కనిపిస్తున్నారు. రేవంత్ రెడ్డిని తప్పించాలన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. ప్రతి చిన్న విషయానికి రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ నష్టపోతుందని రాహుల్ కు ట్యాగ్ చేసి చెబుతున్నారు. రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ కు లాభమో, నష్టమో, రాహుల్‌కు తెలియదా..!కేటీఆర్ చెప్పాలా..! అని ప్రజలు చర్చించకుంటున్నారు.

### సీఎం కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ కేటీఆర్ తాజా రాజకీయం

రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షులు పదవి ఇవ్వకుండా బిఆర్ఎస్ ముఖ్యనేతలు చేసిన ప్రయత్నాల గురించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి స్పష్టత ఎప్పటినుండో ఉంది. అయితే ఆ ప్రయత్నాలు ఏవీ సఫలం కాలేదు. ఆ ప్రయత్నాలన్నీ అన్నీ రేవంత్ రెడ్డికి అనుకూలంగా మారాయి. ప్రస్తుతం కేటీఆర్ సీఎం కుటుంబాన్నే టార్గెట్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కుటుంబం ఏదో చేస్తుందని సోదరుడు, అల్లుడు, ఇంకెవరో అంటూ ప్రకటనలు చేస్తూ పోతున్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేకు అల్లుడు, లిక్కర్ స్కాంలో కూడా కవితతో పాటుపేరు వినిపించిన సృజన్ రెడ్డి అనే వ్యక్తిని రేవంత్ రెడ్డికి తాజాగా అటాచ్ చేసేశారు. కొడంగల్ లో రేవంత్ రెడ్డి పక్షాణ వ్యవహారాలు చూసే తిరుపతిరెడ్డిని రాజ్యాంగేతర శక్తి అని విమర్శిస్తున్నారు. ఇప్పుడు మరింత ముందుకు వెళ్లి ఆయన కుటుంబం మొత్తాన్ని విమర్శిస్తున్నారు. బిఆర్ఎస్ పదేళ్లు కుటుంబపాలన చేసి కుటుంబం మొత్తం ఏంచేసిందో తెలియదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### రేవంత్ రెడ్డిపై చేస్తున్న దాడిని కాంగ్రెస్ తిప్పికొట్టగలదా..!?

బిఆర్ఎస్ వ్యూహం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. తాము ప్రత్యేకంగా కాంగ్రెస్ ను కాదని రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తే చాలని కాంగ్రెస్ పార్టీ బలహీనం అయిపోతుందని అనుకుంటుంది. మిగతా సీనియర్లతో తాము ఓ ఆట ఆడుకోవచ్చు కానీ, రేవంత్ రెడ్డి మాత్రమే బిఆర్ఎస్ కు కొరకరాని కొయ్యలా మారారని కేటీఆర్ అనుకుంటున్నారు.




అందుకే రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. సీఎం కుటుంబాన్ని బద్నామ్ చేసే ప్రయత్నం తీవ్రంగా చేస్తున్నారు. ఇందులో గనక బిఆర్ఎస్ సక్సెస్ అయితే మాత్రం కాంగ్రెస్ కు గడ్డు కాలమేనని అనుకోవచ్చు. కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. బిఆర్ఎస్, కేటీఆర్ సీఎంపై చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు ఫలిస్తాయోలేదో కాలమే చెప్పాలి.

# ప్రజలను మభ్యపెట్టడానికే కాంగ్రెస్ జేఏసీ సంకల్ప దీక్ష

**- చేర్యాలో దీక్ష చేయడం కాదు.. గాంధీభవన్లో, సచివాలయంలో చేస్తే ప్రజలు మిమ్ములను విశ్వసిస్తారు.**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్ మావో**

చేర్యాల నవంబర్ 20 (తెలంగాణ పత్రిక ): చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ ప్రకటించాలని చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు అనేక సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేయడం సరికాదని, ప్రతిపక్ష పార్టీలతో ఏర్పాటు కావాల్సిన జేఏసీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసుకోన్న అధికార కాంగ్రెస్ పార్టీ చేర్యాల ప్రాంత ప్రజలను మభ్యపెడుతున్న పరిస్థితి ఉందని ఈ జేఏసీ నవంబర్ 30న సంకల్ప దీక్షకు పిలుపునివ్వడం అర్ధరహితంగా ఉందని, ఈ దీక్ష చేర్యాల ప్రజలను మభ్యపెట్టడానికే కాంగ్రెస్ జేఏసీ సంకల్ప దీక్ష చేపట్టుతుందని వీరికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే ఈ సంకల్ప దీక్షను గాంధీభవన్లోనూ, సచివాలయం లోనూ నిర్వహిస్తే ఫలితం ఉంటుంది తప్ప చేర్యాల లో ఈ సంకల్ప దీక్ష చేయడం ప్రజలను మరోసారి మోసం చేయడమేనని దీన్ని మార్చుకుంటే మంచిదని కాంగ్రెస్ జేఏసీ చేపట్టే ఈ కపట దీక్షను చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, మేధావులు వ్యతిరేకించాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. బుధవారం రోజున చేర్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శిల తో అత్తిని శారద అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇందులో కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ జేఏసీగా ఏర్పడి రెవెన్యూ డివిజన్ అంశం గురించి ఉద్యమించడమే చేర్యాల ప్రాంత ప్రజలను మరోసారి మభ్యపెట్టడానికేనని ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు అధికారం వస్తే వెంటనే రెవెన్యూ డివిజన్ గా చేర్యాలను ప్రకటిస్తామని హామీ ఇచ్చాడని, గత ప్రభుత్వం హయాంలో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యక్షంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ పోరాట కార్యక్రమానికి వచ్చి సంఘీభావం తెలపడం జరిగిందని ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అధికార పార్టీలో మంత్రిగా కొనసాగుతున్నారని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి ఏర్పాటు చేసే దాంట్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి జాప్యం ఎందుకని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ జేఏసీ గా ఏర్పడి ఉద్యమాలు చేయడం అర్థరహితమని చేర్యాల ప్రాంత ప్రజలను మభ్యపెట్టడానికి, మరొకసారి మోసగించడానికే జేఏసీ పేరుతో సంకల్ప దీక్షల పేరుతో ప్రజలలో నక్క వినయాలు ప్రదర్శించడం, కపట నాటకాలు ఆడడం సరికాదని నవంబర్ 30న చేర్యాలలో చేపట్టే సంకల్ప దీక్షను చేర్యాలలో కాకుండా హైదరాబాదు గాంధీభవంలోనూ లేదా సచివాలయం ముందట గాని చేస్తే ఈ చేర్యాల ప్రాంత కాంగ్రెస్ జేఏసీ నాయకులకు రెవెన్యూ డివిజన్ సాధించాలని సంకల్పం ఉన్నదని విశ్వసించే పరిస్థితి ఉంటదని ఈ



సంకల్ప దీక్షను చేర్యాలలో చేయడం ముమ్మాటికి చేర్యాల ప్రాంత ప్రజలను అధికారంలో ఉండి రెవెన్యూ డివిజన్ ఇవ్వలేక చేస్తున్న చిత్తశుద్ధి లేని కపట నాటకాలని ఈ ప్రాంత ప్రజలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, మేధావులు దీన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి ,చొప్పరి రవి కుమార్, నాలుగు మండలాల పార్టీ కార్యదర్శులు బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, ఎండి షఫీ, పోతిరెడ్డి రాజు, టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త అనారోగ్యంతో మృతి

వాజేడు తెలంగాణ పత్రిక నవంబరు 20 వాజేడు మండల కేంద్రంలో ధర్మవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గార వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల పెనుమల్ల రామకృష్ణ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు. వెంకటేశ్వరరావు కుటుంబాన్నిపరామర్శించి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి బిఆర్ ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆ కుటుంబానికి తెలియజేయడం జరిగింది. అంత్య క్రియలు నిమిత్తం బిఆర్ఎస్ వాజేడు మండల పార్టీ తరఫున 5000 రూపాయలు నగదు కుటుంబ సభ్యులకు మండల పార్టీ అధ్యక్షులు పెనుమళ్ళ రామకృష్ణారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వాజేడు మండలం నాయకులు అంత్య క్రియ లకు పాల్గొనడం జరిగింది



# డీఎస్పి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు మెమోరాండం

ధర్మసాగర్ నవంబర్ 20 ( తెలంగాణ పత్రిక): పేద మధ్యతరగతి వర్గాల ప్రజలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు సమకూర్చాలనీ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గంగారపు ఎల్ల స్వామి అన్నారు. భుధవారం ధర్మసాగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జి సదానందం కు పేద ప్రజల సమస్యల పట్ల మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ల స్వామి మాట్లాడుతూ విద్యార్థులందరికీ కేజీ టు పీజీ ఉచిత నాణ్యమైన విద్య అందించాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ఆధునిక హాస్పిటల్స్ నిర్మించాలని నిరుద్యోగులకు ఉపాధి కలిగించి ఆర్థిక స్వావలంబన అందించాలని అర్హులందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం భూమి ఇవ్వాలని అర్హులకు 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని మెమోరండం ద్వారా డిమాండ్ చేశారు. పై వసతులు కల్పించడం వలన ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీలలో ఆర్థిక స్వాలంబన కలిగి సామాజిక సాంస్కతిక ఆర్థిక రంగాలలో బలపడతారని అన్నారు. ఈ



కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొట్టే యోసేబు ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు మాదాసి కుమారస్వామి ఎం లింగయ్య కే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు పై హాట్ కామెంట్స్ చేసిన గిరిజన బిడ్డ

**- గుగులోత్ సురేష్ నాయక్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మంగిరిజన రైతులకు వేసిన సంకెళ్ళను కప్పిపుచ్చుకోవడానికే హరీష్ రావు రేపు ఖమ్మం పర్యటనగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మద్దతు ధర అడిగిన రైతులకు బేడీలు వేసి కేసులు పెట్టి జైలుకు పంపించింది మర్చిపోయారా తిరుమల పాలెం మండలం బచ్చోడుతండాకీ గ్రామానికి చెందిన బాణోత్ సైదులు, భూక్యా శ్రీనివాస్ లను గిరిజన రైతులనీ చూడకుండా కేసులు నమోదు చేసి జైలుకు పంపింది మీ ప్రభుత్వంలో కాదాగిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్.తిరుమలాయపాలెం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మిర్చి రైతులు మద్దతు ధర అడిగినందుకే రైతులకు బేడీలు వేసి సంకెళ్ళతో జైలుకు పంపించింది మర్చిపోయారా హరిష్ రావు. మీ ప్రభుత్వ హాయంలో గిరిజన రైతులు అనీ చూడకూండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అడిగినందుకే కేసులు నమోదు చేసి జైలుకు పంపారనీ. ఏ ఉద్దేశంతో ఖమ్మం జిల్లాలో పర్యటనలను పెట్టుకున్నావని అమాయకమైన గిరిజనులను రేచ్చగోట్టే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని గత మీ కుటుంబ పాలనలో గిరిజనులకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని, ఖమ్మం జిల్లా ప్రాంతం ప్రజలు చైతన్యవంతులని మీరు రెచ్చగొట్టి వాక్యాలను పట్టించుకోబోరని గత మూడు సార్లు జరిగిన సాధారణ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మీ పార్టీకి ఒక్క స్థానాల్లో కూడా డిపాజిట్లు దక్కలేదని రేపు హరీష్ రావు ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా గిరిజన సంక్షేమ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ పత్రిక ప్రకటన ద్వారా హరీష్ రావు పై హాట్ కామెంట్స్ చేశారు

# శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా ఆరుద్రోత్సవం



**- 108 లీటర్ల ఆవు పాలు తో ఏకాదశ రుద్రాభిషేకం**

పాలకుర్తి,నవంబర్20(తెలంగాణ పత్రిక):శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్రోత్సవం" కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛా రణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. బుధవారం ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్ల తో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ. వైభవంగా ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించారు. ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామ దాసు భజన మండలి ఆధ్వర్యం లో భజన బృందాలు నిర్వహించిన భజనలుఅలరించాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య అర్చకులు,డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మురికి కాలువలో పడి వ్యక్తి మృతి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20 నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మురికి కాలువలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాం నగర్ కాలనీకి చెందిన కామ్రే కపిల్ (38), లేబర్ గా పనులు చేస్తారు. మంగళవారం రాత్రి వర్ని చౌరస్తా లోని కల్లు బట్టి వద్ద మద్యం సేవించాడు. అనంతరం పక్కనే ఉన్న మురికి కాలువలో మూత్ర విసర్జన కోసం వెళ్ళి, ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20 క్షణికావేశంలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఐదవ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. నాగారంలోని ఒడ్డేరా కాలానికి చెందిన దండ్ల నగేష్(35) గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసైన పనులకి వెళ్ళడం లేదు. దీంతో మంగళవారం కుటుంబ సభ్యులు పనులకు వెళ్ళడం లేదని గొడవ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో క్షణికావేశంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

# ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రతిజ్ఞ..





**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రసన్న కుమారి.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-20 (తెలంగాణ పత్రిక): ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను (18 నుండి 24 నవంబర్ 2024) పురస్కరించకుని డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి, పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆయుష్మాన్ భారత్ మందిరములు అనగా సబ్ సెంటర్లలో ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కార్యక్రమం పై అవగాహనలో భాగంగా అనవసరంగా యాంటీబయాటిక్స్ ఉపయోగించమని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సంబంధిత మెడికల్ ఆఫీసర్లు మాట్లాడుతూ, అనవసరంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆంటీబయాటిక్స్ వాడవద్దని, అలా వాడిన యెడల శరీరంలో రెసిస్టెన్స్ వస్తుందని తిరిగి యాంటీబటిక్స్ వాడిన పనిచేయవని అన్నారు.దేవునిపల్లి జాతర యందు నిర్వహించుచున్న ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ప్రోగ్రాం ఆఫీసర్లు పరిశీలించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి కిరణ్ కుమార్ దేవునిపల్లి జాతరలో నిర్వహించుచున్న దేవునిపల్లి జాతరలో నిర్వహించుచున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేసి,ప్రజలకు ఆరోగ్య విషయంలో ఇబ్బంది కాకుండా తగిన సూచనలు చేశారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 20: డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, భవాండ్ల పాండు కోరారు. బుధవారం సాయంత్రం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ రెండో తేదీన మిర్యాలగూడలో మహా ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ప్రతి ఇంటి నుంచి ఒకరు తప్పనిసరిగా ఈ సభలకు హాజరై విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలపై కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, ఆయూబ్, నాయకులు కోడి కృష్ణ, పాదూరి గోవర్ధనా, చారి తదితరులు పాల్గొన్నారు.



# దోసలగూడెంలో మహిళా సమైక్య సంఘ భవనాన్ని ప్రారంభించిన నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ప్రారంభోత్సవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీలో మహిళ సమైక్య సంఘ భవనాన్ని నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ప్రారంభించారు అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు గతంలో ఇట్టి భవనానికి నిధులు మంజూరు చేయగా వారి నిధుల నుండి ఇట్టి భవనాన్ని నిర్మాణం చేయడం జరిగింది అనంతరం సంఘ మహిళా సభ్యులు ఇంకా కొంతవరకు పనులు బాకీ ఉన్న విషయాన్ని రవీందర్ రావు దృష్టికి తీసుకురావడం జరిగింది ఇంకా కావాల్సిన పనుల కోసం నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రారంభోత్సవం అనంతరం సభ్యులందరూ కాలనీవాసులకు భోజనాల వసతి కల్పించారు ఈ భోజన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు స్థానిక సీఏ శైలజ ప్రతి మా ఫౌండేషన్ సభ్యురాలు బాలలక్ష్మి సంఘ అధ్యక్షురాలు లక్ష్మి దేవవ్వ సువర్ణ మల్యాల సుద మాజీ వైస్ ఎంపీపీ దోసల లత మాజీవార్డు సభ్యురాలు ప్రతిభ మాజీ ఎంపిటిసి ఎగదండి స్వామి బిఆర్ఎస్ నాయకులు





మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు భోగనగారి రాజనర్సయ్య బండ రమేష్ దోసల శంకర్ వికాస్ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు

# కులగణనతో సామాజిక న్యాయం...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20 తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఇచ్చిన పిలుపుమేరకు నిజామాబాద్ నగరంలోని 14వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో ఎన్యుమేటర్ జయశ్రీ తో కలిసి కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్వే కార్యక్రమంలో బుధవారంపాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాలు ఈ దేశాన్ని ఏలే విధంగా మా రోజులు మాకు రావాలని ఎంతోకాలంగా ఉన్న చిరు స్వప్నాన్ని తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుల గణన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని ప్రజలు కూడా స్వచ్ఛందంగా తమ వివరాలను అందజేస్తుంటే, ప్రతిపక్ష నాయకులకు ఈసడింపుగా ఉందని, ఎద్దేవా చేశారు. రాజ్యాంగఫలాలు కులాల వారీగా ఎవరి వాటా వారికి దక్కే అవకాశం ఉందని ప్రజలు మరింతగా ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి సహకరించాలని పిలుపునిచ్చారు.



# టి.ఎం.ఆర్.పి.ఎస్ మండల కన్వీనర్ గా కొట్టే రవీందర్

ధర్మసాగర్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):టీ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాతూరి వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలుమారి బాలస్వామి ఆదేశాల మేరకు టి ఎం ఆర్ పి ఎస్ ధర్మసాగర్ మండల కన్వీనర్ గా కొట్టే రవీందర్ ను నియమిస్తున్నట్లు టి ఎం ఆర్ పి ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. నియామక పత్రాన్ని బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో రవీందర్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొట్టే ఇసాక్ సుధాకర్ శ్రీనివాస్ పుట్ట నరేష్ మాచర్ల పౌలు వెంకటయ్య కొమురయ్య పొలుమారి ప్రభావతి పుష్పమాల మాచర్ల ప్రమీల లక్ష్మి సుగుణ స్వరూప ఎల్లయ్య వరమ్మ భాస్కర్ సుజాత కొట్టే కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ లైన్ల క్రింద పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు

**-పవర్ గ్రిడ్ ఇంజనీర్ గౌతమ్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-20 (తెలంగాణ పత్రిక): 400కేవి విద్యుత్ లైన్ల క్రింద మంటలు పెడితే పెను ప్రమాదం సంభవిస్తుందని, హై టెన్షన్ విద్యుత్ లైన్ల క్రింద ఉన్న పంట పొలాలలో పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని పవర్ గ్రిడ్ చీఫ్ ఇంజనీర్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవి విద్యుత్ లైన్ ల క్రింద పంట అవశేషాలను తగలబెట్టవద్దని, పంట అవశేషాలు కాల్చే సమయంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, రామగిరి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, పాలకుర్తి, ముత్తారం, మంథని, కమాన్ పూర్, ఎలిగేడు మండలాల్లో చాలా గ్రామాలలో 400 కేవీ విద్యుత్ లైన్ల క్రింద పంట సాగు ఎక్కువగా ఉందని తెలిపారు. పంట అవశేషాలను విద్యుత్ లైన్ ల క్రింద తగలబెట్టడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు జంతువులు, మానవులకు హాని జరిగే అవకాశం ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి పంట అవశేషాలను విద్యుత్ లైన్ ల క్రింద తగలబెట్టడం మానుకోవాలని గౌతమ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దండు శేఖర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20 నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ భర్త దండు శేఖర్ పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దండు శేఖర్ను ఆయన బుధవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆందోళన చెంద వద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ బాలల దినోత్సవం...

తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం నవంబర్ 20:- కన్నాయిగూడెం మండలం ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... నవంబర్ 20 ,1989న, బాలల హక్కులపై కన్వెన్షన్ ను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిందని, ఇట్టి ప్రత్యేక రోజును అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడికను భారతదేశం డిసెంబర్ 11, 1992 నాడు అంగీకరించిందని అన్నారు.తదనగుణంగా పిల్లలు హక్కుల రక్షణకై భారతదేశం పిల్లల హక్కుల పరిరక్షణ కమిటీ చట్టం జనవరి 26 నాడు అమలకు తెచ్చిందని, బాలలందరూ వారి యొక్క హక్కులు సంపూర్ణంగా పెంపొందేలా కృషి చేస్తామని, అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ సందర్భంగా మనందరం ప్రతిజ్ఞ చేయాలని కోరారు.దీంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు, బాలల హక్కులు ప్రతిజ్ఞ చేశారు. అంతేకాకుండా పదవ తరగతి చదువుతున్నా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయులు మంకిడి రాజశేఖర్, కోటయ్య,తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మాలల సింహగర్జన కరపత్రాల ఆవిష్కరణ



**- మాలల సింహగర్జనను విజయవంతం చేయండి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ అతిథి గృహంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తేదీన జరిగే మాల సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య మాల ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు అలుక కిషన్ కో-చైర్మన్లు బురుగుల వెంకటేశం, ఎడ్ల నాగరాజు, అమృత్, కామారెడ్డి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సుతారి సుధాకర్, ఎడ్ల రాజులు మాట్లాడుతూ మాలలు మాల ఉపకులాలు కామారెడ్డి జిల్లా ప్రాంతం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లాలోని మారుమూల గ్రామాల నుండి మరియు పట్టణ ప్రాంతాల నుండి మాలలు మాల ఉపకులాలు ప్రతి ఇంటి నుండి ఒక్కొక్కరి చొప్పున ప్రతి గ్రామస్థాయి నుండి సుమారు 50 మందికి పైగా మాలల సింహగర్జనకు సింహాల వలె వచ్చి సభను విజయవంతం చేయగలరని కోరుతున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు గోనుగొప్పుల లింగం, కామారెడ్డి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మీసాల సత్యం, మీసాల భూపతి, బొల్లిగద్ద కృష్ణ, చెవుల రవి, పిట్ల నవీన్, మ్యాధరీ నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు




**గంగాధర టౌన్, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా గంగాధర మండలంలోని బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులను, నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన గత సర్పంచులు ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలందించి అప్పులు తీసుకొచ్చి ప్రభుత్వ%శీ% చేపట్టిన పనులను పూర్తి చేశారని, ఇప్పుడు ఆ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లో ఉండడంతో మాజీ సర్పంచుల పరిస్థితి అగమ్యనీయ గోచరంగా మారిందని, ముందుగా సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. సర్పంచులది ప్రజాస్వామ్యబద్ధమైన, అది ఏ పార్టీకి సంబంధం లేకుండా ఉండే పదవని, మాజీ సర్పంచులకు, పార్టీలకు పొత్తు పెట్టవద్దని ఏ ప్రభుత్వం వచ్చినా అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వాలు సర్పంచులకు సహకరించాలని కోరారు.సర్పంచులకు పార్టీలకు అంటకట్టుతే ఇకనుండి మేము కూడా కాంగ్రెస్ పార్టీ 420 హామీలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని చెప్పి హామీలపై మేము కూడా విస్తృతంగా ప్రచారం చేస్తామని ప్రజలను చైతన్య పరుస్తామని హామీలు నెరవేర్చాలని ప్రతి గ్రామాలలో ఇంటింటా మీ మోసాన్ని చెప్పుకుంటూ ప్రజలను ఏకం చేస్తామని అన్నారు. గ్రామాలలో, మండలాలు, నియోజకవర్గ స్థాయిలో ప్రతి కార్యక్రమంలో ఎమ్మెల్యేనీ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, రైతు భరోసా, వడ్లకి బోనస్సు, ఇంటింటికి మహాలక్ష్మి, పథకమని ఎన్నో హామీలు ఇచ్చారని ఆ హామీల మోసాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు.గడచిన పది సంవత్సరాల కాలంలో ఎక్కడ కూడా ప్రైవేట్ దళారులు ఏ ఒక్క వరి ధాన్యం కేంద్రంలో ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు కానీ ఈ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులు దళారులతో ఒప్పందం చేసుకొని ప్రభుత్వ%శీ% కొనుగోలు కేంద్రంలోనే నేరుగా దళారులు వచ్చి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు ఆని అన్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితిని ఏర్పరిచిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతులు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఒక రైతులే కాదు మహిళాలకు రూ. 2500 ఒక్కరికి కూడా ఇవ్వలేదు స్కూటీ లు ఏవి? రైతు రుణమాఫీ ఏది? ఇందిరమ్మ ఇల్లు? రూ. 4పెన్షన్స్? రైతు బీమా ఎక్కడని ప్రశ్నించారు. అన్ని ఎగ పెట్టిన రేవంత్ రెడ్డీ దొంగ హామీలు తప్ప ఇప్పటి వరకు ఏమి చేయలేదు అని తిట్లు తప్ప అభివృద్ధి పై ద్యాస లేదు అని తెలిపారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మడ్లపల్లి గంగాధర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ రావు, మాజీ సర్పంచులు, మహిపాల్ రావు మేఘరాజు లక్ష్మీరాజం, అలవాల తిరుపతి, ఆదిమల్లు సురేందర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సుంకె అనిల్ తదితరులు ఉన్నారు.

## బాలానగర్ మండలంలోని మొదంపల్లి శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 21** మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండలంసంఘటనకు పాల్పడిన వారి పై విచారణ జరిపించి నిందితులను రిమాండ్కు తరలించారు.ఇలాంటి సంఘటనలు మరో గ్రామంలో జరగకుండా పకట్బంది చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.ఏ గ్రామం లో నైనా ఇక పై ఇలాంటి సంఘటనలకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామాలలోనీ దేవాలయాలపై ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని అన్నారు. ఈ సంఘటనకు కారకులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం మీ గ్రామంలోని దేవాలయానికి 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తానని అన్నారు.

## 21 రకాల వికలాంగుల వివరాలు

# కుటుంబ సర్వేలో నమోదు చేయాలి

### - సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య



**కుకునూరుపల్లి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 21 రకాల వైకల్యాల వివరాలను నమోదు చేయాలని ప్రభుత్వ పథకాలలో ఐదు శాతం వికలాంగుల కేటాయించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా నాయకులు సాయిలు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ ఆరువేలకు అమలు చేయాలని కోరారు. కుటుంబ యజమాని కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి సర్వేలోని పార్ట్ 1 ఫారంలోని 13వ నెంబర్ కాలంలో మీరు దివ్యాంగులా అని అడిగారని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని తెలిపారు. సర్వే పత్రంలోనే కాలం 13లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనల పేరుతో ప్రత్యక్షంగా హ్యాండ్ బుక్ ఇచ్చారని, అందులో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రము సమగ్రంగా లేవని అన్నారు. వికలాంగులకు కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వికలాంగులకు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం వికలాంగుల గురించి ఏనాడు పట్టించుకోలేదని ఈ ప్రభుత్వం మార్పు చేస్తామని అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం బాటలోనే నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే పత్రంలో వికలాంగుల వివరాలు వైకల్య రకాలు లేకుండా ప్రింట్ చేయడం అంటే వికలాంగుల పట్ల వివక్ష చూపడమేనని అన్నారు. 21 రకాల వైకల్యాల కోడును వెంటనే చేర్చి సర్వే కొనసాగించాలని కోరారు. వికలాంగులకు ఎలాంటి నిబంధన లేకుండా నడవలేని వారందరికీ ట్రై సైకిల్ చార్జింగ్ వాహనాలు, చెవిటి వారికి వినికిడి పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న కలెక్టరేట్ ఎదుట జరిగే దర్నాకు అందరు పాల్గొనాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరే శ్రీనివాస్, కానుగంటి రాజు, బుల్లిపల్లె బాలలక్ష్మి, రాములు, మేకల కనకయ్య వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

### పశుగణాభివృద్ధి సంస్థ... పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 20( తెలంగాణ పత్రిక)**బుధవారం కేసముద్రం మండలం అర్పనపెల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ మరియు ఇనుగుర్తి పశువైద్య అధికారి డాక్టర్ రవీందర్ . వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఈ శిబిరంలో 136పశువులు రాగా 69ఎదుకు రాని పశువులు 53దూడలకు నట్టల నివారణ మందులు 8 గెదలకు కృత్రిమ గర్భధారణ 4గేదలకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారని అన్నారు.ఇట్టి శిబిరంలో ,గోపాలమిత్ర ఏరియా సూపర్వైజర్ కె రఘువీర్ , గోపాలమిత్రులు ఎస్ సుధాకర్ , మరియు ఎస్.కె సుభాని , గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలకు చైతన్యం

# తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20:** తెలంగాణ పత్రిక హవేలీ ఘనపూర్ మండలం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై కళా యాత్ర జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశానుసారం. సమాచార శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో సంబంధిత శాఖల సమన్వయంతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు వివిధ పాటల రూపంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన యేడాది పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల సందర్భంగా కళాకారులు కళా ప్రదర్శన రూపంలో ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల అమలు తీరును కళాకారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేశారు. జిల్లాలో మండలాల వారీగా కళాయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్ధులు, సంబంధిత సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకై బి ఎన్ ఆర్ కె ఎస్ సమ్మె




**ధర్మసాగర్ నవంబర్ 20(తెలంగాణ పత్రిక):**తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి ఆదేశాల మేరకు కరుణాపురం అధ్యక్షులు జిల్లెల్ల జాన్ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధనకై తెలంగాణ కార్మికులందరు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బీహార్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఒరిస్సా వారిని తరిమికొట్టాలనీ మన తెలంగాణ కార్మికులకు పని కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లాల అధ్యక్షులు జిల్లా నాయకులు మండలాల నాయకులు గ్రామ కమిటీల నాయకులు కార్మిక సోదరూలందరు కలసి బుధవారం కరుణాపురం బస్టాండ్ వద్ద సమ్మె నిర్వహించడం జరిగింది.10 రంగాల కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని పొరుగు రాష్ట్ర వలస కార్మికులను తరిమికొట్టాలని వెల్ఫేర్ ప్రవేటు పరం చెయ్యద్దని ప్రమాద ప్రమాదంలో మరణించిన వారికి 10లక్షలు ప్రమాద బీమా ఇవ్వాలనీ భవన నిర్మాణ కార్మికుడిని వెల్ఫేర్ బోర్డు కు చైర్మన్ గా నియమించాలనీ సంక్షేమ పథకాలు ప్రతీ కార్మికునికి అందించాలని ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలనీ కార్మికునికి జీవితకాలం లేబర్ కార్డు కొనసాగించాలనీ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యక్షులు బస్కే దశరతం ప్రధాన కార్యదర్శులు తొట్ల పరుసరాములు,రసమల్ల కొమురయ్య రాష్ట్ర నాయకులు బైరపాక సుధాకర్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి భిక్షపతి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగల్ల కృష్ణ స్థానిక నాయకులు చిట్యాల స్వామి, మైదం ఉపేందర్,మిద్దపాక కొమురయ్య, దార రాజు తదతరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల పరిధిలో100% అప్రూవల్

### టిడిసిపి లేఅవుట్ చిలుముల లక్ష్మి దేవి విల్లాస్ వెంచర్ ప్రారంభోత్సవం



**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 20.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామం దగ్గర బీటీ రోడ్డు ప్రక్కన వలిగొండ మండలానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో. నూతనంగా చిలుమూల లక్ష్మీదేవి విల్లాస్ ప్రారంభోత్సవం నిర్వహించినారు .ఓనరు చిలుముల రాంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ మా యొక్క వెంచర్లో 100% వాస్తు కలిగి ఉన్నదని. ఇందులో పార్కు అవకాశం ఉన్నది. డిటిసిపి పర్మిషన్తో కలిగి ఉన్న ప్లాట్లు సిసి రోడ్డు 33 ఫీట్ల వైట్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ .అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు మెయిన్ ఎంట్రెన్స్ ఆర్చ్ గేటు ఇంకా వెంచర్కు ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ఫార్మర్. ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా రేట్లు నిర్ణయించినామని. ఒకసారి కస్టమర్లు వచ్చి చూసి అన్ని విధాలుగా తెలుసుకొని అన్ని సౌకర్యాలు ఉన్నట్లయితే ప్లాటు బుక్ చేసుకోవాలని భవిష్యత్తులో మంచి అవకాశం మా వెంచర్ లో ఉన్నదని మాట్లాడినారు.

# ప్రజా పాలన కళా యాత్రను విజయవంతం చేయాలి: కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20**తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 07 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది.

సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శనల కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థ, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి,

రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు.ప్రతి రోజు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డులు, మండలాల పరిధిలోని మూడు గ్రామాల్లో 12 మంది సభ్యులతో కూడిన కళాబృందం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెక్రెటరీలను కలిసిన కలెక్టర్





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):** రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిష్టినా జడ్ చోంగ్తూ మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ మరియు ప్యాక్టరిస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ ను బుధవారం హరిత మినర్వా హెూటల్ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి వేరు వేరుగా మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వేములవాడ పర్యటన వెల్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జిల్లాలోని మినర్వా హెూటల్ తేనేటి విందు స్వీకరించి కాసేపు విశ్రాంతి కొరకు వచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో ఆయా శాఖల గుర్చి కాసేపు చర్చించారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# భవిష్యత్తును తీర్చిదిద్దేది గ్రంథాలయాలే....

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20: యువతకు భవిష్యత్తు తీర్చిదిద్దేది గ్రంథాలయాలు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి 57వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువతకు భవిష్యత్తు కల్పించేది గ్రంథాలయాలు అని, గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో గ్రంథాలయాల్లో యువతకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ సమకూర్తున్నమని తెలిపారు. యువత ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఉద్యోగ అవకాశాలను సంపాదించాలని తెలిపారు. అదనంగా అవసరమైన భవన నిర్మాణానికి, ఇతర నిధుల కోసం ముఖ్యమంత్రి తో మాట్లాడి జిల్లాలోని గ్రంథాలయాలకు స్వంత భవనాలు, వైఫై, పుస్తకాలు, సౌకర్యాలకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పలు పోటీ పరీక్షలు నిర్వహించి 51,000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ, పోలీసు, మెడికల్ తదితర శాఖల్లో నియామకాలు చేపట్టామని తెలిపారు. 120 కోట్లతో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ లో భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు సాధించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, గత వారం రోజుల నుండి గ్రంథాలయ



వారోత్సవాల నిర్వహించుకోవడం జరుగుతున్నదని, రంగోలి, వ్యాస రచన, మెహందీ, చిత్ర లేఖనం వంటి పోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. గ్రంథాలయాల్లో రానున్న కాలంలో సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల నుండి జరుగుతున్న వారోత్సవాలలో 25 స్కూల్ పిల్లలు పాల్గొన్నారని తెలిపారు. వారికి వివిధ పోటీలను నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు ఉద్యోగ నియామకాల్లో 200 మందికి ఉద్యోగాలు రావడం జరిగిందని, వారందరూ ఈ గ్రంథాలయాల్లో చదువుకున్నవారు అని తెలిపారు. దాతల సహకారంతో పుస్తకాలు కొనుగోలు చేశామని, వై



ఫై సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. దోమకొండ, బీబీపేట్, మాచారెడ్డి వంటి గ్రంథాలయాలు అద్దె భవనాల్లో నడిపిస్తున్నామని వాటికి స్వంత భవనాలను ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. తొలుత పాఠశాల విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం 200 మంది ఉద్యోగాలు పొందిన వారిని శాలువా, మెమెంటో లతో సత్కరించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి ఎస్పీ నాగేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయాల రీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం శాంతి దేవాలయం



**- నాగుల సత్యనారాయణ గౌడ్ చైర్మన్**

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 20:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని గ్రంథాలయంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పాల్గొని, మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారానే నైతిక విలువలతో కూడిన బావి భారత పౌరులు తయారవుతారని ప్రపంచంలోని గొప్ప గొప్ప మేధావులు అందరూ గ్రంథాలయాలను నిరంతరం ఉపయోగించుకోవడం ద్వారానే వారు ప్రపంచ ప్రసిద్ధిగాంచారని, ప్రపంచంలో ఎక్కడైనా సరే జ్ఞానమే అధికారమని, గ్రంథాలయాలను ఉపయోగించుకొని పోటీ పరీక్షలు అనే మెట్లను ఎక్కి విజయ తీరాలను చేరుకోవాలని,అది గ్రంథాలయాలతోనే సాధ్యమని అందుకే గ్రంథాలయం శాంతి దేవాలయం లాంటిదని పాఠకులకు, విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు బి శంకరయ్య, కే మల్లయ్య, కే శ్రీనివాస్, సాయిబాబా, గులాం, రామకృష్ణ, ఉపాధ్యాయులు రమేష్, రాధా కిషన్, పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం





సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 20:%అ% సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంబించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి ,డీజీపీ జితేందర్.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ ,ఇతర అధికారులు..ఎస్పీ కార్యాలయం ప్రారంభం అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను తన చైర్ లో కూర్చోబెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిజిపి జితేందర్..

# రైతులను నిండా ముంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ అంటే నమ్మకం..

**- రేవంత్ రెడ్డి అంటే అమ్మకం...**
**- హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలా ????**
**- మూసి నది ప్రక్షాళనకు బదులు రైతులకు రుణ మాఫీ చేయాలి...**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20రైతులను నిండా ముంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం బీ అర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..మూసి నది ప్రక్షాళనకు బదులు రైతులకు రుణ మాఫీ చేయాలని,ఎన్నికల సమయంలో పి సి సి అధ్యక్షుడిగా ఉన్నపుడు వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి, అదే వరంగల్ లో ముఖ్యమంత్రిగా విజయోత్సవ సభలు ఎలా నిర్వహిస్తారని ఎద్దేవా చేశారు. రైతులు 9 హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేసిన పాపాన పోలేదని గుర్తు చేశారు. ఆనాడు రైతుల పక్షాన నిలిచింది బీఆర్ఎస్ పార్టీ అయితే ఈనాడు రైతులను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేవుళ్ళ మీద ఒట్లు వేసి, దేవుళ్ళకి శటగోపం పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి అని అన్నారు.మాట మాట్లాడితే అబద్దాలు తప్ప అభివృద్ధి చేతకాని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఫ్రస్టేషన్ లో ముఖ్యమంత్రి ఏదేదో మాట్లాడుతున్నారని, మహారాష్ట్రలో సైతం అబద్ధపు ప్రచారాలు చేసి అబద్ధపు హామీలు ఇచ్చారన్నారు. ఫాదర్ ఆఫ్ ద లయ్యర్, తెలంగాణ ప్రజలకు దయ్యర్ రేవంత్ రెడ్డి అన్నారు. పొద్దున లేచింది మొదలు పడుకునే వరకు కేసీఆర్ పేరు తప్ప మరొకటి మాట్లాడడం లేదని అన్నారు. తినే తిండి, పొందిన పదవి, నడిచే రోడ్డు, తాగుతున్న నీళ్లు, సెక్రెటరేట్ అన్ని కేసీఆర్ పెట్టిన బిక్షే అని అన్నారు. కెసిఆర్ తెలంగాణ లేకుంటే ఎక్కడ ముఖ్యమంత్రిగా పదవి అనుభవించే వాడివని అన్నారు. రేవంత్ రెడ్డి కెసిఆర్ ఆనవాళు తెలంగాణలో లేకుండా చేస్తానని మాట్లాడుతున్నాడని కెసిఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రమంతా అల్లకల్లోలం అవుతుందని అన్నారు. 20 సంవత్సరాలు పోరాటం చేసి చావు నోట్ల తల పెట్టీ తెలంగాణ తెచ్చిన ఘనత కెసిఆర్ దని, తెలంగాణకు కేసీఆర్ వట వృక్షమని, మీ గురువు చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్. రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలతోనే కాలేదని నీతో ఎలా అవుతుందని కలలు కంటున్నామన్నారు. తెలంగాన ఇవ్వకుంటే మెడలు వంచి సాధించుకున్నామని, కేసీఆర్, కేటీఆర్ లను ముట్టుకుంటే తెలంగాణ అగ్ని గుండం అవుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, పది రకాల పంటలకు మద్దతు ధర ఎటు పోయిందని ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ పురోగతి సాధించిందని, రేవంత్ రెడ్డి పాలనలో అధోగతి పాలవుతుందన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఇదే మాదిరి పాలన కొనసాగితే గ్రామాలకు వస్తే అడ్డుకుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజామాబాద్ ప్రథమ పౌరురాలు నీతూ కిరణ్ భర్త కు



రక్షణ లేదని, ఇక ప్రజల పరిస్థితి వేరే చెప్పనక్కర లేదన్నారు. పట్టపగలే బీఆర్ఎస్ నాయకుల మీద దాడులు చేస్తున్నారంటే కాంగ్రెస్ నాయకుల సపోర్టే కారణమన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిసిసి ప్రెసిడెంట్ ఉన్న జిల్లాలో ప్రజలకు రక్షణ లేదని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మాజీ కూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు శిల్పరాజు, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ ఇషా గ్రామోత్సవం త్రోబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు కొత్తపల్లి టీం ఎంపిక



గంభీరావుపేట తెలంగాణ తేజ నవంబర్ 20 శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మినీ స్టేడియంలో 16వ ఇషా గ్రామోత్సవం లో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రూరల్ ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో భాగంగా మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో 13 మండలాలకు సంబంధించిన ప్రాంతీయ మహిళా మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు ఈ పోటీలలో పాల్గొనే మహిళల వయస్సు 21 సంవత్సరాలుగా ఉండాలి ఈ పోటీలలో మహిళలు 13 నుండి 21 సంవత్సరాల మధ్యగల విద్యార్థినిలు పాల్గొన్నారు దీనిలో కొత్తపెల్లి గ్రామం టీం త్రోబాల్ లో అత్యున్నత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో పాల్గొనడానికి హర్హత సాధించినట్టు ఆ జట్టు కోచ్ జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి భాను తెలియజేశారు గెలుపొందిన క్రీడాకారులను కుటుంబ సభ్యులు మరియు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు తోపాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా వీరిని అభినందించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ఫలితాలు సాధించాలని రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 01 తేదీన డిపిఎస్ నాచారం హైదరాబాదు నందు జరగడం జరుగుతుంది అని జట్టు కోచ్ భాను మాట్లాడుతూ ఈ విజయం మహిళా క్రీడాకారుల కుటుంబ సభ్యులది మరియు కొత్తపల్లి పాఠశాల క్రీడాకారులది. రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచడానికి జట్టు కోచ్ గా నావంతు కృషి చేస్తానని క్రీడాకారులకు మంచి క్రీడా నైపుణ్యతను నేర్పించి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో విజయం సాధించేలా టీం అందరూ కృషి చేయాలని కోరారు

# గురిజాల బాలిక జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎన్నిక

**- గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక**

నర్సంపేట నవంబర్ 20( తెలంగాణ పత్రిక ప్రతినిధి) తండ్రి దేశం కోసం జవాన్ కావాలనుకున్నాడు....భారత సరిహద్దులో సేవలు అ%శీ%దించాలనుకున్నాడు... పేదరికంతో పాటు వృద్ధాప్యంలోనున్న తల్లిదండ్రుల సంరక్షణతో ఆశయం ఆగిపోయింది...ఐతేనేం కన్న కూతురుతో తన కల నెరవేర్చాలని అనుకున్నాడు...దేశం తరుపున తన కూతురు ఆడాలనుకున్నాడు...తన కుమార్తెలోని ఆటపైనున్న ఆసక్తిని గ్రహించి తర్పీదు ఇప్పించాడు...అంతే, 14 యేట చిన్న వయస్సులోనే అత్యంత ప్రతిభ కనబరచి అండర్-17 జాతీయ క్రీడ ఐన హాకీ జాతీయస్థాయి పోటీలకు ఎన్నికై అబ్బుర పరిచింది... కనీసం ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబానికి చెందిన మొగులోజు సిరి డాటర్ ఆఫ్ మొగులోజు రాజు... నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు రాజు-రజిత కూతురు సిరి జాతీయ క్రీడ హాకీ అండర్-17 విభాగంలో జాతీయ స్థాయికి ఎన్నికై ఈ నెల 22 నుండి 27 వరకు హరియాణ రాష్ట్రం రోతక్ జిల్లాలో జరుగు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున హాకీ ఆడబోతున్నట్లు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు, వ్యవస్థాపకులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ బుధవారం మీడియాకు తెలిపారు.గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు రాజు వడ్రంగి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్నత్తనంలోనే తన కూతురు సిరిలోని ఆటలపై ఉన్న మక్కువను గ్రహించిన తల్లిదండ్రులు రాజు, రజిత పేదరికంలో ఉన్నప్పటికీ తన కూతురును ఎలాగైనా దేశం కోసం ఆడించాలని అనుకున్నారు. దాని కోసం ఆదిలాబాద్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ను ఎంచుకొని అందులో చేర్పించారు. చదువుతో పాటు సిరి హాకీ క్రీడ కోచ్ పెద్దివారు శ్రీనివాస్ దగ్గర పూర్తి స్థాయిలో శిక్షణ పొంది మెలకువలు నేర్చుకుంది. ఈ నెల 11,12,13 తేదీలలో నిజామాబాద్ జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68 వ, వార్షికోత్సవం సందర్భంగా నవ్య భారతి గ్లోబల్ హైస్కూల్ లో సిరి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరుపున హాకీ క్రీడ ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యింది. ఈ నెల నవంబర్ 22 నుండి 27 వరకు హరియాణ



రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయిలో ఆడనుంది. ఉద్యోగుల ఐక్యవేదికతో పాటు గ్రామ ప్రజలు సిరిని అభినందించి జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. దీంతో ఎనిమిదవ తరగతి చదువుతున్న సిరి అందరికి స్ఫూర్తిగా నిలుస్తుంది.

# ప్రజలు ఎవరు కూడా మీడియా,సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

**- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐ పీ.ఎస్**

తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో మీడియా, మరియు సోషల్ మీడియాలో వస్తున్న చనిపోయిన వ్యక్తి పై ఎఫ్ఐఆర్ నమోదు అనే అంశం యొక్క వివరాలను వెల్లడిస్తూ .. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన భూ వివాదం విషయంలో తేదీ:23.09.2024 నాడు ఫిర్యాదుదారుడు ఇమ్మడి శ్రీనివాస్ ఫిర్యాదు ఇవ్వగా నలుగురు వ్యక్తులపై క్రైమ్ నెంబర్ 242/2024 %బ/o 329(3),324(4),=/ష% 3(5) బి ఎన్ ఎస్ నర్సాపూర్ గా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందిఏదైనా ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన తర్వాత ఆ కేసుకు సంబందించి పూర్తి విచారణ చేపట్టిన తర్వాత ఆ కేసుకు సంబందించి మా విచారణలో భాగంగా అట్టి సంఘటనతో సంబందం ఉన్న వారిని బాద్యులుగా చేసి మిగతా వారికి సంఘటనతో సంబందం లేని వారిని కేసు నుండి తొలగించడం జరిగింది ఈ కేసులో కూడా అట్టి కేసుకు సంబందించి ఫిర్యాదులో ఉన్న వ్యక్తి పాత్లోత్ విఠల్ కేసు కాక ముందే మరణించినాడని మా విచారణలో తెలగానే ఈ కేసు నుండి అట్టి వ్యక్తి పేరును కేసు నుండి తొలగించనైనది . ఈ మద్యనే తేదీ:08.11.2024 నాడు ఇదే కేసుకు సంబందించి మళ్ళీ భూ వివాదం జరగగా మళ్ళీ నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 292/2024 %బ/o 329(3),324(4),352,351(2) =/ష% 3(5) బి ఎన్ ఎస్ ఆఫ్ నర్సాపూర్ గా కేసు నమోదు చేయడం జరిగినది. ఈ విషయంలో మళ్ళీ కేసు నమోదు కావడంతో ఒక వర్గం వారు పోలీస్ వారిని అబాసుపాలు చేసేలా మీడియా, సోషల్ మీడియాలో చనిపోయిన వ్యక్తి పై ఎఫ్ఐఆర్ నమోదు అని తప్పుడు ప్రచారం



చేస్తూ వార్తలు రావడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని ఈ విషయంలో పోలీస్ వారిది ఎలాంటి తప్పు లేదని ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదులో చనిపోయిన వ్యక్తి పేరు ఉన్నదని అది మా విచారణలో అతడు చనిపోయాడని తెలవగానే అట్టి వ్యక్తి పేరును కేసు నుండి తొలగించడం జరిగిందని అన్నారు. ఈ కేసుకు సంబందించి ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసే వారి పై పూర్తి విచారణ చేపట్టి అందుకు కారణం అయిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని . ప్రజలు ఎవరు కూడా మీడియా, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని పోలీస్ శాఖా ఎల్లప్పుడూ చట్ట ప్రకారం నడుచుకుంటుందని బాదితులకు అండగా ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు

# దిశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు



ఏటూరునాగారం నవంబర్20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యురో: ఇటీవల మరణించిన దొడ్ల కొత్తూరు బిఆర్ఎస్ యూత్ నాయకుడు రాజ్ కుమార్ అమ్మ అమీరిశెట్టి చంద్రమ్మ మరణించడం జరిగింది ఈరోజు వారి దిశ దిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎండి ఖాజా పాషా మరియు మండల నాయకులు కుమ్మరి చంద్రబాబు జాడి బోజారావు. కాళ్ల రామకృష్ణ . మాదరి రాంబాబు. పెంచికల లక్ష్మీనారాయణ. మల్యాల నారాయణ మహేష్ వెంకటేష్ మందపల్లి సాగర్. మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్న ఏజెన్సీ పై కేసు



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల లో గడువు ముగిసిన ఆహార పదార్థాలు(చిప్స్), ఇతర పదార్థాలు) విక్రయిస్తున్న ఏజెన్సీ పై కేసు నమోదు చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మణికంఠ ఏజెన్సీ లో గడువు తేదీ ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష తనిఖీ చేశారు. ఏజెన్సీ నుంచి 6100 విలువైన ఆహార పదార్థాలు సీజ్ చేశారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి...

**- తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి**

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిజామాబాద్ టి సి డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. 2019 డిశంబర్ నుండి ఆర్ టీ సి కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఆర్టిసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రతా పథకాలైన పిఎఫ్, ఎస్ఆర్బిఎస్, ఎస్బిటీ ట్రస్టుకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టీలను నియమించాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ 2024 నవంబర్ 19న రాష్ట్రంలోని అన్ని డిపోల వద్ద, హైదరాబాద్లో బస్భవన్ వద్ద ధర్నాలు జరపాలని పిలుపునిస్తున్నది. ఆ ధర్నాలలో ఆర్టిసి కార్మికులకు మద్దతుగా అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ గా కోరారు. ఆర్టిసి కార్మికులు ఐక్యతను విచ్చిన్నం చేయడానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిసి కార్మికోద్యమంపై ఆంక్షలు విధించింది. కార్మికుల నుండి ప్రశ్నేరాకుండా చేయడం ద్వారా ఆర్టీసిని తమ ఇష్టారాజ్యంగా నడవడం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు, డిపో మేనేజరు నుండి పై అధికారి వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పని గంటలు, పని వేళలు, పని భారాలు విపరీతంగా పెంచారు. వారంలో ఆరు రోజుల పాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేయిస్తున్నారు.సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్, డబుల్ డ్యూటీ చేయాలని, ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్ వేయమని బలవంతం చేస్తున్నారు. మహిళలను కూడా మినహాయించడం లేదు. పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్ధ రాత్రి వరకు డ్యూటీలు చేయిస్తునారు. కొంతమంది కార్మికులు డబుల్ డ్యూటీలు చేయడం లేదని, నెలకు 4 డబుల్ డ్యూటీలు ఖచ్చితంగా చేయాలని, అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని, వారిపై చర్యలు తీసుకుంటామని, పర్మినెంట్ డ్యూటీ చార్టుల్లో మార్పులు చేస్తామని ఒక డిపో మేనేజర్ బహిరంగ నోటీసు బోర్డులు వేసారు. ఇదే తరహాలో అనేకమంది డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్నారు. అత్యవసరమైన పరిస్థితులలో కూడా ఒక్క రోజు సెలవు పొందడం గగనంగా వుంది. దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత, అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరయింది కాదు. తక్షణమే ఇటువంటి వేధింపులు ఆపాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టిసిలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చింది, అధికారంలోకి వచ్చి 11నెలలు పూర్తయినా ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదు. పైగా గత ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలను కొత్త వారితో నిమమించాలని ఆర్టీసిని ఆదేశించిడం ద్వారా ఆర్టిసి కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశ్యం తమకు లేదని చెప్పకనే చెప్పింది. 11 నెలలు గడిచినా రవాణ మంత్రి కానీ, ఆర్టిసి యమాజన్యం కానీ కార్మిక సంఘాలతో ఒక్క సారి కూడా సమావేశం నిర్వహించలేదు. 2017 వేత న పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేసి, ఎరియర్సు రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి అన్యాయం చేశారు. ఆర్టిసి నిర్వహణలో కార్మిక సంఘాల అనుభవాలను, అభిప్రాయాలను తీసుకోవడం లేదు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్షకాదు. కొన్ని పదుల సంవత్సరాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు ఈ ట్రేడ్ యాక్ట్-1926. రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాలయడం, యూనియన్ కర్తకాలపాలపై ఆంక్షలు విధించిడం, కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమైనది. ఈ వైఖరితో వున్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం వుంది. అందుకనే ఆర్టిసి కార్మికులకు అండగా జిల్లా కార్మిక వర్గం నిలబడాలని సిఐటియు పిలుపునిస్తున్నది సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, ఆటో యూనియన్ జిల్లా నాయకులు కృష్ణ, పండరి, బుజ్జి విట్టల్, ఉదయ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ



వరంగల్ జిల్లా నవంబర్ 20( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్, హన్మకొండ జిల్లా ల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో జరిగే కార్తీక వనభోజనాల పోస్టర్ ను బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ధనసరి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లా ల శాసనసభ్యులు హాజరువుతున్నారని గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ తెలిపారు. గౌడ బాందవులు అధిక సంఖ్యలో హాజరై కార్తీక వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలని సుధాకర్ గౌడ్ పిలుపునీచ్చారు. ఈ కార్యక్రమం లోజాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, వరంగల్ గోపా కోశాధికారి,మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల సేవలు






పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-20 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ %డ% పి.జి.కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం జరిగిన దేవునిపల్లి లక్ష్మి నరసింహస్వామి జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖకు సహాకారంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. నరసింహస్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు. బసంత్ నగర్ ఎస్.ఐ. ఆర్.స్వామి, కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ జె.రవిందర్,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్, అధ్యాపకబృందం రాజు, ఆమని

# చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి నవంబర్ 20(పాలకుర్తి ప్రతినిధి): చుక్కా రామయ్య 98వ జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసి, వారి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చుక్కా రామయ్య తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, మాజీ శాసనమండలి సభ్యుడుచుక్కా రామయ్య జనగామ జిల్లా, గూడూరు గ్రామంలో జన్మించటం పాలకుర్తి ప్రజలు చేసుకున్న పుణ్యం. వీరు ఐఐటి శిక్షణా కేంద్రం స్థాపించి ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, ఐఐటీ శిక్షణలో మంచి పేరు సంపాదించి ఐఐటి రామయ్య గుర్తింపు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశ్వర్లు వందేమాతరం ఫౌండషన్ వ్యవస్థాపకులు రవీందర్ ఉన్నారు .

# ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలను చైతన్యం చేయడంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజా పాలన కళాయాత్ర



తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో హవేలీ ఘనపూర్ మండలం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కళా యాత్ర జిల్లా పాలనాధికారి ఆదేశానుసారం సమాచార శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యం లో సంబంధిత శాఖల సమన్వయంతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు వివిధ పాటల రూపంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల కళాకారులు కళా ప్రదర్శన రూపంలో ఆరు గ్యారెంటీ పథకాల అమలు తీరును కళాకారుల చే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పై విస్తృత ప్రచారం ప్రచారం చేయడంలో జిల్లాలో మండలాల వారీగా కళాయాత్ర కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్ధులు, సంబంధిత సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల రుణాలను గ్రౌండింగ్ చేయాలి



**- 2024ు25 వార్షిక ప్రణాళికను ప్రకటించాలి.**

**- బ్యాంకులతో సంబంధం లేకుండా ఎస్సీ కార్పొరేషనే నేరుగా లబ్దిదారులకు రుణాలు ఇవ్వాలి.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని హనుమకొండ జిల్లా డిబిఎఫ్ బృందం ఎస్సీ కార్పొరేషన్ హనుమకొండ జిల్లా ఈ డి బాలరాజు కు వినతి పత్రం అందజేసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలకు లబ్దిదారులకు సబ్సిడీ నిధులను మంజూరు చేస్తు ప్రొసెసింగ్ కాపిలు ఇచ్చి నిధులను విడుదల చెయలేదన్నారు. హనుమకొండ జిల్లాలో 2020-21-22 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వందలాది మంది లబ్దిదారులు ప్రొసిడింగ్ లు ఇచ్చి సబ్సిడీ నిధులను విడుదల చేయలేదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టు కాళ్ళు అరిగెలా తిరిగిన పట్టించుకున్న నాధులు కరువయ్యారన్నారు. కనుక గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రోసిడింగ్ లలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సబ్సిడీ నిధులను విడుదల చేయాలని కోరారు. దళిత బంధు పథకం స్ధానంలో అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభిస్తామని, బడ్జెట్ లో ప్రభుత్వం ఇచ్చిన హామీని నేరవేర్చాలని కొరారు. తక్షణమే 2024-25 ఆర్థిక సంవత్సర ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ను విడుదల చేయాలని, స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకు లింకేజిలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకులు బొర్ర సంపూర్ణ, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు పుల్యాల మంజుల,మరుపట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...





**- ప్రశ్నించే గొంతుకులను అణిచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గుగులోతు సుధాకర్ నాయక్**

తెలంగాణ పత్రిక నవంబర్ 20 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నేడు గిరిజనులకు అండగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని లగచర్ల రోటి బండ తండా,పులిచెర్ల తండా,గడ్డమీద తండా,వీధులకుంట తండా,మైసమ్మ గడ్డ తండాల గిరిజన బాధితులను మహిళలను రైతులకు అండగా వారి సమస్యలు తెలుసుకోవడానికి మరియు వారిని పరామర్శించడానికి చలో లగచర్ల కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. దీంతో ఉదయం నుండే ఎస్టి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది అరెస్టు చేసిన వారిలో గుగులోత్ సుధాకర్ నాయక్ ,రమేష్ నాయక్, శ్రీనునాయక్,మోతీలాల్ నాయక్ తదితరులు ఉన్నారు అనంతరం వారు మాట్లాడుతూ గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు లగచర్ల గ్రామ రైతులు మాకు ఫార్మా కంపెనీలు అవసరం లేదు మాకు మా భూములే కావాలి అని చెప్తా ఉన్నారు కానీ దౌర్జన్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల యొక్క భూములను లాక్కుంటున్నారు ఇదేమిటని ప్రశ్నించిన గిరిజన రైతులపై మహిళలపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని మరోసారి ఇలాంటి దాడులు పునరావృతం అయితే గిరిజన సంఘాల నాయకులు అందరం కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## రైతులకు బోనస్ ఇవ్వాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్ 20. పోతంగల్ మండల కేంద్రంలోని రైతులు పండించిన వరి ధాన్యం ప్రవేట్ వ్యక్తులకు విక్రయించడం జరిగిందన్నారు. విక్రయించిన ధాన్యానికి ప్రభుత్వం తరఫున 500 రూపాయలు బోనస్ రైతులకు ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కు రైతులందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా బజరంగ్ హనుమాన్లు మాట్లాడుతూ ..ప్రభుత్వం సకాలంలో కాటాలను ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రైవేటుగా అమ్మిన రైతులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 500 బోనస్ ను ఇప్పించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో భీంరావు మోహన్ నాగభూషణం నాగయ్య విజయ్ పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత రేవంత్ రెడ్డికి లేదు...

### - ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ
### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కిషన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పోరు బాట పడితే అప్పుడు రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సమైక్య ఆంధ్రకు మద్దతు తెలిపి, తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయాలని చూసిన తెలంగాణ ద్రోహి అని విమర్శించారు. కిషన్ రెడ్డి చిన్న స్థాయి కార్యకర్త నుండి అనేక ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ, ప్రజలతో మమేకమై, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా ఎదిగిన నాయకుడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను వంద రోజులు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను మోసం చేసి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువై ఏడాది గడుస్తున్నా మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్, రైతులకు 15000 రూపాయల రైతు భరోసా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయడంలో పూర్తిగా విఫలమై, అన్ని వర్గాల ప్రజలు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు మతిభ్రమించి, బిజెపి నాయకుల పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో వడ్ల కొనుగోలులో 5 నుండి 7 కిలోలు కట్టింగ్ పెడితే, రైతులు తరపున బిజెపి పోరాడితే అప్పుడు కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వహించిందని ఘాటుగా విమర్శించారు. బిజెపి పార్టీ ప్రతి ఆరు నెలలకు వరి ధ్యానం కొనుగోలు సమయంలో ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వారి సమస్యలను అధికారులు తీసుకువెళ్లి, ఆ సమస్యల పరిష్కారిని కృషి చేస్తున్నామని తెలిపారు. బిజెపి నాయకులుపై మరొకసారి విమర్శలు చేస్తే సహించలేదన్నారు. ఎన్నికల సమయంలో అన్ని రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి, నేడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పి, రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆరోపించారు. అన్ని రకాల వడ్లకు బోనస్



చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసే వరకు రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, దుర్గం అశోక్, పత్తి వెంకటకృష్ణ, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటరమణ రావు, జోగుల శ్రీదేవి, శ్రీకృష్ణదేవరాయలు, రాచర్ల సంతోష్, అక్కల రమేష్, బింగి ప్రవీణ్, మోటపలుకుల గురువయ్య, వంగపల్లి వెంకటేశ్వరరావు, అశ్విన్, సత్రం రమేష్, దార కళ్యాణి, బుడిమే విజయ్, బేర రామన్న, శైలేంద్ర సింగ్ లు పాల్గొన్నారు.

## రాజన్న దర్శనంలో సీఎం.. గేటు బయట చాలా సమయం వేచి ఉన్న భక్తులు



వేములవాడ, తెలంగాణ పత్రిక 20: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకునేందుకు ఆలయంలోకి బయలుదేరారు. ఈ సందర్భంగా సీఎం భద్రతా దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగానే ఆలయ ప్రధాన ద్వారం మూసివేయడంతో భక్తులు గేటు బయటే వేచి ఉన్నారు. భక్తులు లోపలికి వెళ్లకుండా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. సీఎం దర్శనానంతరం భక్తులకు దర్శనానికి పంపించారు

## కొత్త విషయాలను చూపించడమే సైన్స్...

### - కలెక్టర్ జితేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల కళాశాలలో గత రెండు రోజులు నుండి శాసన సభ్యులు జారే ఆదినారాయణ సమక్షంలో సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ జరుగుతుండటం జిల్లా నలుమూల నుండి విద్యార్థులు హాజరు అయి ఎగ్స్ బిట్స్ చేయడం చివరి రోజు బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటెల్ ఎస్పీ రోహిత్ రాజు హాజరు అయినారు.ఈ సందర్భంగా మొదటి,ద్వితయ తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు షీల్డ్,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా జితేష్ వి పటేల్ మాట్లాడుతూ సైన్స్ అంటే కొత్త విషయాలను కనుగొని ప్రపంచానికీ పరిచయం చేయడం అని అన్నారు.రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని విద్యార్థులు భూసార పరీక్షలు పాఠశాల స్థాయిలోనే చేసే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు.రోహిత్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు



పాఠశాల స్థాయిలో ప్రశ్నించే తత్వం పెంచుకొని ఏ విషయాన్ని అయిన వెంటనే అడిగి తెలుసుకోవాలని పాఠశాలలో లైంగిక వేదింపులు వంటి కార్యకలాపాలకు పాల్పడితే ఫోక్సో చట్టాలు అమలు చేస్తాము అని విద్యార్థులు మత్తుకు, సిగరెట్స్,గంజాయి కి చాల దూరంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ



అధికారి వెంకటేశ్వరచచారి,ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,డిగ్రీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ కాంగ్రెస్ నాయకులు పర్స వెంకట్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగరాజు పాల్గొన్నారు.

## బీసీల సమరభేరి ని విజయవంతం చేయండి





### -బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్.

సుల్తానాబాద్, నవంబర్-20 (తెలంగాణ పత్రిక): హైదరాబాద్ లో జరిగే బీసీ ల సమరబేరి ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోస్టర్ రిలీజ్ చేసిన రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఈనెల 25 న రవీంద్ర భారతిలో జరిగే బీసీల సమరభేరి కి పెద్దపల్లి జిల్లా బీసీ నాయకులు, మేధావులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బీసీల హక్కులకోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. తృణప్రాయంగా రాజ్యసభ ఎంపీ పదవిని పక్కన పెట్టి బీసీల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని కొనియాడారు. ఎస్సీ ఎస్టీలకు లేని క్రిమిలేయర్ విధానం బీసీలకు ఎందుకని ప్రశ్నించారు.ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న16 లక్షల ఉద్యగ ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నందగోపాల్,బీసీ రక్షక దళ్ చైర్మన్ ఉదయ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి శ్రీమాన్, లత పటేల్,చిగుర్ల శ్రీనివాస్,ఆకుల స్వామి వివేక్ పటేల్, మాజీ ఎంపీటీసీల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుర్రం సంపత్ గౌడ్, బింగి రాజు,అవుల వెంకటేష్ యాదవ్, బండారి లక్ష్మన్, బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సంబరాలు కాదు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### - టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన
### - జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్

టేక్మాల్ నవంబర్ 20: తెలంగాణ పత్రిక ప్రజా పాలన దినోత్సవాల సంబరాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకుంటుంది కానీ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మెదక్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ అన్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్నప్పటికీ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల హామీలను దాటవేస్తుందని ఆయన అన్నారు, రైతులకు రుణమాఫీ, రైతుబంధు, నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతోనే పబ్బం గడుపుతుందని. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టి నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలు నిరాశ చేయవద్దని అన్నారు. రైతులకు రైతు భరోసా పూర్తి స్థాయిలో రుణమాఫీ ఇవ్వకుండా ఎగనామం పెట్టాలని ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఈ ఖరీఫ్ సీజన్ లో కొన్ని గ్రామాలలో కేవలం ముహూర్తాలు కొబ్బరికాయలు కొట్టి మాచర్ పేరుతో వడ్లుతూకం వేయకుండా కాలయాపన చేయడం వల్ల రైతులు దళారులను ఆశ్రయించి వడ్లను అమ్మి నష్టపోతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి , కేవలం కాలం వెల్లదీస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు కేటీఆర్ లను విమర్శిస్తూ కాలయాపన చేయడం తప్ప ప్రజలకు మీరు ఈ పది నెలల్లో చేసింది ఏముందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు



గడిచిన ఇంకా రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు రైతు భరోసా ఇవ్వలేదు వృద్ధాప్య వితంతులకు పెన్షన్లు 4000 రాలేదు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ తులం బంగారం పై హుస్సే లేదు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇవ్వలేదు ఇలా చెబుతూ పోతే మీ ఆరు గారంటీల హామీలు గాలికి తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను హామీల అమలులో కాలయాపన చేయొద్దని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్ రావు,అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారి నాయకత్వంలో ఏప్పుడు ప్రజల రైతుల పక్షాన నిరుద్యోగ యువత పక్షాన పోరాటాలకు సిద్ధంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని భాస్కర్ తెలిపారు.

## కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ...

### - మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

తుంగతుర్తి : నవంబర్ 20. తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.తుంగతుర్తి మండలం లోని అన్నారం గ్రామంలో తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ. కేసీఆర్ గారు మహా వృక్షం. తెలంగాణ జాతిపిత లాంటి కెసిఆర్ గారిని తెలంగాణ లేకుండా చేస్తావా నీకు అంత దమ్ముందా రేవంత్ లుచ్చా పనులు చేసి జైల్లో చిప్పకూడు తిన్నోడివి నువ్వుఓటుకు నోటు కేసులో పట్టుబడి జైలుకెళ్ళిన దొంగ రేవంత్ రెడ్డి.తులసి వనంలో గంజాయి మొక్క లాంటివాడు రేవంత్ రెడ్డి.కేసీఆర్ కంటే గొప్పగా చేస్తావని పొరపాటున నమ్మి గెలిపిస్తే ప్రజల రక్తాన్ని తాగుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి.ఏడాది కాలంలోనే రేవంత్ రెడ్డి పాలన పై ప్రజలు సావును, దినాలు కోరుకునే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబట్టి పదవుని చూసి మేము గౌరవిస్తున్నాం.కానీ నువ్వు మాత్రం పిట్టల దొర లాగా తుపాకి ని పట్టుకుని తెలంగాణ ఉద్యమకారుల పై కాల్పులు చేసిన నువ్వు ఈరోజు కేసీఆర్ గురించి మాట్లాడుతున్నావు.అబద్దాల కోరు సీఎం రేవంత్ రెడ్డి. రైతులను, అన్ని వర్గాలను మోసం చేస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన ఏ సభలోనైనా కేసీఆర్ ను తిట్టకుండా సభ లేదు.కేసీఆర్ పేరు మొదలు కాకుండా రేవంత్ రెడ్డి జీవితమే మొదలు కావడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని ప్రాయంగా పెట్టి సాధించి పదేళ్ల రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిన వ్యక్తి కేసీఆర్.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయని



దుర్మార్గపు పాలన సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. నియోజకవర్గంలో గతంతో పోలిస్తే తగ్గిన వరి ధాన్యం. రేవంత్ రెడ్డి పై నమ్మకం లేక రైతులంతా దళారులకు, మిల్లర్లకు అమ్ముకుంటున్నారు.మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తూ గతంలో ఉన్న సీఎంఆర్ ధాన్యం, బ్యాంకు గ్యారెంటీల పేరుతో మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న రేవంత్ రెడ్డి. మూసీ ప్రక్షాళన దగ్గరికి సెక్యూరిటీ లేకుండా వెళ్లిన, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దగ్గరికి వెళ్లిన ప్రజలు తన్ని తరిమి కొట్టే పరిస్థితి రేవంత్ రెడ్డి కొన్నది. మూసీ ప్రక్షాళన ప్రారంభించింది కేసీఆర్. మూసీ ప్రక్షాళన కోసం రూ.16వేల కోట్లు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బడ్జెట్ కేటాయించడం జరిగింది.మూసీ ప్రక్షాళన పేరుతో మీరు చేస్తున్న అవినీతి, దోపిడిని వ్యతిరేకిస్తున్నాం.మూసీ ప్రక్షాళన కాదుప్రభుత్వానికి ప్రతి సంవత్సరం లెక్కించే ఆదాయంలో రూ.15వేల కోట్లు వస్తే ఈ ప్రభుత్వంలో రూ.12వేల కోట్లకు ఆదాయం పడిపోయింది.ఇది ప్రభుత్వానికి చేతగానితనానికి నిదర్శనం.ప్రభుత్వాన్ని నడపడం చేతకాకపోతే దిగిపో.ఇప్పటికి 32 సార్లు ఢిల్లీకి వెళ్లి, మంత్రివర్గ విస్తరణ చేసే ధైర్యం లేని నువ్వు కేసీఆర్ గురించి మాట్లాడుతావా. ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటూ పడకుండా నిర్విరామంగా ప్రజల చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్‌తో కాదు మాతో మాట్లాడు...

### - రాజీనామా నువ్వు చేస్తావో మేము చేస్తామో....
### - బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సవాల్...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20గతంలో బిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు ముందుగా కెసిఆర్,ప్రశాంత్ రెడ్డి రాజీనామా చేయాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి,నాయకులు కాంగ్రెస్ పార్టీ పైన, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పైన ఆరోపణలు చేస్తున్నారని,ముఖ్యంగా ఆరోపణలు పథకాల అమలుపైన చేస్తున్నారని,జిల్లా అధ్యక్షునిగా పథకాల అమలుపై చర్చకు నేను సిద్ధంగా ఉన్నానని టీఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చిందో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరంలోని ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చిందో అనే దాని పైన చర్చకు జిల్లా అధ్యక్షునిగా నేను సిద్ధంగా ఉన్నానని, ప్రశాంత్ రెడ్డి స్థలాన్ని సమయాన్ని నిర్ణయించి సిద్ధంగా ఉండాలని మానాల మోహన్ రెడ్డి ప్రశాంత్ రెడ్డికి ప్రతిసవాల్ విసిరారు. పత్రిక సమావేశాలలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ప్రశాంత్ రెడ్డికి మంచిది కాదని మానాల మోహన్ రెడ్డి హితవు పలికారు. 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు ముందుగా ప్రశాంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆ తర్వాతే మా నాయకులపై మాట్లాడాలని టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఇంటికొక ఉద్యోగం ఇవ్వలేదని, 12% రిజర్వేషన్ చేయలేదని ,డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని, లెక్కలేనని హామీలు ఇచ్చి తుంగలో తొక్కిన వ్యక్తులు టిఆర్ఎస్ నాయకులని, ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 80 శాతం హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, అందులో ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని, 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందించడం గానీ అదే విధంగా రెండు లక్షలు రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీని ఐదు లక్షలు చేస్తామని చెప్పి పది లక్షల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, అదేవిధంగా రైతు రుణమాఫీ ద్వారా 30 వేల కోట్ల రూపాయలు మాఫీ చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్యాంకుల ద్వారా వచ్చిన 18000 కోట్ల బకాయిలను ఏకకాలంలో పూర్తి చేసిందని మిగిలిన 12 వేల కోట్ల రూపాయలను ఫ్యామిలీ గ్రూమింగ్ రెండు లక్షల పై చిలుకు ఉన్నవారికి రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని,అదేవిధంగా



నిరుద్యోగులకు సంవత్సరకాలంలో 50వేల ఉద్యోగాలు కల్పించి టిఆర్ఎస్ ప్రభుత్వా హాయంలో టిఎస్పిఎస్సి ని ఆట బొమ్మగా చేసి వేలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ కి ధీటుగా తయారు చేసే ప్రాణాలిక చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చివరి రెండు సంవత్సరాల లో ఫీజు రియంబర్స్మెంట్ బిల్లులు గాని కల్యాణ లక్ష్మి బిల్లులు గాని సీఎంఆర్ అప్లికేషన్లను పెండింగ్లో పెట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన సీఎంఆర్ఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేస్తూనే ప్రస్తుతం వస్తున్న వాటికి కూడా నిధులు మంజూరు చేస్తుందని,ఆ మంజూరు చేసిన సీఎంఆర్ఫ్ చెక్కులను బాల్కొండ నియోజకవర్గంలో పంచుతున్న ప్రశాంత్ రెడ్డికి కండ్లు కనిపించడం లేదా అని మానాల మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అదేవిధంగా రైతుబంధు పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్లకు గుట్టలకు గ్రామాలలో వెంచర్లుగా మారిన భూములకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని,వాటిని సరి చేయడానికి సమయం పడుతుంది కావున రైతుబంధు ఇవ్వడానికి ఆలస్యం అవుతుందని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి ఇబ్బందులు పడ్డ మీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పైన మాట్లాడం చూస్తుంటే అది మీ అజ్ఞానానికి నిదర్శనం అని, గతంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి తన నియోజకవర్గంలో అదేవిధంగా జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేను వ్యక్తి ఈరోజు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడితే ప్రశాంత్ రెడ్డికి తెలివిలేదనేది బయటపడిందని ఆయన అన్నారు. ?కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడితే దానిని తప్పుగా అర్థం చేసుకొని రాజీనామా చేస్తానని చెప్పిన ప్రశాంత్ రెడ్డి తమ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలలో పథకాలు అమలు చేయనందుకు ముందుగా రాజీనామా చేయాలని,గత నెల రోజులుగా ప్రశాంత్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని ఇటీవల గుడి ప్రాంగణంలో రాజకీయాలు చేయడం గానీ, అంతకుముందు సర్పంచుల సమస్యలపై సానుభూతి తెలపడం చూస్తుంటే ప్రశాంత్ రెడ్డికి నిజంగానే మతిస్థిమితం కోల్పోయాడని విషయం బయటపడిందని,నిజానికి సర్పంచుల బిల్లులు ఆలస్యం కావడానికి వారు నష్టాల్లోకి వెళ్లడానికి కారణం టిఆర్ఎస్ పార్టీ సర్పంచుల బిల్లులను పెండింగ్లో పెట్టడమే అని ప్రశాంత్ రెడ్డి సర్పంచుల సమస్యపై స్పందించిన తీరు చూస్తుంటే హత్య చేసిన వారి సానుభూతి తెలపడం మాదిరిగా ఉంది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రశాంత్ రెడ్డి చర్చకు సిద్ధమైతే మా రాష్ట్ర నాయకులు మహేష్ కుమార్ గౌడ్ అవసరం లేదు అని,జిల్లా అధ్యక్షుడిగా నేను గతంలో జిల్లా మంత్రిగా బిఆర్ఎస్ పార్టీకి పెద్దదిక్కుగా మీరు చర్చించుకుందాం అని, సమయాన్ని స్థలాన్ని నిర్ణయించి మాకు తెలియజేసే ఏ సమయంలో అయినా రావడానికి మేము సిద్ధంగా ఉన్నామని మానాల మోహన్ రెడ్డి ప్రశాంత్ రెడ్డికి నేరుగా సవాల్ విసిరారు. అదే విధంగా నిజామాబాద్ నగరంలో ఎవరైతే తమ భూములు కబ్జాకు గురయ్యాయో వారు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి మాకు కాపీ ఇస్తే కబ్జాల వెనుక ఎవరు ఉన్న ప్రజలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారులకు సూచనలు ఇస్తుందని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, జిల్లా ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్ ,మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్, నగర కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, కార్పొరేటర్ రోహిత్ ,జిల్లా ఫిషర్ మెన్షన్ అధ్యక్షులు శ్రీనివాస్ ,శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



### - మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబరు 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని, అయోధ్యాపురం గ్రామం, అదేవిధంగా స్థానిక గూడూరు మండల కేంద్రంలోని, ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం సూచనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని, ఓపి ఎమ్మెస్ ఆన్లైన్ విధానం ద్వారా రైతుల వివరాలను నమోదు చేసి, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన రిజిస్టర్ లను పరిశీలించారు. ధాన్యం యొక్క తేమ శాతం ను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుడూరు మండల తాహసిల్దార్ శ్వేత, మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

బెల్లంపల్లి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక): నెన్నెల మండలంలోని మైలారం గ్రామంలో, డీసీఎంఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు గ్రేడ్ వన్ వడ్లకు 2320, రూ. సాధారణ వడ్లకు రూ. 2300, సన్న వడ్లకు రూ. 500 బోనస్ గా చెల్లించనున్నట్లు తెలిపారు. కావున రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న, సీనియర్ నాయకులు గురునాధం మల్లా గౌడ్, మంచెర్ల వెంకటేశ్, బొమ్మెన రాజా గౌడ్, మురళీ గౌడ్, సతీష్, తిరుపతి, రాజేష్, యువకులు సందనవేనీ కిరణ్, సాయి, రమేష్, జంబి చందు, కొమ్ము సాయి, కొండ రాజు, కమ్మరి నగేష్, రైతులు వెలుపుల అంకుల్, కొమ్ము బిరు, బర్ల మల్లయ్య, పోషయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.





# వాజేడు వెంకటాపురం మండలాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలి

### - ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 20 ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బుధవారం బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ మండలాలైన వాజేడు,వెంకటాపురం మండలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వీలినం చేయాలి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అటు సతీష్ గడ్ బోర్డర్ను ఆనుకొని ఉన్నటువంటి మండలాలను ముక్కలు చెక్కలుగా విభజించి పాలించారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భద్రాచలం డివిజన్ పరిధిలో ఉన్న వెంకటాపురం వాజేడు మండలాలను ములుగు జిల్లాలో ఎలా వేలినం చేశారో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది ఈ రెండు మండలాల ప్రజలు భద్రాచలం ఎమ్మెల్యేకు ఓట్లు వేస్తున్నారు కానీ ఈ రెండు మండలాలలో ఎలా కలుపుతున్నారు అని అటు బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వాజేడు వెంకటాపురం మండల ప్రజలు భూ సమస్యలపై ములుగు వెళితే



భద్రాచలం వెళ్లండని చెప్తున్నారు ఈ రెండు మండల ప్రజల పరిస్థితి ఏమిటో భద్రాచలం ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన మీడియా ముఖంగా కోరారు వాజేడు వెంకటాపురం మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వీలినంచేయాలని వీలైనంత త్వర లో రాస్తారోకోలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోకిల శ్రీను, చిట్టెం ఈశ్వరరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

# చిన్నవార్వాల్ పాఠశాలలో ఆంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ...

తెలంగాణ పత్రిక ప్రతినిధి 21 మహబూబ్నగర్ జిల్లా. ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నవారి వాళ్లకి పాఠశాలలో విద్యార్థులందరూ ఆంటీ డ్రగ్స్ నిరోధించేలా మేము ఎలాంటి మత్తు పదార్థములను ఉపయోగించమని మరియు వాటి అమ్మకం రవాణా మరియు తదితర కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా గాని పరోక్షంగాకానీ పాలు పంచుకొను నేను పై విషయంలో నా తోటి విద్యార్థులు ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు నా వంతు కృషి చేస్తాను. ఇంటర్నెట్ మధ్యమాన్ని వ్యక్తిగత మరియు సామాజిక వికాసానికి ఉపయోగిస్తాను. నేను నా తోటి విద్యార్థులను ఎలాంటి హింసకు గురి చేయను. ప్రతి ఒక్కరి వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాను. పిల్లలపై లైంగిక వేధింపులు నేరం అని భావిస్తున్నాను. నేను ఇలాంటి విషయాల పట్ల ఎల్లప్పుడు బాధ్యతగా వ్యవహరిస్తానని నా కుటుంబం పాఠశాల సమాజం తెలంగాణ రాష్ట్రం నా మాతృభూమి భారతదేశం గర్వించేల ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాము. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బోయ మల్లేష్,కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాల

### - ముఖ్యమంత్రి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

బెల్లంపల్లి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక)ఏఐఎఫ్డిఎస్ మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏఐఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి గడ్డం సబ్బని రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున,రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించిందని,విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగిందని,విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేశారని,ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారని, విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడని,కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారని,సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారని,కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని, గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారని ,అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగిందని,విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని,





సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని, రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగిందని,లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకులు రాహుల్,శేఖర్, మహేందర్, అనిల్,క్రాంతి,పార్టీ నాయకులు పసులేటి వెంకటేష్,ఆరెపల్లి రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మేయర్ భర్త శేఖర్ దాడికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు:నూడ చైర్మన్ కేశ వేణు...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 20నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నుడా చైర్మన్ కేశ వేణు ఇటీవల మేయర్ భర్త శేఖర్ పై జరిగిన సంఘటన గురించి మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో జరిగిన మేయర్ భర్త శేఖర్ కు జరిగిన సంఘటన కు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని,అది కేవలం భూ వివాదాలతో జరిగిన సంఘటన అని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన భూములను మేయర్ భర్త శేఖర్ కబ్జా చేశాడనే ఉద్రేకంలో రసూల్ అనే వ్యక్తి మేయర్ భర్త పై దాడికి పూనుకున్నాడని,నిజానికి రసూల్ కు కాంగ్రెస్ పార్టీకి అసలు సంబంధమే లేదని, వాస్తవానికి రసూల్ అనే వ్యక్తి శేఖర్ అనుచరుడని ,కేవలం భూ వివాదం విషయంలో కోపంతో శేఖర్ పై దాడి చేశారని ప్రజాప్రతినిధులు గాని స్థానిక ఎమ్మెల్యే గాని మాట్లాడే ముందు ఒక్కసారి విషయాలను గమనించాలని కాంగ్రెస్



పార్టీపై బురద చల్లడం వారికి తగదని వాస్తవాలు ఏంటో తెలుసుకొని మాట్లాడాలని కేశ వేణు అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షపాతి

## బిజిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్



**(తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా నవంబర్ 20)** వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు పక్షాన సమావేశం లో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు రైతులని జీవితాలను త్రిపురం చేశారని బారాస ప్రభుత్వ ఆయాంలో ధాన్యం కొనుగోలు కేంద్ర వద్ద అనేకమంది రైతులు ప్రమాదవశాత్తు చనిపోయారని ఆయనకు అని ఎక్స్రేసే కూడా ఇవ్వలేదని ఒక్క రైతు భరోసా తప్ప రైతులకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదని బారాస హయాంలో రైతులు తరుగు పేరుతో తీవ్రంగా నష్టపోయారని అనేక కోట్ల రూపాయల కుంభకోణా లు జరిగాయని తరువు పేరుతో టిఆర్ఎస్ నాయకులు అనేక కోట్ల రూపాయలు దోచుకున్నారని తుఫాను ప్రాంతాల్లో నష్టపరిహారం ఇస్తానని కూడా ఇంతవరకు ఇవ్వలేదని ధరణి తీసుకువచ్చి అనేకమంది రైతులు ఆత్మహత్య చేసుకునేలా చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ 48 గంటల్లో జమ చేస్తున్నారని రైస్ మిల్లుల్ని ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు తరుగు లేకుండా చేస్తున్నామని గతంలో బారాషా నాయకులు మిల్లలతో కుమ్మకై కోర్టు దోచుకున్నారని కనుక తప్పు చేసిన మిల్లర్లపై ఇప్పుడు ప్రభుత్వంలో కఠిన చర్యలు తీసుకుంటున్నారని ప్రతిక్షణం ప్రభుత్వం రైతుల గురించే ఆలోచిస్తున్నదని ధన్య విక్రయ సమయంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించే విధంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని వడ్ల దిగుమతిలో మిల్లర్లు ఎలాంటి జాప్యం చేయవద్దని అధికారులు ఇప్పటికే వివరించారని ధాన్యం డబ్బుల తెలిపిలో ఎలాంటి జాప్యం జరగబోదని రైతు సంక్షేమం వ్యవసాయ అభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడుతుంటే వారాస నాయకులు అడ్డుకుంటున్నారని త్వరలోనే రైతులకు సంబంధించిన అన్ని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు పంచేందుకే సమగ్ర సర్వే నిర్వహిస్తుందని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనిప్పు మాధవరావు బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, ధర్నా రాజశేఖర్, వేల్పుల భరత్, తెళ్ళురి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు

## విజయోత్సవాలకు అందరూ ఆహ్వానితులే-కలెక్టర్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-20-తెలంగాణ పత్రిక** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాల అమలు తీరుపై మరియు అభివృద్ధి రంగాలలో చేస్తున్న కృషికి గాను అన్ని శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయోత్సవాలకు జిల్లా ప్రజలతోపాటు రాజకీయాలకి అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్తు

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి భద్రతా, బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-**జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గురువారం సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు ఆసుపత్రుల శంకుస్థాపనకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. బుధవారం ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ తో కలిసి భద్రత, బందోబస్తు ఏర్పాట్లను, శంకుస్థాపన చేసే స్థలాన్ని, సభా వేదికను సందర్శించి, భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై సంబంధిత అధికారులతో చర్చించి, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీసు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, మంత్రుల పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోద్ రావు, ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# పోడు పేరుతో గిరిజనేతరులు భూమి సాగు !

### పదుల సంఖ్యలో అడవిని నరికిన పట్టించుకోని యంత్రాంగం ?గిరిజనేతరులకు అండగా నిలిచిన ఫారెస్ట్ శాఖ ?మా నాయకుడు ఉన్నంతవరకు మాకేం కాదు సాగుదారులు.అటవీ భూమిని గిరిజనులకు కట్టబెడుతున్న వైనం !కంచె చేను వేసినట్లు అధికారులు తీరు వర్ణతీతం !మా పాలనలో ఏదైనా సాధ్యమే అంటున్న కబ్జా కోరలు ?







**అశ్వారావుపేట ఆర్సి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం పరిధిలోని ఏజెన్సీ గ్రామాలలో కొందరు గిరిజనేతరులు ఫారెస్ట్ భూములను స్వాధీనం చేసుకొని భారీ వృక్షాలను నరికి పోడు వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న సందర్భంలో ఆయా ప్రాంత ఫారెస్ట్ అధికారులు కబ్జాకోరులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ యదేచ్ఛగా ఫారెస్ట్ భూములను కట్టబెడుతున్నారు. ఇటువంటి సందర్భంలో పలు దినపత్రిక లో అనేక కథనాలు రాసినప్పటికీ కబ్జాకొరులు మాత్రం మా పాలన ఇంతే ?మాకు ఎదురేలేదు ! మేము ఏది చేసినా చూస్తూ ఉండి పోవాల్సిందే ! అంటూ అధికారులకు సవాలు విసిరినప్పటికీ సాహసంచి ఫారెస్ట్ భూమిని స్వాధీనం పరుచుకునే పరిస్థితి లేకుండా పోతుంది. మండల పరిధిలోని వినాయకపురం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయం సమీపాన కొందరు గిరిజనేతరులు అమాయక గిరిజనుల పేరుతో ఉన్న భూమి యొక్క హక్కు పత్రాలు ఏమీ లేకుండా కేవలం కొందర గిరిజనుల పీసా కమిటీ వారు రాసిచ్చిన పట్టాన్ని కొనుగోలు చేశామని కేవలం మూడు ఎకరాల మాత్రమే ఉండగా సుమారు 15 ఎకరాల నుండి 20 ఎకరాల వరకు ఫారెస్ట్ భూమి లో భారీ వృక్షాలను ధ్వంసం చేసి పోడు భూముగా మార్చి ఆధునిక పద్ధతిలో వ్యవసాయ రంగానికి మార్చి ఆధునిక పద్ధతి లో సాగుకు ఏర్పాట్లు చేసి అంతర్జాతీయ పంట అయిన వేరుశెనగను సాగు చేయటం అందర్నీ ఆశ్చర్యకారాన్ని గురిచేసింది. నిజానికి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు భూములు పై గాని చెట్లపై గాని ఇతర ఇతర వస్తువులపై గాని ఎలాంటి హక్కు లేదని సాక్షాత్తు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా చెప్పినప్పటికీ ప్రభుత్వం మారి ప్రజాప్రతినిధులూ మారినప్పటికీ ప్రభుత్వ అధికారులు అయిన ఫారెస్ట్ అధికారులు మాత్రం మారలేదని వింతగా ఉందని పలు గ్రామాలలో భారీ స్థాయిలో విమర్శలు కొనసాగుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులకు పదుల సంఖ్యలో ఫారెస్టు భూములను కట్టబెట్టడం పేసా చట్టాన్ని తొంగులో తొక్కి 1/70 యాక్ట్ ని లెక్కచేయకుండా అధికారులు నడుచుకోవడం ఏజెన్సీలో దురదృష్టకరంగా మారింది. ఇది ఎలా ఉండగా ఫారెస్ట్ శాఖలో ఎక్కువగా గిరిజన బిడ్డలు ఉద్యోగాలు పొంది ప్రభుత్వపరమైన బదిలీలతో వేరే గ్రామాలకు రావటం అక్కడ ఉంటున్న గిరిజనేతరాల వారితో ఉద్యోగరీత్యా మెలగటం దానిని ఆసరాగా తీసుకుంటున్న గిరిజనేతరులు భూములను సేద్యానికి మార్చడం కోసం భారీ వృక్షాలను సైతం నేల ఒరిగేందుకు ఆయుధాలతో యుద్ధం వంటి ప్రాథమిక చర్యలను కొనసాగిస్తున్నారని ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన గ్రామాలు ప్రజలు చేసుకున్న పాపం అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు యావత్తు ఐటీడీఏ పీవోనూ సైతం ఆశ్చర్యకరం గురి చేస్తుందని గిరిజన గ్రామాలు ప్రజలు అధికారి తీరని తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గిరిజనేతరులకు సహకరిస్తున్న ఫారెస్ట్ అధికారులను సైతం ఉద్యోగం నుంచి తొలగించాలని అలాగే ఫారెస్ట్ భూమిని స్వాధీనం చేసుకోవాలని గిరిజన సంఘాలు సైతం ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

# భూమి పూజ కార్యక్రమంలో భాగస్వాములు కండి

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-**జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న మాత శిశు ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రజలందరూ ఈ భూమి పూజ కృతువులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ములుగు సీతక్కలు హాజరవుతున్నట్లు తెలిపారు. 650 పడకాల సామర్థ్యం గల ఆసుపత్రిని భవిష్యత్తులో 1200 పడకల స్థాయికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆసుపత్రి నిర్మాణానికి 360 కోట్లు అవసరం కాగా, బడ్జెట్లో 50 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ రావు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అనుమతులు లేవని కేవలం మాతా శిశు ఆసుపత్రి నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉందని ఆరోపించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సైతం అనుమతులు ఉన్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. మంచిర్యాలను ఉత్తర తెలంగాణకు తలమానికంగా, మెడికల్ హబ్ చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగు తరాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. రెండున్నర ఏండ్లలో ఆసుపత్రి నిర్మాణం చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఈ సందర్భంగా ఆయన బిజెపి నేతలను ప్రశ్నించారు. తాను గెలిచిన 10 నెలల్లోనే హామీలు అమలు చేయలేదని విమర్శలు చేసే ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన కోట్ల ఉద్యోగాలు, స్విస్ బ్యాంక్ డబ్బు పంపిణీ ఏమైందని బిజెపి నాయకులను నిలదీశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి గనులు ప్రైవేట్ పరం కాకుండా సింగరేణికే దక్కేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే గొప్పోలు కారని బిజెపి నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం..

### ప్రభుత్వం పునరాలోచించి అందరికీ న్యాయం జరిగేలా చూడాలి

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-20-తెలంగాణ పత్రిక:- బుధవారం రోజు ఉదయం 9 గంటలకు నిర్మల్ జిల్లాలోని సోన్ మండలంలో గల సోన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ల ఆధ్వర్యంలో సోన్ గ్రామంలోని ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న బిరుదంకితులు, డాక్టర్ బాబా సాహెబ్ భీమ్రావు రామ్ జి అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ అనే అంశంపై అవగాహన సమావేశము జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కుంటొల్ల వెంకటస్వామి హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాణాలైనా అర్పిద్దాం ఎస్సీ వర్గీకరణను అడ్డుకుందాం అని అన్నారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలందరికీ తెలియజేయాలని కొనియాడారు ప్రజలందరూ కులమత భేధాలు లేకుండా కలిసి ఉండాలని తెలియజేశారు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అనే గ్రంథాన్ని ప్రజలందరూ తెలుసుకునేలా తెలియజేయాలని చెప్పారు. ఈనెల 24న ఆదివారం రోజు టీఎన్జీవో సంఘ భవనంలో ఉదయము 10 గంటలకు జరగబోయే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. అదే రోజు సమావేశము అనంతరము ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కమిటీ పూర్తి స్థాయిలో పనిచేసే కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలియపరిచారు. వచ్చే నెల డిసెంబర్ 1న హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహ గర్జన, మాలల ఆత్మగౌరవ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో మాలలు మాల ఉపకులాలు ఇంటికి ఇద్దరు చొప్పునైనా తరలిరావాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో సోన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కార్యవర్గ సభ్యులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కార్యవర్గ సభ్యులు కొంతం కాంతయ్య, గంగారపు అమృత్, ఆరే జువ్వన్నా, దండు భోజన్న, నీరటి నడిపి పోశెట్టి, గంగారపు చిన్న దేవన్న, గంగారపు చిన్న రాజన్న, ఆరే జానీ, గోలి రాజేశ్వర్, కొర్రి ముత్యం, ప ట్టెపు హరీష్ కొంతం సాగర్, గంగారపు నవీన్, బాకూరి రవి, కొంతం ఉదయ్, తదితరులు పాల్గొన్నారు. సమావేశము అనంతరము సోన్ గ్రామ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొంతకాంతయ్య, ఉపాధ్యక్షులుగా ఆరే జానీ, కొర్రి ముత్యం ప్రధాన కార్యదర్శిగా పట్టెపు హరీష్, సంయుక్త కార్యదర్శిగా కొంతం సాగర్, కోశాధికారిగా గంగారపు నవీన్, ప్రచార కార్యదర్శిగా బక్కూరి రవి, గౌరవ సలహాదారులుగా ఆరే జువ్వన్నా, గోలి రాజేశ్వర్, పట్టెపు నడిపి పోశెట్టి, దండు భోజన్న, ఆరే వెంకటి, గంగారపు చిన్న రాజన్న, గంగారపు చిన్న దేవన్న కార్యవర్గ సభ్యులుగా 50 మంది యువకులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# పంచముఖ హనుమాన్" దేవాలయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు





**(తెలంగాణ పత్రిక) ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో** నవంబర్ 20కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ బతుకమ్మ బండలో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ ల పర్యవేక్షణలో నిర్వహించిన పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచముఖ హనుమాన్ దీవెనలతో ప్రజలంతా పూర్తి ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో ఉండాలని మాట్లాడారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, 125 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి , సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, అజయ్ ప్రసాద్ గుప్తా,సాయిబాబా, మల్లేష్, ఆసిఫ్, రంజాన్, గోవర్ధన్ రెడ్డి, ప్రసాద్, మంజుల లక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు పరమేష్ స్వామి, చెట్ల వెంకటేష్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించే విధంగా మీ కమిటీ పని చేయాలి



తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 20 : జిల్లా కేంద్రంలోని స్థానిక పాత మిర్చి యార్డ్ నందు సూర్యాపేట వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు చేతుల మీదుగా సూర్యాపేట దివ్యాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వీరమల్ల యాదగిరి అధ్యక్షతన జిల్లా దివ్యాంగుల హక్కుల సాధన సమితి కార్యాలయాన్ని ప్రారంభించారు. బుధవారం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగుల సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా మీ యొక్క కమిటీ పని చేయాలని కోరారు ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి జిల్లాలోని వివిధ సంఘాల నాయకులు అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి, చెప్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జహీర్ బాబా, ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు అరవపల్లి లింగయ్య, టి ఆర్ వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయీమ్, బి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి జయ కృష్ణ, ఉపాధ్యక్షులు ఏలే జానయ్య, ప్రధాన కార్యదర్శి బెంజరాపు బిక్షపతి, సహాయ కార్యదర్శి గొర్రె ముచ్చు రవి, గౌరవ సలహాదారులు గాజుల రాము, జిల్లా ఉపాధ్యక్షులు కొరివి సైదులు, ప్రధాన కార్యదర్శి కుర్రి నాగయ్య, పట్టణ అధ్యక్షులు ఉప్పనపల్లి సైదులు, శ్యామల నాగేష్, మండవ మధు, ఏరుకల రవి, ఫరీద్ బాబా, కరుణాకర్, రాము, సంతోష్, నాగేష్ గుప్తా, హెూండా సైదులు, మెంతిబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ..... సిగ్గుండాలి ....

- దళితులపైన నీవు చూపిస్తున్న కపట ప్రేమను ఇకనైనా ఆపాలి ...
- గతంలో ఎమ్మెల్సీగా దళితులకు నీవు చేసిన అన్యాయాన్ని ఎవ్వరూ ఇంకా మర్చిపోలేదు ....
- నీ ఉనికిని కాపాడుకోవడానికి దళితులను పావుగా వాడుకుంటున్నావు ...
- నీవు చేసిన దురాగతాలను ఒక్కొక్కటిగా బయటికి తీసి హుజరాబాద్ చౌరస్తాలో ఎండగడుతాం .....
- మా కార్యకర్తలు తలుచుకుంటే నీ ప్యాంటు పీకి పందిరి వేస్తారు ....



హుజూరాబాద్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట వివిధ శుభకార్యాలలో పాల్గొన్నా అనంతరం మీడియాతో కౌశిక్ రెడ్డి తీరుపై నిప్పులు జరిగిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ దళిత జనోద్దారకునిగా ఫోజులు కొడుతున్న కౌశిక్ రెడ్డి గతంలో తాను ఎమ్మెల్సీగా కొనసాగిన సమయంలో దళితులను నయవంచనకు గురి చేసే విధంగా రెండవ విడత దళిత బంధు నిధులను ఆపించి దళితులను అవహేళన చేసిన దుర్మార్గపు వ్యక్తిత్వం కలిగిన కౌశిక్ రెడ్డి నేడు దళితుల పట్ల కపట ప్రేమను చూపిస్తూ దళితుల సంక్షేమం కోసం నేను తప్ప తెలంగాణ రాష్ట్రంలో మరెవ్వరు పాటుపడరు అనే విధంగా వ్యవహరించడం పై నియోజకవర్గంలోని ప్రజలందరూ చీదరించుకున్న స్థానిక ఎమ్మెల్యేకౌశిక్ రెడ్డికి సిగ్గు శరం లేకపోవడం కడు దురదృష్టకరం అని ఎమ్మెల్సీ బల్మూరు వెంకట నరసింహారావు కౌశిక్ రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు .బుధవారం రోజు జమ్మికుంట పట్టణంలోని వివిధ శుభకార్యాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బల్మూరికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో ఘన స్వాగతం పలికారు .మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఇందు గార్డెన్స్ లో శనిగరపు తిరుపతి కుమార్తె వివాహానికి హాజరై అనంతరం టీ టైమ్స్ లో తేనీరు సేవించిన అనంతరం మీడియాతో



మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తీరును తూర్పారబట్టారు .

**ఉనికిని కాపాడుకోవడానికి కౌశిక్ రెడ్డి పాకులాట ....**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక కుడిదిలో పడిన ఎలుక చందంగా కౌశిక్ రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడం కోసం పాకులాడుతున్నారని ,నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి బిఆర్ఎస్ పెద్దల ఆశీర్వాదం కోసం ఓట్లు వేసి గెలిపించిన హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల మనోభావాలను తాకట్టు పెట్టే విధంగా కేసిఆర్ ,కేటీఆర్ కుటుంబం పాద సేవ చేసుకుంటూ ఇష్టం వచ్చినప్పుడు ,ఇష్టం వచ్చినట్లుగా ప్రేలాపనలు పేలుతూ నియోజకవర్గ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాడని ఇకనైనా కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆపకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్యాంటు ఊడబీకి పందిరి వేస్తారని కౌశిక్ రెడ్డి తీరుపై తీవ్రంగా దుయ్యబట్టారు .కాంగ్రెస్ పార్టీ దళితుల పట్ల నిబద్ధతతో వారికి రావలసిన దళిత బంధు నిధులను అతి త్వరలోనే మంజూరు చేసి దళితుల శ్రేయస్సు కోసం పాటుపడే విధంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ఎప్పటికప్పుడు జిల్లా మంత్రులతో మమేకమవుతూ ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళుతున్నారని ,ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ఓర్వలేనితనంతో కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతోఅవాకుల చవాకులు పేలుతున్నారని ఇకనైనా కౌశిక్ రెడ్డి తీరుమారకపోతే నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి మనగాడే ప్రశ్నార్థకంగా మారుతుందని తీవ్రంగా హెచ్చరించారు

**అధిష్టానం ఆదేశిస్తే నియోజకవర్గంలో పునరాగామనం చేస్తా ....**

ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షున్నిగా ఉన్న సమయంలో అధిష్టానం ఆదేశానుసారం హుజురాబాద్ నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేశానని ,అప్పుడు ఉన్న పరిస్థితులదృష్ట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అప్పుడు ఇప్పుడు పార్టీ కోసం సామాన్య కార్యకర్తలాగా ఎల్లవేళలా పార్టీ శ్రేయస్సు కోసం పనిచేస్తానని ,స్థానికంగా ఉన్న ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను నా కుటుంబ సభ్యులుగా భావించి పార్టీ అధిష్టానం ఆదేశిస్తే నియోజకవర్గ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నానని ,అలసట లేకుండా పని చేస్తున్న మా ప్రణవ్ బాబుకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కుటుంబం తరఫున మేమందరం అండగా ఉండి పార్టీ శ్రేయస్సుకోసం ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంతన లేకుండా పాటుపడతామని బల్మురు వెంకట అన్నారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్

నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక): జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ పకద్బందీగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులు, రైస్‌మిల్లర్లు, పాత్రికేయులతో వేర్వేరుగా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం ధాన్యాన్ని గుర్తించడంలో జాగ్రత్త వహించాలని, సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేసి 48 గం?ల లోగా సంబంధిత రైతు ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ శాతం, తాలు, తరుగు లేకుండా చూసుకోవాలని, నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వరి కోత సమయంలో పూర్తి కోత దశకు వచ్చిన తరువాత హార్వెస్టర్‌లో ఆర్.పి.ఎం. 18 నుండి 20తో కోత చేయాలని, కోత సమయంలో బ్లోయర్ పని చేస్తూ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట అంచనా దిగుబడి రావడం జరుగుతుందని, తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 19.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరుకోగా 14.50 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో సన్నరకం 3.44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, సన్నరకం ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైస్‌మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా అందించడం జరుగుతుందని, నిర్ధేశిత లక్ష్యానికి అనుగుణంగా రైస్‌మిల్లులు పని చేయాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహించిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం.ఆర్. ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్‌మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైస్‌మిల్లులలో ధాన్యం నిల్వ చేసే అవకాశం లేనప్పుడు ఇంటర్మీడియట్ గోదాములను వినియోగించుకోవాలని, పౌర సరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైస్‌మిల్లులలో ఎ-2, బి రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వెదర్ ఫోర్‌కాస్ట్ అప్లికేషన్ ద్వారా వాతావరణ సమాచారాన్ని రైతులకు అందించి అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, కొనుగోలు






సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. సరిహద్దులలో చెక్‌పోస్టుల వద్ద ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 303 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, 3.29 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 3 వేల 550 మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు చేరుకుందని, 1 వేయి 241 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వరి కోతలో హార్వెస్టర్లు నిబంధనల ప్రకారం పని చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్‌మిల్లర్లు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "నారాయణ ప్రీమియర్ లిగ్" సంబరాలు



శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 20, తెలంగాణ పత్రిక. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయని నారాయణ పాఠశాలల తెలంగాణా జీయం గోపాల్ రెడ్డి అన్నారు. సనత్ నగర్ క్రీడాప్రాంగణంలో జరిగిన నారాయణ ఎస్ ఆర్ నగర్ జోనల్ స్థాయి క్రీడలకు సనత్ నగర్ కార్పోరేటర్ లక్ష్మి బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఏజియం శ్రీనివాస రెడ్డి మాటాడుతూ బాల్య దశ నుండే పిల్లలో క్రీడల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పోటీలలో ఎస్ ఆర్ నగర్ నారాయణ పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ క్రీడా కౌశలాన్ని ప్రదర్శించి విజేతలుగ నిలిచారు. ఈ క్రీడోత్సవంలో ఆర్ ఐ మాధవరెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణ, ఎఓ అఖిల్, అకాడమిక్ డీన్ రేశామమ మరియు పిఇటీ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ మండలంలోని అనంతరావుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణరావు రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బుధవారం లక్ష్మణరావును పరామర్శించారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండం మధు, స్థానిక తాజా మాజీ సర్పంచ్ మహేందర్ తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్న జిల్లా గ్రంధాలయం

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 :సూర్యాపేట జిల్లా గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉద్యోగం సాధించడానికి అండగా నిలుస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా గ్రంథాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. ధనిక, బీద తేడా లేకుండా గ్రంథాలయం అందరికి సేవలను అందిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేస్తున్నారని, పిల్లలు ఉద్యోగం సాధించినప్పుడు తల్లిదండ్రులు పొందే ఆనందం మాటలలో చెప్పలేమని ఆయన అన్నారు.జిల్లా గ్రంథాలయం నందు నిరుద్యోగ యువతకు అవసరమైన పుస్తకాలతో పాటు వారికి సౌకర్యాలు కల్పిస్తున్న గ్రంధాలయ ఇంఛార్జ్ శ్యామ్ సుందర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.రోజుకు 12 గంటల పాటు జిల్లా గ్రంథాలయంలో చదివి నిరుద్యోగ యువత ఇటీవల 36 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, వారందరికి అభినందనలు తెలియజేస్తూ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సెక్రటరీ బాలమ్మ, ఇంఛార్జ్ శ్యామ్ సుందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరుగు కోటేశ్వరి, పొనుగోటి నిర్మల, ఎన్ సి రోజా, విశ్రాంత లైబ్రేరియన్ వెంకట్, నాగేశ్వరరావు, బాలాజి నాయక్, రంగారావు, శ్రవణ్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సంఘ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.

హుజురాబాద్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)ఇటీవల ప్రమాదవశత్తు మృతి చెందిన శివకుమార్ కుటుంబాన్ని అతని సహా ఉద్యోగులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల ఉప్పల్ సమీపంలో రైలు ప్రమాదంలో మృతి చెందిన సంఘ్ ఉద్యోగి శివకుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈనెల 15న శివకుమార్ మృతిచెందగా మంగళవారం మృతుడి స్వగ్రామం మల్కాపల్లి గ్రామానికి వెళ్లిన సహా ఉద్యోగులు సంఘ్ సభ్యులు మృతుడి భార్య జ్యోతి కి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శివకుమార్ మృతి బాధాకరమని భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా సంఘ్ అండగా ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడేది కేవలం సంఘ్ మాత్రమే అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్




యూనియన్ నాయకులు సభ్యులు డిప్యూటీ డిఎస్ చింతా మురళి సిడబ్ల్యుసి సభ్యులు వెంకటనారాయణ జమ్మికుంట బ్రాంచ్ సెక్రటరీ నర్సింగరావు, చైర్మన్ ఎన్ రవి, వర్కింగ్ చైర్మన్ హరిబాబు, అసిస్టెంట్ సెక్రటరీ లు ఓ రాజకుమార్, జి సంతోష్, కాజీపేట ఆపరేటింగ్ బ్రాంచ్ సెక్రటరీ ముస్తాక్ హుస్సేన్ తో పాటు అసిస్టెంట్ హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న రూపం ఓంకార మహెూత్సవం



కొమురవెల్లి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక):మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తిక దినోత్సవ వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం మహా మండపంలో ఓంకార మహెూత్సవ రూపంలో తిలకింప చేశారు. ఉత్సవమూర్తుల విగ్రహాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## నూతన టెండర్లను పిలవడంలో అధికారులు నిర్లక్ష్యం



మందమర్రి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ గడువు ముగిసి నెల కావస్తున్న కొత్త టెండర్ పిలవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విధులు లేక కార్మికులు ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు సింగరేణి ఆస్తులను కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్న, వారి టెండర్లను పిలవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. దీనినే నమ్ముకొని 48 మంది కార్మికులు, వారి కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. అక్టోబర్ 27న టెండర్ ముగిసిన ఇప్పటివరకు కొత్త టెండర్ పై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో కార్మికుల భయాందోళనలు గురవుతున్నారన్నారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా స్పందించి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ పిలిచి, కార్మికులందరిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు వికాస్, సంపత్, శ్రీధర్, మల్లేష్, రమేష్, గోపాల్, దినేష్, శ్రీనివాస్, మహేష్, బిక్షపతి, శంకర్, కే శ్రీనివాస్, కృష్ణ కాంత్, తిరుపతి లు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మండలవిద్యాదికారి ప్రవీణ్ బాబు

దుబ్బాక ప్రతినిధి,నవంబర్20 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ బాబు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల చదువు,కనీస వసతులను పర్యవేక్షించి విద్యార్థుల,ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. పాఠశాల పరిసరాలు,తరగతి గదులను సందర్శించారు. విద్యార్థుల జ్ఞానాన్ని, పెంపొందించానికి, భవిష్యత్తుకు అవసరమయ్యే పఠనము,పాఠశాలగ్రంథాలయం,గణితం,సైన్సు,ఆంగ్ల మాధ్యమం, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన పుస్తకాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు.పాఠశాలలోని మూత్రశాలలు,పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుపి.రవిందర్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బండకేసి కొట్టిన బుద్ధి రాలే ఎర్రబెల్లి

## : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి.ప్రజలు బండకేసి కొట్టిన బుద్ధి రాలే ఎర్రబెల్లి కెసిఆర్ చేసిన పాపాలని ఒక్కొక్కటిగా కడిగేస్తున్నాం.. తుపాకి రాముని తలపించేది కేసీఆర్.. గంజాయి మొక్క ఎవరు ప్రజలు 2023 ఎన్నికల్లో గుర్తించారు.. మీ తీరు మారకపోతే ప్రజలు మరలా బుద్ధి చెప్తారు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సోనియా రాహుల్ గాంధీ ఆశీస్సుల తోనే నాయకులు రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు, మంత్రివర్గ విస్తరణ పై మాట్లాడే అర్హత ఎర్రబెల్లి దయాకర్ రావు మీకు లేదు, తెలంగాణ కోసం పోరాడని ఉద్యమ ద్రోహులే మీ మంత్రివర్గంలో పనిచేశారు. కానీ మా ప్రభుత్వం లో అన్ని సామాజిక వర్గాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి వర్గంలో ప్రాధాన్యత నిచ్చింది.కేసీఆర్ కేటీఆర్ దయాకర్ రావు అంత బ్రోకర్లు ప్రపంచంలో ఎవరు లేరు, 15 ఏళ్లుగా ప్రజలను పిల్చుకుతున్న రాక్షసుడిని ఒక్కసారి పాలకుర్తి ప్రజలే పాతర వేశారు, ఎప్పుడు వచ్చావు అన్నది ముఖ్యం కాదు బుల్లెట్ దిగిందా లేదా అన్నదే ముఖ్యం, ఏడుసార్లు గెలిచిన నీకు కేసీఆర్ కాళ్ళు పట్టుకుంటుంటేనే మంత్రి పదవి ఇచ్చారు, కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీని నామరూపాలు లేకుండా కాలగర్భంలో కలిపిన చరిత్ర నిది.రేవంత్ రెడ్డి ఒక్కసారి గెలిచే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీశులతో రాష్ట్రానికి అధిపతి అయ్యాడు.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన జరుగు తున్న సమయంలో పాలకుర్తిలో సభ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను పోలీసులతో కొట్టించిన నీచ చరిత్ర నీది నువ్వా మాట్లాడేది, తెలంగాణ సాధనలో ఉండి పోరాటం శూన్యం నీ సొంత లాభం కోసమే టిడిపి పార్టీని మోసం చేసి కెసిఆర్ కాళ్ళకాడ ఎమ్మెల్యేలను అంగడి పశువుల అమ్ముకున్న దిన చరిత్ర మీది.. రాహుల్ గాంధీని, సోనియా గాంధీని, సీఎం రేవంత్ రెడ్డిని, విమర్శించే స్థాయి నీకు లేదు తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో కేసీఆర్ ను విమర్శించిన ఎర్రబెల్లి ఇప్పుడు కేసీఆర్ ను మెచ్చుకోవడం విడ్డూరంగా ఉంది.అధికార దాహం కోసమే పాకులాట తెలంగాణ సాధన ఉద్యమంలో 1200 మందిని పొట్టన పెట్టుకున్న ఘనత కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావులది 10 ఏళ్లుగా కాలోజి కలాక్షత్రాన్ని ఎందుకు పూర్తి చేయలేదు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ కారులను కించపరిచిన చరిత్ర ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసు, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వడ్డీలు చెల్లించుకుంటూ సంక్షేమాలకు ప్రాధాన్య ఇస్తున్నాం, శ్రీనిధి డబ్బులతో మహిళలను మోసం చేసిన చరిత్ర నీది కాదా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రాధాన్యత నియమిస్తున్నాం, స్థానికేతడు మోసం చేస్తే పొలిమేరలు దాటేవరకు తరిమికొట్టాలి స్థానికుడు మోసం చేస్తే పొలోమీరలోనే బొంద పెట్టాలని ఆలోచన నినాదాన్ని ప్రజలు ఆచరించి మిమ్మల్ని బొంద పెట్టారు, బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది చరిత్రను తెలుసుకొని మాట్లాడాలి తప్ప చరిత్రను మరచి మాట్లాడ కూడదని ఎర్రబెల్లి మీద మండి పడ్డారు. ఈ సమావేశంలో బ్లాక్ ఆదయక్షులు, వివిధ మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

## ధాన్యాన్ని విక్రయించిన రెండు రోజుల్లో

# రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

**- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.. కొనుగోలు సెంటర్లలోనే వడ్లకు మద్దతు ధర..- చిగురుమామిడి కొనుగోలు సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్..-సన్నవరి పంటకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచన...**





చిగురుమామిడి,నవంబర్ 20(తెలంగాణ పత్రిక):రైతులు కష్టించి పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ 2320రూపాయల మద్దతు ధరను పొందాలని,ధాన్యం విక్రయించిన రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమా చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్,కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి వరి ధాన్యం సేంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సెంటర్ వద్ద ఉన్న వరి ధాన్యాన్ని మ్యాచర్ బాక్స్ ద్వారా తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి సన్న వడ్లను గురించి అడిగి తెలుసుకున్నారు.రైతులు పెద్ద మొత్తంలో సన్న వడ్లు వండిస్తేనే ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యంను ప్రభుత్వం అందిస్తుందని రైతులు సహాకరించాలని పేర్కొన్నారు. రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని దాళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు సేంటర్లలో ఏలాంటి మోసాలకు తావులేదని వారు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు 5వందల బోనస్ సైతం ఇస్తుందని రైతులు ఎక్కువ మొత్తంలో సన్న వడ్లను పండించాలని సూచించారు. సేంటర్ వద్ద రైతులకు హెల్ప్ నెంబర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అదేశించారు.సేంటర్ నుండి 7వేల 241క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కోనుగోలు చేసి రైతులకు మంచి సేవలు అందించి రైతుల మెప్పు పొందినందుకుగాను ఐకేపీ సంఘాల సభ్యులైన పెనుకుల మంజుల,కోనేటి స్వప్న, బట్టు మాధవిలను శాలువ కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా శాఖర అధికారి రామానుజాచారి, తహశీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడివో బాసం మధుసుధన్,శ్రీకాంత్, డిపి ఎమ్ ప్రవీణ్, డిటిసీఎస్ ఖాజా, ఎస్ ఎమ్ రాజేష్, ఏపీఎమ్ మట్టెల సంపత్, సీసీలు దెంచనోజు సత్యానారాయణ,వెంకటమల్లు, రైతులు,హామాలి కార్మికులు,మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# సింగరేణి తోనే కోల్ బెల్ట్ ప్రాంతానికి మనుగడ

## సిపిఎం సంతకాల సేకరణకు విశేష స్పందన





మందమర్రి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):- సింగరేణి తోనే కోల్ బెల్ట్ ప్రాంతానికి మనుగడ ఉంటుందని, బొగ్గు గనుల వేలంపాటలను రద్దుచేసి, సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్న సంతకాల సేకరణకు ఈ ప్రాంత ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ లు తెలిపారు. సింగరేణి పరిరక్షణకై సిపిఎం చేస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు బుధవారం ఏరియాలోని సివిక్ కార్మికుల అడ్డాలో, మార్కెట్ ఏరియా, వివిధ బస్తీల్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ప్రాంతంలో వివిధ వృత్తులు, పనులు, వ్యాపారాలు, కూలి పనులు చేసుకుంటున్న వేలాది కుటుంబాలు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న బొగ్గు బ్లాకుల వేలంపాట మూలంగా భవిష్యత్తులో రోడ్డుపాలు కావడం జరగబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అనేక బొగ్గు గనులు, విభాగాలు మూతపడడంతో కోల్ బెల్ట్ ప్రాంతం మనగాడకే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. హిందువుల కోసమే పని చేస్తున్నామని చెప్పుకుంటున్న బిజెపి మోడీ ప్రభుత్వం ఈ ప్రాంతంలో వేలాది మంది ఉన్న హిందువుల వారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ బొగ్గు గనులు మూతపడి, కార్మికులతో పాటు వేలాది మంది ప్రజల ఉపాధి పోతుందని, కోల్ బెల్ట్ ప్రాంతమంతా జన సంచారం లేని ప్రాంతాలుగా, బ్రతుకుతెరువులేని ప్రాంతాలుగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కాస్త బతుకుదెరువును సైతం లేకుండా చేయడం కోసం బొగ్గు గనుల వేలంపాట పేరుతో కార్పొరేట్ సంస్థల అధిపతులైన అధాని, అంబానీ లకు కట్టబెట్టడం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తు న్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బొంద పెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇదే కొనసాగితే కోల్ బెల్ట్ ప్రాంతంలో వివిధ వ్యాపారులు, పనులు చేసుకుంటు బతుకుతున్న వారి జీవితాలు ఆగమ్య గోచరంగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతము అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వేలం పాట రద్దు చేయాలని, సింగరేణికి బొగ్గు గనులు ఇవ్వాలని మాట్లాడలేదని విమర్శించారు. వీరి వైఖరి చూస్తుంటే బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వేరైనా ఒకే ఎజెండాతో పనిచేస్తునచనట్లుగా కనిపిస్తుందన్నారు. ప్రజలు, కార్మికులు పార్టీల వైఖరిని ఎండగట్టాలని, ప్రతి బొగ్గు గనులను సింగరేణికే ఇచ్చే విధంగా పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రానికి ఏం చేశారని ఈ విజయోత్సవ సభలు

## - గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఏం చేశారని ఈ విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారో ప్రజలకు చెప్పాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ అబద్ధపు అసత్యపు ప్రచారాలతో ప్రజలకు ఇచ్చిన అమలు కానీ హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. అనేక హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్యూర్ అయిందని వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుకాని ఆరు గ్యారంటీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ పేరుతో రైతులపై అక్రమ కేసులు పెడుతున్నందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు, రైతులను రుణమాఫీ ఎగ్గొట్టినందుకా, పెన్షన్లు 4000 పెంచుతామని చెప్పి తప్పినందుకా, ఆడబిడ్డలకు మహాలక్ష్మి ద్వారా 2500 రూపాయలు ఇస్తామని చెప్పి తప్పినందుకా, అదేవిధంగా చదువుకున్న ప్రతి ఆడబిడ్డకు స్కూటీలు ఇస్తామని చెప్పి మాట తప్పినందుకా, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం ఇస్తామని చెప్పి మర్చిపోయినందుకా, రైతులకు రైతు భరోసా రైతుబంధు ఎగ్గొట్టినందుకకా, 20 ఏళ్ల కింద నిర్మించుకున్న ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్నందుకా, విద్యార్థులకు స్కాలర్షిప్లు 2000 కోట్ల రూపాయలు ఇవ్వనందుకా, చదువుకున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా, పల్లెలను ఆర్థికంగా దివాలా తీయిస్తున్నందుకా ఎందుకు విజయోత్సవ సభలు నిర్వహించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. కేసిఆర్ పదేండ్ల పరిపాలన కాలంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా పురోగమించిందని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ అసమర్థత వలన తెలంగాణ రాష్ట్రం తిరోగమనడం బాట పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు విద్యార్థులు రైతులు మహిళలు ఉద్యోగ సంఘాలు రేవంత్ రెడ్డి అసమర్థ నిర్ణయాల వలన రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు నిరసనలు చేపడుతున్నారని వంటే ప్రతాప్ రెడ్డి అన్నారు. గత పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం లోని పల్లెలు సబ్బండ వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యారని అన్నారు. ఏ ఊరికి వెళ్ళిన కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమం కనపడుతుందన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా అని అన్నారు. కేసీఆర్ ఒక మహా వృక్షమని ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో ప్రతి ఇంటిలో కేసీఆర్ ఆనవాళు కనిపిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలతో తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. కానీ కొందరు అసమర్థ కాంగ్రెస్ మంత్రులు ముఖ్యమంత్రి అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. భవిష్యత్ తరాలకు కేసీఆర్ మిషన్ కాకతీయ పేరుతో ప్రతి నీటి బిందువును ఒడిసిపెట్టి తెలంగాణ పొలాలను పచ్చనిమాగానిగా మలిచారని అన్నారు. అంతే కాకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించారన్నారు. ఇలాంటి ఆనవాళ్లను తుడిపేస్తామన్న రేవంత్ రెడ్డిని వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం వెలుగులు విరజిమ్మి కళ్ళు మైమరిచేలా దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం తప్ప ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. దీనికోసం విజయోత్సవలు జరుపుతున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రతాప్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి.

## ..బీజేపి మైనారిటీ మోర్చా నాయకుడు ఎండీ నయీమ్ డిమాండ్



రాజేంద్ర నగర్ ప్రతినిధి, నవంబర్ 20, తెలంగాణ పత్రిక.. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ల నిధులను విడుదల చేయాలని బీజేపి మైనారిటీ మోర్చా నాయకుడు ఎండీ నయీమ్(అడ్వకేట్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిధులు విడుదల జాప్యంతో పేద మధ్యతరగతి విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పదే పదే చెబుతున్నారని, ఐదు వేల తొమ్మిది వందల కోట్లకు పైగా బకాయిలను పెండింగ్లో ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర సర్కారు పేద విద్యార్థుల పట్ల కక్ష సాధిస్తోందని,వారి జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, సెమిస్టార్ వైజూగా ఫీజు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని కలశాల యాజమాన్యం విద్యార్థులను వేధిస్తున్నారు, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తోందన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత నిచ్చిన తోటి స్నేహితులు

## -.1999-2000 ఎస్ఎస్ సి బ్యాచ్ స్నేహితులు

## - బాధిత కుటుంబాన్ని ప్రజా ప్రతినిధులు నాయకులుఆదుకోవాలి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్20 (తెలంగాణ పత్రిక): దుబ్బాక మండలం రాజక్కపేట మధిర గ్రామం ఎల్లాపూర్ కు చెందిన జిల్లెల్ల రాజెల్లు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతునికి భార్య ఒక కూతురు ఉన్నారు.మృతుని ఎస్ఎస్ సి (1999-2000) బ్యాచ్ స్నేహితులు ఈ విషయం తెలుసుకొని చేయి చేయి కలుపుకొని మంచి మనసుతో తలా కొంత డబ్బులు జమచేసుకొని బుదవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూపాయలు 25000/- అందిచి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్సి స్నేహితులు మాట్లాడుతూ రాజెల్లు మరణం చాలా బాధాకరమన్నారు. కుటుంబానికి ఒక పెద్ద దిక్కన్నారు.ఆ కుటుంబానికి భాధ తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొరివి శ్రీనివాస్, బాల్ రెడ్డీ, శ్రీనివాస్ రెడ్డి, చెవిటి రాజయ్య, ఇలిటం బాల్ రెడ్డీ, పిన్నోజి చైతన్య పాల్గొన్నారు. మంచి మనసున్న మహారాజులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయారు మృతునికి పాప(7)సం.ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల అధినేతలు, వివిధ పార్టీల నాయకులు, మంచి మనసుతో ఆ కుటుంబానికి ఆర్థిక సాహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# కోల్ ఇండియాలో ఏరియా ఖ్యాతిని చాటాలి




మందమర్రి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):-ఏరియా క్రీడాకారులు, కల్చరల్ కళాకారులు కోలిండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి ఏరియా ఖ్యాతిని చాటేలా చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఏరియా ఏజీఎం వెంకటరమణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు తెలిపారు. ఏరియా వర్క్ షాప్ లో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ పిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ అధ్యక్షతన స్పోర్ట్స్, బాడీ బిల్డింగ్, కల్చరల్ మీట్ లో కంపెనీ స్థాయిలో పాల్గొని, ప్రథమ బహుమతి సాధించి, కోల్ ఇండియాకు ఎంపికైన వర్క్ షాప్ లోని ఉద్యోగులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఏజీఎం వెంకటరమణ, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాడీ బిల్డింగ్ లో కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించిన బత్తుల వెంకటస్వామి ని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. అదేవిధంగా కల్చరల్ వింగ్లో ఆర్కెస్ట్రాలో నైపుణ్యం ప్రదర్శించి, కంపెనీ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి, కోలిండియాకు ఎంపికైన దేవిడ్సన్ అండ్ బృందం సభ్యులైన సాధనవేణి ప్రభాకర్, హేమంత్ కుమార్, ఎగెట్టి రాజేశ్వరరావు, బాల్ బ్యాడ్మింటన్ లో ప్రథమ బహుమతి సాధించిన పెద్దపల్లి బానయ్య లతో పాటు కల్చరల్ టీం మేనేజర్, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లను, వెయిట్ లిఫ్టింగ్ కెప్టెన్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణ, సత్యనారాయణ లు మాట్లాడుతూ, క్రీడలు, కల్చరల్ కార్యక్రమాలు ఆరోగ్యానికి, ఆనందానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. సింగరేణిలో క్రీడలకు, కల్చరల్ కళాకారులను సింగరేణి యాజమాన్యం ప్రోత్సహించి, సహకరిస్తుందని, ఏ ప్రభుత్వ రంగ సంస్థలలో ఇలాంటి ఆనవాయితీ లేదన్నారు. సింగరేణి మాత్రమే వీటిని ప్రోత్సహిస్తూ, సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ డివైజియం కృష్ణారెడ్డి, ఇంజనీర్లు శంకర మూర్తి, సత్య గౌడ్, నాగుల శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ తోట వెంకటస్వామి, వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంఘ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



హుజురాబాద్ నవంబర్ 20 (తెలంగాణ పత్రిక)ఇటీవల ప్రమాదవశత్తు మృతి చెందిన శివకుమార్ కుటుంబాన్ని అతని సహా ఉద్యోగులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల ఉప్పల్ సమీపంలో రైలు ప్రమాదంలో మృతి చెందిన సంఘ్ ఉద్యోగి శివకుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందె. ఈనెల 15న శివకుమార్ మృతిచెందగా మంగళవారం మృతుడి స్వగ్రామం మల్కాపల్లి గ్రామానికి వెళ్లిన సహా ఉద్యోగులు సంఘ్ సభ్యులు మృతుడి భార్య జ్యోతి కి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శివకుమార్ మృతి బాధాకరమని భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా సంఘ్ అండగా ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడేది కేవలం సంఘ్ మాత్రమే అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు సభ్యులు డిప్యూటీ డిఎస్ చింతా మురళి సిడబ్ల్యుసి సభ్యులు వెంకటనారాయణ జమ్మికుంట బ్రాంచ్ సెక్రటరీ నర్సింగరావు, చైర్మన్ ఎన్ రవి, వర్కింగ్ చైర్మన్ హరిబాబు, అసిస్టెంట్ సెక్రటరీ లు ఓ రాజకుమార్, జి సంతోష్, కాజీపేట ఆపరేటింగ్ బ్రాంచ్ సెక్రటరీ ముస్తాఖ్ హుస్సేన్ తో పాటు అసిస్టెంట్ హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

నస్పూర్, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక): నస్పూర్ మున్సిపాలిటీ లోని 8వ వార్డ్ సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. నరేంద్ర మోడీ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై సభ్యత్వానికి ప్రజలందరూ స్థానికులంగా సభ్యత్వ నమోదు చేసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్రె చక్రవర్తి, ఎక్స్ ఎంపిటిసి అగు మల్లేష్, బూత్ అధ్యక్షుడు దూటా కిరణ్, 9వ వార్డు అధ్యక్షుడు అజయ్, బూత్ అధ్యక్షుడు చెన్నం నితిన్, బూత్ ప్రధాన కార్యదర్శి సాత్విక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సూరయ్య కన్నుమూత బాధాకరం.. మాజీ ఎంపీ కవిత



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 20:బి ఆర్ఎస్ నాయకుడు ఓరుగంటి సూరయ్య ఆకస్మిక అస్తమయం పార్టీకి,కుటుంబానికి తీరని లోటని, తీవ్ర బాధాకరమని మాజీ ఎంపీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత విచారం వ్యక్తం చేశారు. ఇటీవల సూరయ్య గుండెపోటుతో కన్నుమూశాడని తెలుసుకున్న కవిత బుధవారం ఇనుగుర్తి ఆయన స్వగృహానికి వచ్చి సూరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యవచనాలు చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆమె వెంట పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్, నాయకులు బొబ్బిలి మహేందర్ రెడ్డి,గండు నాగన్న గౌడ్,మలిశెట్టి రవి, గుండ్రపల్లి దేవేందర్,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## జీప్ సూరయ్యకు కార్ యూనియన్ నివాళి..




( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 20:మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన జీప్(ఓరుగంటి)సూరయ్య ఇటీవల తన కారులో భక్తులను వేములవాడకు కిరాయికి తీసుకు వెళ్లి జీప్ లోనే గుండెపోటుతో కన్ను మూశాడు. మండలానికి చెందిన లక్ష్మీనరసింహస్వామి కార్ యూనియన్ ఓనర్లు-డ్రైవర్లు బుధవారం సూరయ్య ఇంటికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయనతో వారికి ఉన్న సాన్నిహిత్యాన్న,చనువును గుర్తుకు తెచ్చుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన కుటుంబానికి రూ.15,000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు డ్రైవర్లు అచ్చిరెడ్డి అజయ్ జె డి,శోభన్, రహీం,బండి సంతు,చంద్ర శీను గంజి రమేష్ రెడ్డి హరిచంద్ కొనకటి నాగరాజు పవన్ చింటూ కార్తీక్ నబి రాము అశోక్ ప్రవీణ్ మంచాల అశోక్ రంజిత్ హరికృష్ణ రాజ్ కుమార్ సురేష్ ప్రభాకర్ చారి పూజారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి



భీమారం, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):జైపూర్ మండలం రసూలపల్లి గ్రామానికి చెందిన ఆకుదారి మల్లేష్, వయస్సు 28 సంవత్సరాలు వృత్తి స్కూల్ బస్సు డ్రైవర్ ను బుధవారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో భీమారం గ్రామంలోని ఉప్పల బొగూడ దగ్గర ఏపీ28ఈబి 8595 నెంబర్ గల కారు డ్రైవర్ ను ఢీకొట్టి పారిపోగా మల్లేష్ మృతి చెందాడు . మృతుడి తల్లీ ఆకుదారి రాజు పిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్ తెలిపారు.

## సీఎం సభకు తరలి వెళ్ళిన పార్టీ కార్యకర్తలు

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు బుధవారం వెళ్లారు సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి రెండు వేల మందితో మండల కేంద్రంనుండి తరలి వెళ్లడం జరుగుతుందన్నారు 9వ ప్యాకేజీ గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు పథకాలు ఆదరణ పై ప్రజలు స్వచ్ఛందంగా కదలిరావడం జరిగిందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాట రామ్ రెడ్డి కిసా నుజిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి నరసింహ రెడ్డి డైరెక్టర్లు గంట చిన్న లక్ష్మి షేక్ గౌస్ లింగం గౌడ్ సుధాకర్ గౌడ్, కొండాపురం బాల్ రెడ్డి దేవేందర్ తో పాటు అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు యువకులు ఈ యొక్క కార్యక్రమంలోపాల్గొన్నారు

# పోతన మాత్యుల నివాస ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## -రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు వెల్లడి

పాలకుర్తి నవంబర్ 20 (తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం లోని బమ్మెర గ్రామాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పర్యాటకశాఖ చైర్మన్ రమేష్ రెడ్డి పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి లతో కలిసి మంత్రి భక్త పోతన నివాస స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ముందుగా మంత్రికి పూల బోకేతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం మంత్రి పోతన మాత్యుల నివాస ప్రాంతంలో చేపట్టిన ఆ పోతన సమాధి, వినియోగించిన బావి, ఆడిటోరియం, ఫుడ్ కోర్టు వంటి పలు అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు. ఫుడ్ కోర్ట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...పోతన నివాస ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరుస్తామన్నారు. 2017- 18 సంవత్సరంలో పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం పాలకుర్తిలో కాకతీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్కి సోమనాథుని దేవాలయం, వల్మిడి సీతారామచంద్రస్వామి దేవాలయం తో పాటు బొమ్మెర గ్రామంలో పోతన నివాస ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. వీటితోపాటు పుట్టుపూర్వోత్తరాలు తెలిపే విధంగా పోతన నివాస ప్రాంతంలో అక్షరాభ్యాసం హాలు సరస్వతి దేవి విగ్రహం, పోతన మాత్యుని విగ్రహం లను ఏర్పాటు చేస్తామన్నారు. పోతన బావి పక్కనే చెక్ డ్యాం నిర్మాణం కూడా చేపడతామన్నారు. ఈ ప్రాంతాన్ని సుందరంగా



తీర్చిదిద్దుతామని, విద్యుద్దీకరణ చేపడతామని తెలిపారు. పర్యాటకులకు సౌకర్యాలను అందుబాటులో తెచ్చేందుకు హరిత హొటల్ నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ట్రస్ట్ కు చెందిన పాపారావు, పాండురంగారావు, విద్యుత్ శాఖ ఎస్. ఈ వేణుమాధవ్ , పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, తాహసిల్దార్ శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ డి. ఈ. రాజేందర్ జిల్లా పంచాయతీ అధికారి స్వరూప జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



పాలకుర్తి,నవంబర్ 20 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో రాష్ట్ర ప్రొహిబిషన్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు రాక సందర్భంగా పోతన నివాసం ఉన్న ప్రాంతాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించి అక్కడ ఉన్న రైతులతో ముచ్చటించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సుడిగల కొమరయ్య మాట్లాడుతూ... ధాన్యం క్వింటా రూ.2300 లకు విక్రయించానని, క్వింటాకు 500 చొప్పున బోనస్ కూడా వచ్చిందని వివరించగా, రైతును రుణమాఫీ వర్తిచ్చిందా అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. అందుకు రైతు స్పందిస్తూ... రూ. 1,30,000 లు రుణమాఫీ పొందానని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే 18 వేల కోట్లు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్సీ అక్కడ ఉన్న రైతులకు తెలియజేశారు.మరో రైతు కోట శోభ తో మాట్లాడగా... మహిళా రైతు స్పందిస్తూ ప్రభుత్వ పనితీరు బాగుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులకు అండగా నిలిచారన్నారు.వ్యవసాయం దండుగ కాదని పండుగ అని నిరూపించా రన్నారు.

# టైప్ రైటింగ్,షార్ట్ హ్యాండ్ పరీక్షలపై అవగాహన

ఇబ్రహీంపట్నం,నవంబర్ 20(తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన రామయ్య టైపింగ్ ఇన్స్టిట్యూట్ లో విద్యార్థులకు టైపింగ్ పై అవగాహన కల్పించారు.బుధవారం నిర్వహించిన రామయ్య టైపింగ్ ఇన్స్టిట్యూట్ లో ప్రిన్సిపల్ జీ మహేష్ ఆధ్వర్యంలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు నిర్వహిస్తున్నటువంటి టైపు రైటింగ్,షార్ట్ హ్యాండ్ పరీక్షల గురించి ఆరుట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ స్టీవి నా సుప్రియ ఆధ్వర్యంలో 9,10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రస్తుతం ఈ కంప్యూటర్ యుగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నోటిఫికేషన్ లో టైపు రైటింగ్ యొక్క ఆవశ్యకత గురించి,టైపు రైటింగ్ సర్టిఫికెట్,సర్టిఫికెట్ తో ఉన్న ఉపయోగాలు,ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాల కల్పన గురించి వివరించడం జరిగింది.ఇందులో భాగంగా గత 15 సంవత్సరాల నుండి ఈ యొక్క ఇన్స్టిట్యూట్ నుండి టైప్ రైటింగ్,షార్ట్ హ్యాండ్ నేర్చుకున్నటువంటి ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని టైప్ రైటింగ్



నిర్వాహకులు జి మహేష్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కంప్యూటర్ టీచర్ రామలత, అనురాధ,రాజవర్ధన్ రెడ్డి,టైపు రైటింగ్ విద్యార్థులు శ్రీను,సాయికుమార్,భరత్ కుమార్,భవాని,శిరీష, మౌనిక,భార్గవి, చరణ్,రాహుల్,అనిల్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):- గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సెక్టోరల్ అధికారి సత్యనారాయణ మూర్తి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి మురళి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుండి గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాలలో మన ప్రాచీన చరిత్ర, మహనీయుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, ప్రపంచాన్ని నడిపిస్తున్న సైన్స్ కు సంబంధించిన పుస్తకాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చని, పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పత్రికలు, మెటీరియల్ ను వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమ నిర్వాహకులు అడిచర్ల సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ లో సింహగర్జన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




నస్పూర్, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక): మాలల సింహగర్జన వాల్ పోస్టర్లను చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. నస్పూర్ మున్సిపాలిటీ లోని శ్రీరాంపూర్ లో సిసిసి గెస్ట్ హౌస్ లో డిసెంబర్ 1వ హైదరాబాద్ ఫేరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ ను మంచిర్యాల జిల్లా లోని మాల మహానాడు ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా 30 లక్షల జనాభా మాలలు ఉన్నారని రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న మాలలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని, రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగి ఉన్నది మాలలే అని అన్నారు. మాలల ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం లక్షలాది మందితో ఈ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో సభలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాలలు భారీగా స్పందించి స్వచ్ఛందంగా తరలివచ్చి వాళ్ళ సత్తాను చాటారని, అదే విధంగా డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన చలో హైదరాబాద్ లో స్వచ్ఛందంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా లక్షలాదిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహించవద్దు మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్



మందమర్రి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):- మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని అందుగుల పేట గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ ని సందర్శించారు. ఆయన నర్సరీలో మొక్కల పెంపకం పటిష్టంగా చేపట్టి వాటిని సంరక్షించాలని, మొక్కలకు నీరు సమృద్ధిగా పట్టించాలని వన సేవక్ లను ఆదేశించారు.

## ..గంభీరావుపేట మండలంను అభివృద్ధి చేయండి..

### .. ముఖ్యమంత్రిని కోరిన మాజీ శాసనసభ్యులు అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన బహిరంగ సభలో పాల్గొనడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని సన్మానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కటకం మృత్యుంజయం ఈ సందర్భంగా కటకం మృత్యుంజయం ముఖ్యమంత్రిని గంభీరావుపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేశారు దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని మండలంలో అని రంగాలలో కృషి చేస్తానని తెలిపారని మృత్యుంజయం అన్నారు

## సెయింట్ సావియో హైస్కూల్లో మాక్ పోలింగ్ నిర్వహణ...




పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండల కేంద్రంలోని సెయింట్ సావియో హైస్కూల్లో పాఠశాలహెూ ప్రిన్సిపాల్ మొగుళ్ల రవీంద్రనాథ్హెూ ఆధ్వర్యంలో విద్యార్థులచే మాక్ పోలింగ్ ప్రక్రియ చేపట్టడం జరిగింది.స్కూల్ పపిల్ లీడర్ అభ్యర్థులుగా పాఠశాల నుంచి బి.అక్షర,జి.ప్రవీణ్, జె. జీవన్, ఎస్. కె.ఉమర్ పాష, జె.రోజా అభ్యర్థులుగా పోటీ చేశారు. వారిలో స్కూల్ పపిల్ లీడర్ జే.రోజా, అసిస్టెంట్ స్కూల్ పపిల్ లీడర్ ఎస్.కె.ఉమర్ గెలుపొందారని తెలిపారు. పోటీఎన్నికల ప్రక్రియ మొదలుకొని ఓటు వేసే విధానం వరకు ప్రతి ఒక్కటి విద్యార్థులు ప్రత్యక్షంగా చేసి అవగాహన పెంచుకున్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ ఆఫీసర్, ఏజెంట్స్ ఇలా ప్రత్యేకమైన పాత్రలు విద్యార్థులే స్వయంగా నిర్వహించారు.ఈ ఎన్నికల ప్రక్రియ అంతా సాంఘిక ఉపాధ్యాయులు అమీర్ సమక్షంలో జరిగింది. విద్యార్థులంతా చాలా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఎలక్షన్ నోటిఫికేషన్, నామినేషన్ ప్రక్రియ, స్కూటీని, గుర్తులు కేటాయించడం, ప్రచారం, ఓటింగ్ సరళి కౌంటింగ్ వంటి ప్రతి ఒక్కటి విద్యార్థులే స్వయంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్

నంగునూరు, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బూసి రెడ్డి నరోత్తంరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, మాజీ ఎంపీపీ వెంకట్ బుధవారం అంక్షాపూర్ గ్రామంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి కుటుంబ సభ్యులను, సీనియర్ జర్నలిస్ట్ నరోత్తం రెడ్డిని పరామర్శించి మరణించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మాజీ ఎంపిటిసిలు కంది రవీందర్ రెడ్డి, వెంకటస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోమ్మెర నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.



# పట్టణంలో సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 20 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని పి. యస్. ఆర్ బీడీ కాలనీలో బుధవారం కులగణన సర్వేను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాదర్ పరిశీలించారు. సర్వేకు వచ్చిన ఎన్యుమారెటర్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏన్యుమారెటర్ విఠల్, నాయకులు నార్ల ఉదయ్ పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

## మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల, పోనుగోడు మాజీ ఎంపీటీసీ బాధవత్ సోము తల్లి ఐలమ్మ, ఇటీవల స్వర్గస్థులైనారు. ఆమె చిత్ర పటానికి పూలు సమర్పించి,నివాళులు అర్పించిన మహబూబాబాద్ మాజీ ఎంపీ, భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత. మృతురాలి కుటుంబ సభ్యులకు గుండె ధైర్యాన్ని ఇచ్చి, మీ కుటుంబానికి అండగా ఉంటామని,అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమెతోపాటు మహబూబ్ పాషా, గూడూరు మండల భారాస నాయకులు ఆరె వీరన్న, జలగం సంపత్



రావు, నూకల సురేందర్ యాదవ్, వాంకుడోత్ కటర్ సింగ్, భానోత్ నర్సింహ నాయక్, ఎండి. రహీమ్ పాషా తదితరులు ఉన్నారు.

# మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్తు

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి-భద్రతా, బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (తెలంగాణ పత్రిక):- జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గురువారం సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు ఆసుపత్రుల శంకుస్థాపనకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. బుధవారం ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ తో కలిసి భద్రత, బందోబస్తు ఏర్పాట్లను, శంకుస్థాపన చేసే స్థలాన్ని, సభా వేదికను సందర్శించి, భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై సంబంధిత అధికారులతో చర్చించి, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీసు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, మంత్రుల పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోద్ రావు, ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ లు పాల్గొన్నారు.



# అరకొర వసతులు.. అవస్థల చదువులు



కొయ్యలగూడెం: బరకంపై కూర్చున్న వీరు కొయ్యలగూడెం మండలం పొంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థులు. ఈ పాఠశాలకు నాడు-నేడు రెండో విడతలో రూ.1.60 కోట్లతో 10 గదులు మంజూరు కాగా ఆ తరువాత వాటిని ఏడుకు కుదించారు. ప్రధాన నిర్మాణాలు పూర్తయినా ఇసుక, సిమెంటు సరఫరా సక్రమంగా లేక గదుల్లో చేయాల్సిన పనులు నిలిచిపోయాయి. అరకొర వసతుల మధ్య ఆ గదుల్లోనే టైల్స్ లేకుండా డెస్కులు వేసి బోధిస్తున్నారు. పక్కనే అసంపూర్తిగా ఉన్న ఆర్బీకే భవన శ్లాబు నిర్మాణం కింద ఆరో తరగతి నిర్వహిస్తున్నారు.
శిథిల భవనంలో..మండవల్లి మండలంలో
రూ.32.58 కోట్లతో 22 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి రెండున్నరేళ్లయినా ఒక్కటీ పూర్తి కాలేదు. చింతపాడు జడ్పీ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. వేరే దారి లేక శిథిల గదుల్లోనే విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ నెట్టుకొస్తున్నారు. కొయ్యలగూడెం గ్రామీణ, ఉంగుటూరు, జంగారెడ్డిగూడెం, మండవల్లి, న్యూస్‌టుడే: నాడు-నేడు రెండో విడతలో జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణాలు ఒక్కటంటే ఒక్కటీ పూర్తి కాలేదు.

# కానరాని చేప నారు ఉత్పత్తి

ఉంగుటూరు ఉంగుటూరు మండలం బాదంపూడిలోని మత్స్య కేంద్రం చేప నారు ఉత్పత్తి కేంద్రంగా ఉమ్మడి రాష్ట్రంలో పేరుగాంచింది. దీన్ని 1961లో 14.06 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. విశాల ప్రాంగణం, ఉత్పత్తికి అనువైన చెరువులతో జాతీయ, ఆర్అండ్‌బీ రహదారులకు చేరువగా ఉంది. మత్స్య సహకార సంఘాలు, ఆక్వా రైతులకు మార్కెట్ ధర కన్నా తక్కువకు చేప పిల్లలను విక్రయిస్తుండటంతో వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న కేంద్రం నిర్వహణ గాడి తప్పుతోంది. బాదంపూడి మత్స్య కేంద్రంలో ఏటా జూన్ నెలలో చేప నారు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈసారి జులై మొదటివారం వచ్చినా ప్రక్రియ ప్రారంభం కాలేదు. తొలుత చేప నారు ఉత్పత్తి లక్ష్యం 2 కోట్లుగా ప్రభుత్వం నిర్దేశించింది. అంచలంచెలుగా ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచుతూ వచ్చారు. ఈ సంవత్సర లక్ష్యం 20 కోట్లకు చేరింది. ఇక్కడ ఉత్పత్తి చేసిన చేప నారును స్థానిక మత్స్య కేంద్రానికి, తణుకు, నరసాపురం, కొవ్వలి, ఏలూరు, కృష్ణా జిల్లాలోని మోటూరు, పెనమలూరు ప్రభుత్వ చేపల పెంపకం కేంద్రాలకు సరఫరా చేస్తారు. స్థానిక మత్స్య కేంద్రంలో 2 కోట్ల చేప నారు నుంచి 25 లక్షల చేప పిల్లలను ఉత్పత్తి చేస్తారు. వీటిని గోదావరి నది, పోగొండ, జల్లేరు జలాశయాల్లో వదులుతారు. ఆడ, మగ చేపలను 2:3 నిష్పత్తిలో తీసుకుని ఓవాటైడ్ లేదా ఓవాప్రీమ్ ఇంజెక్షన్ చేసి బ్రీడింగ్ ఫూల్‌లో వేస్తారు. 12 గంటల్లో తల్లి చేపలు గుడ్లు పెడతాయి. మగ చేపలు మిల్ట్ (తెల్లని ద్రవపదార్థం) విడుదల చేస్తాయి. అనంతరం చేపలను బయటకు తీసేస్తారు.
గుడ్లు, మిల్ట్ బాహ్య ఫలదీకరణ చెంది 72 గంటల తర్వాత ఈ గుడ్ల



నుంచి చేప నారు ఉత్పత్తి అవుతుంది. దీన్ని 21 రోజుల పాటు సిమెంట్ తొట్టెల్లో పెంచుతారు. తవుడు,వేరుశనగ పిండి నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని ఆహారంగా వేస్తారు. 15 నుంచి 20 రోజుల్లో అంగుళం సైజు పిల్లలు(ఫ్రై)గా మారతాయి. వీటిని 60 రోజుల పాటు లోతు తక్కువగా
ఉన్న చిన్న చిన్న చెరువుల్లోకి వదులుతారు. అతయారవుతాయి. బాదంపూడి మత్స్య కేంద్రంలో ఒక సహాయ సంచాలకుడు (ఏడీ), ముగ్గురు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు, ఆరుగురు ఫిషర్‌మెన్లు, ఇద్దరు వాచ్‌మెన్లు, ఒక అటెండర్ ఉండాలి. ప్రస్తుతం ఏడీ, ఇద్దరు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరతతో గత ఎనిమిదేళ్లుగా లక్ష్యాలను అధిగమించడం కష్టతరంగా మారింది. దీనిపై ఏడీ బి.నర్సయ్య మాట్లాడుతూ త్వరలోనే చేప నారు ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది కొరతను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# వసతి గృహాలను పట్టించుకోరా?



ఇబ్రహీంపట్నం:బీసీ, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు సమస్యలు తప్పడం లేదు. ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో వెనుకబడిన, షెడ్యుల్డు కులాలకు చెందిన బాలుర, బాలికలకు వేర్వేరుగా సంక్షేమ వసతి గృహాలున్నాయి. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతిగృహాల్లో సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవు. ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా నిర్మించడంతో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు విముఖత చూపడంతో చాలా చోట్ల ఖాళీలున్నాయి. వసతిగృహం పేరు: బీసీ సంక్షేమ వసతి గృహం విద్యార్థుల సంఖ్య: 52 కిటికీలు, తలుపులు: అన్నింటికి ఉన్నాయి విద్యుత్తు వైర్లు, ఫ్యాన్లు, లైట్లు: సరిపడా ఉన్నాయి మరుగుదొడ్లు, స్నానపు గదులు: ఉన్నాయి ఇతర సమస్యలు: బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు మంచాలు, పరుపులు ఇవ్వక పోవడంతో నేల మీదనే నిద్రిస్తున్నారు. విద్యార్థులకు రాతపుస్తకాలు, స్టడీ మెటీరియల్, బెడ్‌షీట్, కార్పెట్, నాలుగు జతల దుస్తులు, ప్రభుత్వం ఇచ్చే రూ.62 రాలేదు. మూడు మరుగుదొడ్లు, మూడు స్నానాల గదులున్నాయి ఈ ఏడాది ఇప్పటివరకు విద్యార్థులకు రాతపుస్తకాలు, దుప్పట్లు అందలేదు. ప్రస్తుతం ఉన్న వాటితోనే నెట్టుకోస్తున్నారు. అద్దె భవనంలో చిన్న గదులు ఉండటంతో వెంటిలేషన్ సౌకర్యం లేదు. ప్రభుత్వం స్పందించి బీసీ బాలుర వసతిగృహం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. 3 స్నానాల గదులు, 2 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి అద్దె భవనంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహం ఇరుకు గదులతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉంది. పై అంతస్థులోని గదిలో ట్రంకు పెట్టెలు, పనికిరాని సామగ్రితో నింపారు. ఇప్పటి వరకు విద్యార్థులకు రాతపుస్తకాలు, దుప్పట్లు, దుస్తులు సరఫరా కాలేదు. ప్రభుత్వ పాఠశాల దూరంగా ఉండటంతో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరడంలేదని వార్డెన్ శ్రీకళ తెలిపారు. భోజనం చేసేందుకు ప్రత్యేక డైనింగ్ హాల్ లేకపోవడంతో ప్రభుత్వం నుంచి అందించిన టేబుళ్లు ఆరుబయటే వేయాల్సి వచ్చింది. రాత్రి వేళలో విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక గదిలేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. శుద్ధ జలాలు అందించేందుకు పరికరాలు అందించినప్పటికీ మరమ్మతు చేయకపోవడంతో బయట నుంచి తీసుకొచ్చి అందిస్తున్నారు.

# భవిష్యత్తు ప్రణాళికలు.. ప్రత్యామ్నాయ పనులు



మెట్‌పల్లి, కోరుట్ల: మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్లలో సమస్యలు పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించేలా ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ నడుం బిగించింది. భవిష్యత్తు ప్రణాళికలతో పాటు ప్రత్యామ్నాయ ఫీడర్ల అనుసంధానం, విద్యుత్తు ఉపకేంద్రాల ఆధునికీకరణ పనులను చేపడుతున్నారు. ఒకచోట సమస్య తలెత్తినా మరోచోట నుంచి సరఫరా కొనసాగేలా పనులు కొనసాగుతున్నాయి. రాబోయే అయిదేళ్ల కాలానికి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అదనపు ఉపకేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. మెట్‌పల్లి విద్యుత్తు డివిజన్ పరిధిలో కోరుట్ల డివిజన్‌తో పాటు ఏడు రెవెన్యూ మండలాలు, నాలుగు ఆపరేషన్ సబ్‌డివిజన్లతో కలిపి 134 గ్రామాల్లో సేవలందిస్తున్నారు. అన్ని కేటగిరీలు కలిపి 2,15,609 సర్వీసులుండగా, కోరుట్ల, గోధూర్, కథలాపూర్‌లలో 132/33 కేవీ ఉపకేంద్రాలు, డివిజన్ పరిధిలో 33 కేవీ ఫీడర్లు 23, 33/11 కేవీ ఉపకేంద్రాలు 53, 11 కేవీ ఫీడర్లు 256లతో విద్యుత్తు సరఫరా కొనసాగుతోంది. ప్రధానంగా మూడో వంతు సర్వీసులు వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించినవే. నాణ్యమైన విద్యుత్తు అందించడానికి ఇప్పటికే పల్లె, పట్టణ ప్రగతి, డీఎన్నార్ డ్రైవ్, గ్రామాల దత్తత కార్యక్రమాల్లో పలు చోట్ల పాత ఇనుప స్తంభాలు, కాలం చెల్లిన విద్యుత్తు తీగలతో పాటు ఉపకేంద్రాల్లో మరమ్మతు, వివిధ రకాల పనులు చేపట్టారు. ప్రస్తుతం భారీ వర్షాలు, ఈదురు గాలులు, బ్రేక్‌డౌన్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒక చోట సమస్య ఏర్పడినా విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలగకుండా మరో చోట నుంచి నాణ్యమైన విద్యుత్తు అందించడానికి ప్రతి 33/11 కేవీ ఉపకేంద్రానికి ఒకట్రెండు ప్రత్యామ్నాయ ఫీడర్ల అనుసంధానంపై దృష్టిసారించారు. ఇప్పటికే మొగిలిపేట-దాంరాజ్‌పల్లి, యామాపూర్-రాఘవపేట, చౌలమద్ది-జగ్గాసాగర్, గోధూర్-మెట్‌పల్లి, వెల్లుల్ల-బండలింగాపూర్, కథలాపూర్-బొమ్మెన, రేగుంట-వీవీరావుపేట, కథలాపూర్-తాండ్ర్యాల, కథలాపూర్ 132కేవీ-కథలాపూర్ 33కేవీ, గోవిందారం-మేడిపల్లి, చిట్టాపూర్-వేంపేట, గోధూర్-డబ్బా నీటి శుద్ధికేంద్రం అనుసంధాన పనులు క్షేత్రస్థాయిలో పురోగతిలో ఉన్నాయి. రాబోయే అయిదేళ్ల కాలంలో డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విదుత్తు
సరఫరా చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. డివిజన్ పరిధిలోకొత్త ఉపకేంద్రాలు, ఫీడర్లు, నియంత్రికల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుల్లో ప్రధానంగా గుండంపల్లి, కాచారం, రాజేశ్వర్‌రావుపేటలలో 132/33 కేవీ ఉపకేంద్రాల ఏర్పాటును ప్రతిపాదించగా, ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై విద్యుత్తు సౌధలో అధ్యయనంలో ఉన్నట్లు తెలుస్తోంది. పోసానిపేట, ముత్యంపేట, మెట్‌పల్లి అర్బన్, పోరుమల్ల, రామలచ్చక్కపేటలలో 33/11 కేవీ ఉపకేంద్రాలకు ప్రతిపాదించారు.

# ఇప్పటికైనా మార్పు వచ్చేనా!

గోదావరిఖని:విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో నగరపాలిక నిర్వహణ మెరుగు పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిర్వహణ తీరు మెరుగు పరచుకోకుంటే చర్యలు తప్పవని శనివారం నిర్వహించిన నగరపాలిక సమీక్షలో కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ పారిశుద్ధ్య తనిఖీ అధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేశారు. నగరపాలక ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు ముగ్గురు అధికారులతో పాటు వారికి సహాయకులుగా 12 మంది పారిశుద్ధ్య పర్యవేక్షకులున్నారు. క్షేత్రస్థాయిలో సహాయ పర్యవేక్షకులు మాత్రమే పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపడుతుండగా పర్యవేక్షకులు మాత్రం అప్పుడప్పుడు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు వెళుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించుకోవడం మినహా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ మొదలుకొని సేంద్రియ ఎరువు తయారీలో ఒకప్పుడు రామగుండం నగరపాలిక ముందంజలో ఉండగా ఇప్పుడు పూర్తిగా గాడి తప్పింది. రహదారుల వెంట చెత్తకుప్పలు దర్శనమిస్తూనే ఉన్నాయి. నగరపాలక కార్యాలయంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశించడంతో సమయపాలన కొంత మెరుగు పడే అవకాశమున్నట్లు పలువురు భావిస్తున్నారు. పారిశుద్ధ్య విభాగంలోని కొందరు కార్మికులు ఒకరికి బదులుగా ఒకరు విధులకు వస్తుండగా కొందరు విధులకు రాకుండానే వేతనాలు పొందుతున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు తాజా, మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనిచేస్తున్నట్లు సమాచారం. నగరపాలక కమిషనర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే వీటిపై



దృష్టి సారించి ఇళ్లల్లో పనిచేసేవారిని వెనక్కి పిలిపించడంతో పాటు హాజరులో అక్రమాలను అరికట్టేలా నిరంతరంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టడంతో కొంత మేరకు ప్రయోజనం చేకూరుతోంది. తమకు బిల్లుల చెల్లింపుల్లో సంబంధిత విభాగానికి చెందిన ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ గుత్తేదారులు స్వయంగా జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయడం గమనార్హం. కార్పొరేషన్‌లో డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉంది. నగరంలో సేకరించిన చెత్తను ఎక్కడ పడేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో గోదావరి ఒడ్డున వ్యర్థాలను పడేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా నిర్వహణను మెరుగు పరుస్తాం. నగరంలోని పారిశుద్ధ్య కార్మికులంతా పనులు నిర్వహించాల్సిందే. బయోమెట్రిక్ యంత్రాలను తెప్పించేందుకు టెండరు పిలిచాం. త్వరలోనే పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తాం. నగరపాలికలోని వివిధ విభాగాల్లో సమయపాలన, నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

# ప్రతిపాదనలే.. పనులెక్కడ?



పుత్తూరు,:జిల్లాలోని మార్కెట్ కమిటీ పరిధిలోని రోడ్లు అభివృద్ధికి రెండేళ్ల క్రితం మార్కెటింగ్ శాఖ అధికారులు హడావుడిగా ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 22 మార్కెట్ కమిటీల పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు హడావుడిగా వాటిని గుర్తించి జిల్లా అధికారులకు నివేదించారు. వాటికి పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 257 పనులు, 712.5 కిమీ మేర రోడ్లకు రూ.70.66 కోట్లు అవసరమని నివేదించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆయా కమిటీల పరిధిలో ఉన్న ఆస్తులను నాబార్డుకు తనఖా పెట్టి నిధులు తెచ్చి రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం తలచింది. ఇందుకు నాబార్డు అంగీకరించలేదు. ఫలితంగా రెండేళ్లుగా ఈ దస్త్రాలు ప్రభుత్వం రద్దు చేయడంతో ప్రస్తుతం కమిటీల్లో వేతనాలకు కూడా వెంపర్లాడాల్సిన దుస్థితి. కమిటీలకు ఆదాయం పుష్కలంగా ఉన్న సమయంలో గ్రామాల్లో పశువైద్య శిబిరాలు, రోడ్ల మరమ్మతులకు నిధులు ఆయా కమిటీల ఆదాయం నుంచి కొంత ఖర్చు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో కమిటీలను తనఖా పెట్టి రుణాలు పొంది రోడ్లు నిర్మాణం చేపట్టాలన్న ప్రభుత్వం ఆలోచనకు నాబార్డు గండి కొట్టింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన రోడ్ల మరమ్మతులు గత రెండేళ్లుగా చేపట్టలేదు.